భారతి
సాహిత్య మాసపత్రిక
చదవండి !

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఆంగ్లేతర దినపత్రిక

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMOLTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు గురువారం 25-5-89 సంపుటం: 76 సంచిక: 53 పుటలు: 8 వెల: రు. 1-10 పైసలు

హాట్! హాట్!!
సినిమా వార్తలకు
నవచలనచిత్ర వారపత్రిక
సినిమా రంజని
చదువుతున్నారా?

'ఊ' అంటే చాలు

ఖండాంతరక్షిపణి రెడీ

(రేమిల్ల అవధాని)

హైదరాబాదు, మే 24.

మన దేశం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిందని, రక్షణరంగం అవసరాలను పూర్తిగా తీర్చుకల స్థాయిలో ఉందని, దేశం ఎప్పుడు కోరితే అప్పుడు ఖండాంతర క్షిపణులు(ఇంటర్ కాంటినెంటల్ బాలస్టిక్ మిసైల్స్) తయారు చేయగలమని డి.ఆర్.డి.ఎల్. (డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలెప్ మెంట్ లాబరేటరీ) డైరెక్టర్ శ్రీ అబ్దుల్ కలామ్ చెప్పారు.

రక్షణ రంగ అవసరాలను తీర్చడంలో నగరంలోని డి.ఆర్.డి.ఎల్. ప్రముఖ పాత్ర వహిస్తున్నది. రక్షణ రంగానికి అవసరమైన ఆయుధాల అభివృద్ధి, పరిశీలన, ప్రయోగాలు ఇక్కడ తరచుగా జరుగుతుంటాయి.

వ్యూహాత్మకంగా హైదరాబాద్‌కు ఉన్న ప్రాధాన్యతను బట్టి దీనిని దేశానికి రెండవ రాజధానిగా ప్రకటించాలని చాలా కాలంగా పలువురు డిమాండ్ చేస్తున్నారు. రక్షణ పరంగా శత్రుదుర్భేద్యమైన ప్రదేశంగా నగరాన్ని అభివర్ణిస్తుంటారు.

'అగ్ని' ప్రయోగం విజయవంతమైన సందర్భంగా డి.ఆర్.డి.ఎల్. డైరెక్టర్ శ్రీ కలామ్ 'ఆంధ్రపత్రిక ప్రతినిధి'కి బుధవారం ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఐ.సి.బి.ఎమ్.లు తయారు చేసే శక్తి మనవద్ద ఉన్నదని చెప్పారు. శ్రీ కలామ్ సమయూభావం వల్ల ఇంటర్వ్యూ టెలిఫోన్‌లో ఇలా సాగింది.

డి.ఆర్.డి.ఎల్. డైరెక్టర్ శ్రీ అబ్దుల్ 'కలామ్'

ప్రశ్న: రక్షణ రంగపరికరాల తయారీలో డి.ఆర్.డి.ఎల్. నిర్వహించే పాత్ర ఎటువంటిది?

జవాబు: డి.ఆర్.డి.ఎల్. పరికరాల నమూనాలు తయారు చేసి అభివృద్ధి చేస్తుంది. అంతే కాదు వాటిని ఉత్పత్తి చేయడం విషయంలో కూడా గణనీయమైన పాత్ర వహిస్తుంది.

ప్రశ్న: డి.ఆర్.డి.ఎల్. హైదరాబాదు కేంద్రం క్షిపణి రంగానికి ఎన్ని రకాల క్షిపణులను తయారుచేసి అందించింది?

జవాబు: 'పృథ్వి', 'త్రిశూల్', 'అగ్ని' క్షిపణులను హైదరాబాదులోనే రూపొందించడం జరిగింది. 'పృథ్వి' భూఉపరితలం నుండి ఉపరితలంపై కల లక్ష్యాలను ఛేదించగలుగుతుంది. 'త్రిశూల్' భూ ఉపరితలంనుండి గాలిలోకల లక్ష్యాలను ఛేదిస్తుంది. ఇక 'అగ్ని' విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా ఉన్న అనేక పరిశోధనాశాలల కృషి ఫలితంగా వీటి రూపకల్పన జరిగింది. డి.ఆర్.డి.ఎల్.కు చాలా పరిశోధనాశాలలు ఉన్నాయి.

ప్రశ్న: 'అగ్ని' తయారీకి ఎంతకాలం పట్టింది?

జవాబు: ఐదు సంవత్సరాల సుదీర్ఘకృషి ఫలితంగా అగ్ని తయారైంది. 'అగ్ని' తయారీద్వారా మనకు ఏరకమైన క్షిపణినయినా తయారు చేయగల సామర్థ్యం ఉంది అని నిరూపితమైంది.

ప్రశ్న: మనం 'అగ్ని'ని విజయవంతంగా ప్రయోగించడంపై అమెరికా, పాకిస్తాన్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై మీ అభిప్రాయం?

జవాబు: దీనిపై నేను ఏవిధంగాను కామెంట్ చేయను. మనం అగ్ని ప్రయోగంద్వారా ఒక గొప్ప విజయం సాధించాం. ఒక దేశం సాంకేతికంగా విజయం సాధించినపుడు కొన్నిదేశాలు దీనిని సహించలేకపోవడం సహజం. ఇటువంటివి పట్టించుకోవలసిన అవసరం లేదు.

ప్రశ్న: పాక్ అణ్వాయుధాలు సంతరించుకొంటున్న సమయంలో అగ్ని ప్రయోగానికి ఉన్న ప్రాధాన్యత..?

జవాబు: నో కామెంట్.

ప్రశ్న: అగ్ని ప్రయోగంలో రెండు సార్లు ఆటంకాలు ఏర్పడడానికి అజాగ్రత్తే కారణమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మీ అభిప్రాయం.

జవాబు: ఈ వ్యాఖ్యలు సరైనవి కావు. వాహనాన్ని ప్రయోగించే ముందు ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయడం సాధారణంగా జరిగేదే. ప్రయోగించే ముందే లోపాలు కనుగొన్నాం కనుక ప్రయోగాన్ని వాయిదా వేశాం. ఇది అజాగ్రత్తగా కాక ఎక్కువ శ్రద్ధతో చేసిన పనిగా విమర్శకులు గుర్తించాలి.

ప్రశ్న: 'అగ్ని' తయారీకి మొత్తం ఎంత ఖర్చయింది?

జవాబు: 'అగ్ని' తయారీ చేయడానికి మొత్తం ఎంత అయిందో చెప్పజాలను. కాని మాకు కేటాయించిన బడ్జెట్‌లోపల మాత్రమే ప్రయోగం పూర్తి చేశాం. బడ్జెట్‌ను ఏమాత్రం అధిగమించలేదు.

ప్రశ్న: 'అగ్ని' ప్రయోగం పేరుతో ఆ ప్రాంతం నుండి ప్రజలను మూడు సార్లు ఖాళీ చేయించారు. దీనికి రు. 18 లక్షలు ఖర్చయిందని వార్తలు వెలువడ్డాయి. ఈ విషయంలో....

జవాబు: ఈ వార్తలు పూర్తిగా సత్యదూరాలు. దానికి అంతమొత్తం ఖర్చు అయినట్టి గోరంతలను కొండంతలు గా చేసి చెప్పడమే. అంతేకాదు, అక్షరి ప్రజల నుండి కూడా ఏమాత్రం వ్యతిరేకత వ్యక్తం కాలేదు. వారు అధికారులతో పూర్తిగా సహకరించడం 'అగ్ని' విజయానికి మరో కారణంగా చెప్పుకోవచ్చు.

ప్రశ్న: 'హీట్ షీల్డ్' (వేడి కవచం) పరిశీలనకే దీనిని ప్రయోగించారని కొందరు శాస్త్రవేత్తలు చెప్పినట్లు వెలువడ్డ వార్తలపై మీ అభిప్రాయం.

జవాబు: మొత్తం 40 భాగాలు, అంశాలు పరిశీలించడానికి 'అగ్ని' పరీక్ష నిర్దేశించబడింది. వీటిలో అతి ప్రధానమైన వాటిలో 'హీట్ షీల్డ్' కూడా ఒకటి.

ప్రశ్న: ఈ నెల 3,4, తారీఖుల తరువాత అగ్ని ప్రయోగం సాధ్యం కాదని, బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫానుల వల్ల ప్రమాదముంటుందని నౌకాదళం ఇంతకుముందు పేర్కొంది. మరి ఇప్పుడు ప్రయోగం ఎలా సాధ్యమయింది?

జవాబు: ప్రకృతి మాత మమ్మల్ని కరుణించింది, సహాయం చేసింది. థాంక్స్!

అగ్ని పరీక్షలో విజయం సాధించిన డి.ఆర్.డి.ఎల్. కు, డైరెక్టర్ శ్రీ అబ్దుల్ కలామ్‌కు పత్రిక అభినందనలు తెలిపింది.

కలామ్ జీవిత కథనం

డి.ఆర్.డి.ఎల్. డైరెక్టర్‌గా పనిచేస్తున్న శ్రీ అబ్దుల్ కలామ్ 1981 నుండీ దీని అభివృద్ధికి గణనీయమైన కృషి చేస్తున్నారు. ఇంతకు పూర్వం ఎస్.ఎల్.వి.-3కు ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో 10 వేలమంది శాస్త్రవేత్తలను, సాంకేతికనిపుణులను ఒకే త్రాటిపీదకు తెచ్చి విజయం సాధించడంలో ఈయన చేసిన కృషి గణనీయమైనది. 1981 నుండి హైదరాబాదు డి.ఆర్.డి.ఎల్. కేంద్రంలో పనిచేస్తున్న శ్రీ అబ్దుల్ కలామ్ అదే సంవత్సరం పద్మభూషణ్ బిరుదుపొందారు. ఎస్.ఎల్.వి-3లో 44 ప్రధాన విభాగాలను సక్రమంగా పనిచేయించే బాధ్యత వీరు వహించారు. ఇస్రోలో కూడా చెప్పుకోదగ్గ బాధ్యతలు నిర్వహించారు.

1982 ఫిబ్రవరిలో అన్నా విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ ఆఫ్ సైన్సెస్ గౌరవపట్టా పొందారు. 1980 లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్(ఇండియా) నుండి నేషనల్ డిజైన్ అవార్డు గైకొన్నారు. 1986 లో ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా నుండి డాక్టర్ బి. రామ్ స్వేన్ అవార్డు పొందారు. 1986 లో ఓంప్రకాష్ భాసిన్ అవార్డు గ్రహించారు. రక్షణ రంగం అవసరాలు తీర్చే ఐ.జి.ఎం.డి.పి. నిర్వహించే ఐదు పెద్ద ప్రాజెక్టుల్లో శ్రీ కలామ్ పాత్ర ప్రముఖమైనది. 1931 అక్టోబరు 15 న జన్మించిన శ్రీ అబ్దుల్ కలామ్ వృత్తి రీత్యా ఏరోనాటికల్ ఇంజనీర్. ఫిజిక్సలో బి.ఎస్.సి. పట్టా పొంది డి.ఎం.ఐ.టి. (ఎయిరో ఇంజనీరింగ్)లో డిప్లమా తీసుకున్నారు.

సరిలేరుమా కెవ్వరూ.....

కొచ్చిన్, మే 24.

కాంగ్రెస్ (ఐ) కి పత్యామ్నాయంగా నిలిచే ప్రతిపక్షం ఏదీలేదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎన్. సింగ్ కాంగ్రెస్ (ఐ) కార్యకర్తల సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

42 సంవత్సరాల చరిత్రలో సైద్ధాంతికంగాను, రాజకీయంగానూ పరస్పర విరుద్ధమైన కొన్ని శక్తులు ప్రస్తుతం ఏకీకృతమై కాంగ్రెస్(ఐ)కి సరైన ప్రత్యామ్నాయమని చెప్పకుంటున్నప్పటికీ అది సరికాదని ఆయన అన్నారు.

ప్రత్యామ్నాయ శక్తిగా చెప్పబడుతోన్న జాతీయ ప్రంటుకు నాయకుడెవరని ఆయన వ్యంగంగా ప్రశ్నించారు.

ప్రంటు నాయకుడుగా పేర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు రాష్ట్ర పైకోర్టుచే లంచగొండిగా ముద్రవేసుకున్న వ్యక్తిఅనీ, ఆయన పాలనలో రాష్ట్రంలో నేరాల శాతం 330 పెరిగిందనీ, స్త్రీలపై అత్యాచారాలు 340 శాతం పెరిగాయనీ, ప్రజల ఆస్తుల్ని పరిరక్షించడంలో ఆయన పూర్తిగా విఫలమయ్యారనీ శ్రీ సింగ్ విమర్శించారు.

ఎన్నికల తుపాకులు

నక్సలైట్ల దౌర్జన్యాన్ని ఎదుర్కొనే పేరుతో ప్రజలకు ఆయుధాల్ని పంచాలనడం సబబుకాదని, నక్సలైట్ ఉద్యమం పూర్తిగా రాజకీయపరమైందనీ, దాన్ని రాజకీయంగానే ఎదుర్కోవలసి ఉంటుందని ఆయన అన్నారు. ఇదంతా రానున్న లోక్ సభ ఎన్నికల్లో ప్రజల్ని ఆకర్షించే ప్రయత్నమేనని ఆయన విమర్శించారు.

జనతాదళ్ అధ్యక్షుడు శ్రీ వి.పి. సింగ్ కూడా ఒక నిర్దిష్టమైన అవగాహన లేని వ్యక్తి అని, జనతా పార్టీతో ఆయన మిత్రత్వం దాగుడుమూతల వ్యవహారం అని శ్రీ సింగ్ అన్నారు.

కాగా మిగిలిన నాయకులు శ్రీ రామకృష్ణ హెగ్డే, శ్రీ దేవీలాల్ కూడా అవినీతి, అధికార దుర్వినియోగాలకు పాల్పడేవారేనని అంటూ, ఇలాంటి వారు దేశ భవిష్యత్తు రథసారథులైతే, పరిణామాలు అనూహ్యమని శ్రీ సింగ్ విమర్శించారు.

మార్క్సిస్టు పార్టీ గురించి ప్రస్తావిస్తూ, జనతా పార్టీ, జనతాదళ్ వంటి అభివృద్ధి నిరోధక శక్తులతో సి.పి.ఎం. చేతులు కలపడం శోచనీయం అన్నారు.

శ్రీ రాజీవ్ ప్రభుత్వం పట్ల అసంతృప్తివ్యక్తం చేసిన వంధా గురించి ఆ పార్టీలోనే విరుద్ధాభిప్రాయాలు వెలువడుతున్నాయన్నారు. శ్రీ సింగ్ సోవియట్ యూనియన్, చైనాలో వస్తున్న మార్పుల్ని దృష్టిలో ఉంచుకొని సి.పి.ఎం. రాజీవ్ ప్రభుత్వం పట్ల తన వంధాను నిర్లక్ష్యించుకోవాలని ఆయన సూచించారు. దేశాన్ని అస్థిరత్వం పాలు చేస్తున్న అరాచక శక్తుల్ని ఓడించేందుకు కాంగ్రెస్ (ఐ) పట్ల విశ్వాసం ఉన్న వారందరూ అదను కోసం ఎదురుచూస్తున్నారన్నారాయన.

కేరళలో మార్క్సిస్టు ప్రభుత్వం నైతికంగా అన్నివిధాల ఓటమిని చవిచూసిందని కాంగ్రెస్ (ఐ) త్వరలో ఆ రాష్ట్రంలో అధికారానికి వచ్చితీరుతుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ప్రపంచసుందరిగా మిస్ హాలండ్

కాన్కున్, మెక్సికో, మే 24. ప్రపంచం నలుమూలలనుంచి వచ్చిన 76 మంది సుందరీ మణులలో హాలండ్ వనిత వింజిలా విస్పర్ ప్రపంచ సుందరిగా ఎన్నికైంది.

ప్రంచ సుందరి బిరుదుతో పాటు 300,000 డాలర్లు గెలుచుకున్న 22 ఏళ్ల విస్పర్ స్వస్థలం రోటర్‌డాం.

విస్పర్ తరువాత మిస్ స్వీడన్ బాయిస్ డ్రెరెస్టాం (19), మిస్ అమెరికా గ్రెచెన్ పోలమన్(24), మిస్ పోలెండ్ జోన్నా నాపిన్స్కా (21)లు పోటీలో తరువాతి స్థానాలను ఆక్రమించారు. మోడల్‌గా, బ్యూటీషియన్‌గా పని చేస్తున్న విస్పర్ మిస్ హాలండ్‌గా విస్తృతంగా పర్యటించింది.

లీ పెంగ్ పై నిరసన లావా

బీజింగ్, మే 24.

చైనా జాతీయ లెజిస్లేచర్ నాయకుడు అమెరికా పర్యటనను రద్దుచేసుకున్నారు. కన్సర్వేటివ్ ప్రీమియర్ లీ పెంగ్‌ను వ్యతిరేకిస్తూ చైనాలో ప్రముఖ రచయిత ఒకరు వ్యాసాలు రాయటం ప్రారంభించారు.

పోలిట్ బ్యూరో స్టాండింగ్ కమిటీలో సభ్యులైన పాకిలీ అనే సభ్యుడు జావో జియాంగ్‌కి తమ మద్దతును ప్రకటించారు. ఇలాంటి పరిణామాలు 'లీ' అధిపత్యానికి ఇంకో పెద్ద దెబ్బ అనే చెప్పాలి. బీజింగ్‌లో మార్షల్‌లా విధించాలనే ప్రయత్నాన్ని ఖండిస్తూ ప్రభుత్వ సమాచారశాఖ ప్రధానసాధికారి హూ ఛన్ వార్తలను ప్రచురించడం ప్రారంభించారు. జావో రాజీనామా సమర్థించలేదని విదేశాంగ మంత్రి యాన్ కిచెన్ తెలిపారు. జావో తమ విధులను నిర్వహిస్తున్నారని జిన్హువా వార్తా సంస్థ ప్రకటించింది.

నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాన్‌లీ ఆరోగ్య కారణాల దృష్ట్యా చైనా తిరిగి వెళుతున్నామని వాషింగ్టన్‌లో ప్రకటించారు.

లీ ని తొలిగించటానికి పత్రికలవారిని, లెజిస్లేచర్‌ను సమాయత్త పరచవచ్చునని అమెరికా అధికారులు భావిస్తున్నారు.

వీటికి మద్దతుగా వాన్ ఇప్పటికీ విద్యార్థుల ఆందోళన సమర్థిస్తూ, విద్యార్థులు ఉద్యమానికి మద్దతు తెలిపి, విద్యార్థుల వెన్నుతట్టారు.

చైనా రచయితల సమాఖ్య చైర్మెన్ బాజిన్ కూడా విద్యార్థులకు మద్దతు తెలుపుతూ లీకి వ్యతిరేకంగా ఉత్తరాలు రాశారు. ఈ ఉత్తరాలలో ప్రెస్ సెన్సార్‌షిప్‌ను రద్దు చేయాలని కూడా కోరారు.

ఇది ఇలా ఉండగా తియానన్‌మెన్ స్క్వేర్‌లో విద్యార్థులు తమ పన్నెండు రోజుల ఆందోళనను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు.

వేల సంఖ్యలో సైనికదళాలు బీజింగ్‌నగర శివార్లలో ఉండిపోయాయి. వీరిని నగరంలోకి రాకుండా ప్రజలు అడ్డుకుంటున్నారు.

రాజకీయ ఆందోళనలో ఏదో ఒక మార్పు రానంతవరకు సైనిక దళాలు అటూ, ఇటూ కదలబోవని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఇదిలా ఉండగా చైనాలో జన ఉద్యమం యుద్ధావిధి సాధిగా సాగుతోంది. ఆహారపదార్థాలు, నిత్యావసర వస్తువులు మామూలుగా సరఫరా అవుతున్నాయి.

రోడ్లపై అడ్డంకులు అన్నిచోట్లా లేనప్పటికీ ట్రాఫిక్ యుద్ధావిధిగా సంచరిస్తున్నది. 174 బీజింగ్ బస్సు రూట్లలో బస్సులు యుద్ధావిధిగా తిరుగుతున్నాయని జిన్హువా వార్తా సంస్థ ప్రకటించింది. అయితే ఇప్పుడు ప్రతి ఒక్కరి దృష్టి విద్యార్థుల ఆందోళనపై, ప్రభుత్వ దమన వైఖరిపై, సమీప భవిష్యత్తులో జరగనున్న కీలకమైన రాజకీయ పరిణామాలపై కేంద్రీకృతమైవుంది.

ప్రతిపక్షసభ్యుల రాజీనామాలు ఆమోదం

న్యూఢిల్లీ మే 24:

పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి చేర్చుగా శ్రీ కొలంబైదేవుడు ఎంపిక చేసినందుకుగాను విపక్షనగ, ఆర్థిక సంఘాలనుండి ప్రతిపక్షనాయకులు సమర్పించిన రాజీనామాలను స్పీకర్ ఆమోదించారు.

ప్రతిపక్షాలకు ఈ పదవిని అప్పగించే అవకాశాలుంటే ప్రధాన పదవి జనతాదళ్‌కు రావాల్సిన ప్రతిపక్షాలు కోరినవి.

స్పీకర్ ప్రోత్సాహిస్తుండంతో సభ్యులు ఆర్థిక సంఘాలకు రాజీనామా చేశారు. రాజీనామా చేసినవారిలో శ్రీ యస్. జైపాల్‌రెడ్డి, శ్రీ వి. ఉపేంద్ర ఉన్నారు.

ఇదిలా వుండగా శ్రీ కొలంబైదేవు మే 26న పబ్లిక్ అకౌంట్స్ కమిటీ. మొదటి సమావేశాన్ని నిర్వహించాలని ఆదేశిస్తున్నాడు.

పంచాయత్ సూత్రధారి దేవ్ మృతి

న్యూఢిల్లీ, మే24

మాజీ కేంద్రమంత్రి, పంచాయతీ వ్యవస్థకు సూత్రధారి అయిన శ్రీ యస్. కె. దేవ్ బుధవారం నుండి పోటు వలన మరణించారు.

అయన వయస్సు 83 సంవత్సరాలు.

సోవియట్ అధ్యక్షుని ఎన్నిక నేడే!

మాస్కో, మే 24:

సోవియట్ పార్లమెంట్ మొదటి సమావేశం గురువారం ప్రారంభమవుతుంది. స్టాలిన్ ప్రభుత్వ యంత్రాంగాలూరు అవశేషాలను సమూలంగా చేస్తూ ఈ కొత్త సూపర్ పార్లమెంట్ ప్రారంభం అవుతుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఎంపికైన 2250 సభ్యులు గురువారం క్రెమ్లిన్ హాల్‌లో సమావేశమై భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించడానికి చర్చలు జరుపుతారు. కాంగ్రెస్ ముందుగా మొదటి ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారు. మిహాయిల్ గోర్బచెవ్ ఏకగ్రీవంగా పూర్తి మెజారిటీతో ఎంపికౌతారన్న విషయం నిర్వివాదాంశం.

అయితే కీలకమైన స్థానంకు ఎంపిక చేసే విషయంలో ఎవరిని ఎన్నుకోవాలన్న విషయంపై తర్జనభర్జనలు కొనసాగుతున్నాయి. గోర్బచెవ్‌తోపాటు ప్రజాదరణ కలవారిలో ప్రధాని నికోలాయ్ రిజ్‌కోవ్, చెబ్రికోవ్‌లు కూడా ఉన్నట్లు ఒక నివేదికలో తెలిసింది. పార్లమెంటు సమావేశాన్ని నేరుగా టి.వి ప్రసారం చేస్తుంది.

అష్టపది



వినువీధుల తెగిరినట్టి
'అగ్ని' విజయ కీర్తి!
ప్రత్యర్థుల గుండెలలో
దావానల మూర్తి!!

అవరోధాలెన్నిరాని
ఆగిపోని దీక్ష!
భారతీయ విజ్ఞానులు
నెగిరగ్ని పక్షి!!

- మధుర

సభా హక్కుల సంఘానికి విద్యాసాగర్ రాజీనామా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 24:

శాసన సభా గౌరవాన్ని భంగపరచేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందుకు హక్కుల సంఘం నిస్పాక్షియంగా వుండటాన్ని గర్హిస్తూ బి.జి.పి. శాసన సభా పక్షం నాయకుడు శ్రీ చెన్నమనేని విద్యాసాగరరావు హక్కుల సంఘానికి బుధవారం రాజీనామా చేశారు.

శ్రీ విద్యాసాగరరావు శాసన సభ హుందా తనాన్ని గౌరవాన్ని కాపాడటానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో స్పీకరు శ్రీ జి. నారాయణరావుకు ఒక లేఖరాస్తూ దానిలో తమ రాజీనామా లేఖను జత పరిచారు.

రాష్ట్ర శాసన సభ చెంగోలుడు బైట శిక్ష విధించిన కాంగ్రెస్ కార్యకర్తలను విడుదల చెయ్యాలంటూ సుప్రీంకోర్టు శాసనాధికార తత్త్వాన్ని ఇచ్చినందుకు శ్రీ విద్యాసాగరరావు తీవ్రంగా ఖండించారు.

ప్రత్యేక శాసన సభ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చెయ్యాలని స్పీకర్‌కు రాసిన లేఖలో ఆయన డిమాండు చేశారు.

గజపతి దారిలో మరో ఇద్దరు!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 24.

తెలుగు దేశం పార్టీకి చెందిన పలువురు పార్లమెంటు సభ్యులు, శ్రీ ఆనందగజపతిరాజు మార్గంలోనే త్వరలోనే పార్టీకి, లోక్‌సభ సభ్యత్వాలకు గుడ్‌బై చెప్పాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విధంగా ఆలోచిస్తున్నవారి సంఖ్య దాదాపు కనీసం పది ఉంటుందని వీరిలో సర్కారు జిల్లాలకు చెందిన ఇద్దరు పార్లమెంటు సభ్యులు మాత్రం నిర్ణయానికి వచ్చారని అనుకుంటున్నారు.

ఏడాదికింద శ్రీ చింతామోహన్ రాజీనామాచేసిన వెంటనే కాంగ్రెస్ నుంచి తగు ప్రోత్సాహం అందితే రాజీనామాలు చేయడానికి ఈ సభ్యులు సిద్ధపడ్డారని, అయితే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వారికి ఎటువంటి హామీలను కూడా ఇవ్వడానికి నిరాకరించడం వల్ల ఆ ఆలోచనను విరమించుకున్నారని తెలియవచ్చింది. అయితే శ్రీ ఆనందగజపతి రాజీనామా తర్వాత తమ లోగడ సంకల్పంగురించి తిరిగి తీవ్రంగా ఆలోచిస్తున్నారని చెబుతున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు అనుసరిస్తున్న విధానాల వల్ల వ్యతిరేకత తెలుగుదేశం పార్టీలోనే ఉంటే తిరిగి పోటీచేయడానికి టిక్కెట్లు వస్తాయో రావోనని అనుమానం వేధిస్తుండడం వీరి ఆలోచనకు కారణాలు అని అంటున్నారు. వచ్చే ఎన్నికలలో శ్రీ రాజీవ్‌గాంధీ గెలుపు ఖాయమనికూడా వారు విశ్వసిస్తున్నారని చెబుతున్నారు.

శ్రీ ఆనందగజపతిరాజురాజీనామా గురించి చాలాకాలంగా ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అయితే అట్టహాసం

(మిగతా 2 వ పేజీలో)

నక్సలైట్ లొంగుబాటు

కరీంనగర్, మే 24:

గత సంవత్సరం సెప్టెంబర్ 16న అదిలాబాద్ జిల్లా జైల్‌నుండి పారిపోయిన ప్రముఖ నక్సలైట్ మంజరత్తయ్య, కరీంనగర్ ఎస్.పి. శ్రీనివాస మూర్తి, డి.ఎస్.పి శ్రీ పేదుగోపాల కృష్ణల సమక్షంలో పోలీసులకు లొంగిపోయాడు.

పీపుల్స్‌వార్‌గ్రూప్ రాష్ట్ర కార్యదర్శి వల్లా అరిరెడ్డి ప్రోద్బలంతో ఇతనితోపాటు మైదుకుంటి పారిపోయిన మరో ఇద్దరు నక్సలైట్లు బందిప్రదాట్ బాస్వాలు కూడా పోలీసులకు స్వచ్ఛందంగా లొంగిపోవాలని, వారికి పోలీసులు తగినరక్షణ కల్పిస్తారని జిల్లా ఎస్.పి. శ్రీ రమణమూర్తి ప్రకటించారు. (కం)

బాలయోగి వెంకట్రామయ్య మరణం

మద్రాసు, మే 24:

ప్రముఖ తెలుగు, సంస్కృత పండితులు, రచయితలలోని శ్రీ బాలయోగి వెంకట్రామయ్య బుధవారం మరణించారు. అయన వయస్సు 82 సంవత్సరాలు.

అరబ్ దేశాల సమాఖ్యలో ఈజిప్ట్

కసాబ్లాంకా, మే 24.

పదిసంవత్సరాల క్రితం అమెరికా ప్రమేయంతో జరిగిన అరబ్బుదేశాల సమాఖ్యలో ఈ జిప్టుకు స్థానం కల్పించకపోయినప్పటికీ, ఇప్పుడు ఈజిప్టుకు అరబ్బు దేశాల సమాఖ్యలో స్థానం లభించింది.

ఈ సందర్భంగా జరిగిన అరబ్బుదేశాల శిఖరాగ్ర సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకొన్నారు. ఈజిప్టు అధ్యక్షులు హోస్నీ ముబారక్ ఈ నిర్ణయాన్ని గైకొన్న అరబ్బుదేశ ప్రముఖులకు తమ కృతజ్ఞతల్ని తెలియజేశారు.

పాలస్తీనీయులు ఇజ్రాయిల్ నుంచి స్వేచ్ఛను సాధించేందుకు యివ్వవలసిన సహకారం, లెబనాన్‌లోని ప్రచ్ఛన్న శక్తుల్ని అణచివేసేందుకు తీసుకోదగిన చర్యలు ఇరాన్-ఇరాక్ మధ్య కాల్పుల విరమణ, శాశ్వతంగా శాంతి 3 దోహదపడే విశేష ప్రయత్నాలు ఈ సమావేశంలో చర్చనీయాంశాలుగా ఉంటున్నాయి.

కానీ 5000 సిరియన్ దళాల్ని లెబనాన్ నుంచి ఉపసంహరించే విషయమై ఇరాక్, ఈజిప్టు, పాలస్తీనా విమోచనా దళాల కోర్కెలు, వాటిపరిణామాలపట్ల పరిశీలకులు ఆందోళన చెందుతున్నారు.

లెబనాన్‌లో క్రిస్టియనులు, ముస్లింల మధ్య రేగిన ఘర్షణలో ఇజ్రాయిల్ క్రిస్టియన్లకు మద్దతునిస్తూ, లెబనాన్‌లోని కొన్ని భాగాలలో తమ అధికారాన్ని ఉపసంహరించుకునేందుకు ముందు షరతుగా సిరియాదళాల ఉపసంహరణకై పిలుపునిచ్చింది.

సిరియా దళాల ఉపసంహరణ విషయంలో అనుసరించవలసిన ఎత్తుగడల పట్ల సమావేశం తీవ్రమైన ఉత్సుకత చూపుతోంది.

సమావేశానికి స్వాగతం పలుకుతూ

(మిగతా 2 వ పేజీలో)

నగరం నడిబొడ్డు ఆబిడ్స్‌లో గారితాకెడికి నేలవాలిన "తెలుగుతేజం"

చురుకుగా బీడీ ఆకు సేకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 24:

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో బీడీ ఆకుల సేకరణ కార్యక్రమం చురుకుగా సాగుతోందని, ఈ ఏడాది తెలంగాణా జిల్లాలైన ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్‌లలోని వివిధ అడవులలో ఇప్పటివరకు 85 నుంచి 90 శాతం వరకు బీడీ ఆకుల సేకరణ పూర్తి అయ్యాయని రాష్ట్ర అటవీ పశుసంవర్ధక, పాడిపరిశ్రమల శాఖామంత్రి శ్రీ కొమ్మారెడ్డి సురేందర్‌రెడ్డి తెలిపారు.

బుధవారంనాడు సచివాలయంలో అడవుల సంరక్షణపై జరిగిన విలేఖరులతో మంత్రి మాట్లాడారు.

1989 సంవత్సరానికి గాను 21,523 టేలు రకమైన బీడీ ఆకుల నుంచి ఇంతవరకు కలెక్షన్ చేశామని ఇంకా మిగిలివున్న కలెక్షన్లు వ్యవహారాలను జిల్లా అటవీ అధికారులు చేస్తున్నారని మంత్రి తెలిపారు.

ఈ ఏడాది లక్ష్యం 3.1 లక్షల సంచులు

ఈ ఏడాదికి గాను 3 లక్షల చెయ్యి టేలు రకమైన బీడీ ఆకులను కలెక్ట్ చేసేందుకు అడవి శాఖ ప్రయత్నిస్తున్నదని మంత్రి చెప్పారు.

అయితే 3.1 లక్షల సంచుల బీడీ ఆకుల సేకరణ నిమిత్తం ప్రభుత్వానికి ఈ ఏడు అదనంగా 13కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నదని మంత్రి చెప్పారు.

దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేని విధంగా మన రాష్ట్రంలో 100 బీడీఆకుల కట్టలు 30 పైసలు నుంచి 35 పైసలవరకు కార్మికులకు చెల్లిస్తున్నామని దీనివల్ల ప్రభుత్వానికి అదనంగా కోటి రూపాయలు ఇచ్చి అవుతోందని మంత్రి చెప్పారు.

కాగా 3.1 లక్షల బీడీ ఆకుల సంచులద్వారా దక్కే ఆదాయం ప్రభుత్వానికి 16 నుంచి 18 కోట్ల రూపాయల వరకు ఉంటోందని మంత్రి తెలిపారు.

బీడీ ఆకుల సేకరణ ద్వారా ప్రభుత్వము గిరిజన, హరిజన అటవీ కులుల వారికి వారికిగల్గించిన వివాదానికి చోటుకలగకుండా ప్రయత్నం అవుతుందని చెప్పారు.

నక్సల్స్ బెడద తగ్గింది

భగవంతుని దయవల్ల ఈ ఏడాది బీడీ ఆకుల కార్మికులపై నక్సల్స్ దాడి తగ్గింది. అయితే నిజామాబాద్ ప్రాంతంలో ఏదో ఒక చిన్న సంఘటన మినహా మిగతా రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగలేదని అటవీ మంత్రి చెప్పారు.

మూడు జిల్లాలకు వైర్‌లెస్ సెట్లు

అడవులలో నక్సల్స్, దోపిడీలు, స్మగ్లింగ్, దొంగరవాణా లను అరికట్టేందుకు ప్రభుత్వం మొదటిదశలో వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలలో ఫారెస్టు అధికారులకు వైర్‌లెస్ సెట్లు సమకూరు చేశామని తద్వారా దొంగరవాణా, అడవులలో విచ్చున్నవారి కట్టుల విజృంభణలు తగ్గుతాయని మంత్రి చెప్పారు.

కాగా 80శాతం వరకు వాచర్ అడవులను వరకరం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని ఏవైనా ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగలేదని అటవీ మంత్రి చెప్పారు.

బిల్లును నరికి నట్లయితే వారిని కఠినంగా శిక్షిస్తామని మంత్రి చెప్పారు.

కేంద్రం అడ్డుపుల్ల

గిరిజనుల కోసం రాష్ట్రప్రభుత్వం ఎంచేయాలన్నా ప్రతి చిన్నవిషయానికి కేంద్రప్రభుత్వాన్ని అడ్డుకుంటడం దర్శనమౌతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కనీసం 100 హెక్టార్లు భూమిపై రాష్ట్రప్రభుత్వానికి అధికారం ఉండాలన్నదేరమ మీదుందని, లేదంటే 1 ఎకరం భూమిలో గిరిజనులకు పాఠశాలలో, ఆస్పత్రో, కమ్యూనిటీ హాల్ నిర్మించాలన్నా పొడుగు రాష్ట్రమైన కర్ణాటకకు పోయి అనుమతి తెచ్చుకోవల్సివస్తోందని దీని వల్ల చాలా ఇబ్బందిగా వుందని మంత్రి అన్నారు.

కేంద్ర ప్రభుత్వం కన్సర్వేషన్ చట్టాన్ని ప్రవేశపెట్టి, పార్లమెంటులో బిల్లును పాస్ చేశాక అన్ని రాష్ట్రాలు అటవీ మంత్రులను కేంద్ర మంత్రి పిలవడం హర్షణీయమని మంత్రి వివరించారు.

రైతుల సంక్షేమంకొరకే వెన్నశాతం తగ్గింపు

రాష్ట్రంలోని పాడిపరిశ్రమపై ఆధారపడ్డ లక్షలాదిమంది రైతన్నల పాలను పరపరా చేసే లక్షలాదిమంది రైతన్నల సంక్షేమంకోసం తప్పని పరిస్థితులలో 'టోన్డ్' పాలలోని వెన్నశాతాన్ని 4.5శాతం నుంచి 3శాతానికి తగ్గించాడమని పాడి పరిశ్రమశాఖమంత్రి వివరించారు.

ఇటీవల కాలంలో పశువుల రేట్లు, దాణారేట్లు, బుతర రవాణా, నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరగడం వల్ల పాడి సమాజాలు పాలు పరపరా చేసే రైతులు తమకు కూడా పాల రేటు పెంచమని డిమాండు చేశారని అమేరకు లీటరుకు 50 పైసలు చొప్పున రూ. 58 నుంచి రూ. 65 రూపాయల వరకు రేటు కట్టి చెల్లించడం జరుగుతోందని అయితే పాలదరను స్థిరంగా ఉంచి విక్రయించి అదే పాలలోంచి వినియోగదారులకు 1.5 శాతం వెన్నను తీసేసి ఆ మేరకు రైతులకు మరికొన్ని రేటును పెంచడము జరిగిందని మంత్రి చెప్పారు.

పట్టాలుదాటుతున్న వ్యక్తి మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 24:

పేసి వున్న రైల్వేగేటు కింద నుంచి పట్టాలుదాటుతున్న ఒక వ్యక్తిని రైలు ఢీకొట్టడంతో అక్కడకక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన ఉప్పుగూడా సమీపంలో కందికల్‌గేట్ వద్ద బుధవారం ఉదయం జరిగింది.

కాచిగూడా రైల్వేపోలీసుల కథనం ప్రకారం కాచిగుడాలోని ఉప్పుగూడ పశువుల కబేళాలో కమాండ్ చేస్తున్న శ్రీ కాశం పెంటయ్య బుధవారం ఉదయం రైలుగేట్ కింద నుంచి పట్టాలు దాటుతున్నప్పుడు వేగంగా వస్తున్న 106 నంబర్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టడంతో అతను మృతి చెందినట్టు తెలిపారు.

గజపతి ...

(1వ పేజీ తరువాయి)

సంగా ప్రదేశ్ కార్యవర్గ సమావేశాలు జరుగుతున్న తరుణంలో ఏమాత్రం చడీచప్పుడు లేకుండా ఆయన రాజీనామా అస్త్రాలను సంధించడం సంచలనాన్ని రేకెత్తించింది.

శ్రీ రాజు రాజీనామా తెలుగుదేశం శిబిరంలో విషాదాన్ని రేకెత్తించగా కాంగ్రెస్ శిబిరంలో హర్షాన్ని కలిగించింది.

శ్రీ గజపతిరాజు రాజీనామా వల్ల శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల బలాబలాల్లో మార్పులు వస్తాయని కాంగ్రెస్ (ఐ) ప్రముఖనాయకుడొకరు వ్యాఖ్యానించారు.

అట్టపెట్టెల ఫ్యాక్టరీకి అగ్నిప్రమాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 24:

పాతబస్తీలోని అట్టపెట్టెలు తయారు చేసే ఫ్యాక్టరీ దాదిణ అగ్నిప్రమాదానికి గురైంది.

బుధవారం ఉదయం 7గంటలకు తీవ్రంగా మంట వ్యాపించి ఫ్యాక్టరీ గిడ్డంగులు పూర్తిగా నాశనమయ్యాయి. లక్షలారూపాయల నష్టం వాటిల్లిందని ఫ్యాక్టరీవర్గాలు తెలుపుతున్నాయి.

ఇదేతంతుగా, అట్టపెట్టెల ఫ్యాక్టరీకి అగ్నిప్రమాదం జరిగిందన్న విషయం తెలియగానే గ్యారేజీకి చెందిన అగ్ని మాపకదళంవారు తమ ఫైర్ ఇంజన్లతో రంగంలోకి దిగి మంటలార్పే కార్యక్రమం చేపట్టారు.

లంగర్‌హౌస్ పోలీసుస్టేషను పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. లంగర్ హౌస్ పోలీసు ఇన్స్‌పెక్టర్ అనిల్‌నగర్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్లు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

మేగర్‌పూడా, గౌలిగూడా లంగర్‌హౌస్ లకుచెందిన ఫైర్‌ఇంజన్లు, శ్రీ.ఎస్.ఓ. శ్రీ ప్రసాదరావు, ఎ.డి.ఎస్.ఓ. శ్రీ ఇ. ప్రభాకరెడ్డి ఆధ్వర్యంలో మంటలను ఆర్పాయి.

20 పైసలతో నిరుద్యోగంపోతుందా, రాజీవా!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 24:
'నెహరూ లోక్‌నాథ్ యాత్ర'

నష్టకరం క్రింద కేంద్రం మంజూరు చేసిన నిధులు, ప్రజలకు కేవలం తలా 20 పైసలు మాత్రమే వస్తుందని, దీనిలో నిరుద్యోగం పోతుందనుకోవడం ఎంతహాస్యాస్పదమని కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ వి. అరోక్ గజపతిరాజు, మాజీమంత్రి శ్రీ ముద్దు కృష్ణమనాయుడు అన్నారు.

బుధవారం పాడ పత్రికా విలేకరుల సమావేశంలో పై విధంగా పేర్కొంటూ "దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ఉద్దేశించిన 'యోజన' పథకాన్ని శ్రీ ఎన్.టి. రామారావు వ్యతిరేకించడం సబబుకాదని" సోమవారం రాజీనామాచేసిన శ్రీ వి. ఆనంద గజపతిరాజు విమర్శించడాన్ని ఉపహరిస్తూ, వాదాన్ని ఖండించారు.

విద్యావంతుడైన శ్రీ ఆనంద గజపతిరాజు ఆ పథకాన్ని ఆ విధంగా పొరపాటుగా అర్థంచేసుకొని ప్రకటించడం విచారకరమని వాడ అన్నారు.

ఆయన రాజీనామాపార్టీపై కొంత ప్రభావం చూపుతుందని, అది ఏ రూపంలో పుంటుందో వేచిచూద్దాం అని శ్రీ అరోక్‌గజపతి రాజు ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

అయితే బలవర్థంగా ఎదురీసి పార్టీలో వుండమని మాత్రం సూచించనని వాడు చెప్పారు.

శ్రీ రాజీవ్ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం అప్పులపాలు అయిందని వాడ్డ అన్నారు. రూ 90 కోట్లు ఇతర దేశాలకు అప్పు పడగా రూ 2,20,000 కోట్లు దేశంలోని వివిధ సంస్థలకు అప్పు పడిందని వాడు విమర్శించారు.

రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని ఇటీవల కేంద్రమంత్రి శ్రీ హెచ్.కె.ఎల్. భగత్ అనిచెప్పడాన్ని వాడు ఖండించారు. రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీ విధానాలకు సంతృప్తి చెందివున్నారని వాడ్డ అన్నారు.

1984నుంచి జరిగిన అన్ని ఎన్నికల్లోనూ తమ పార్టీ విజయం సాధించిందని, అప్రజాతీర్పే కాంగ్రెస్‌ను తిరస్కరించినట్లుగా భావించాలని వాడ్డ అన్నారు.

ఇంత వరకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండా రూ. 40ప్రాజెక్టులను నిలిపి వుంచిందని వాడు వివరించారు.

కేంద్ర మంత్రులు వచ్చిన ప్రతిసారి తమ పార్టీని విమర్శించడానికే కాలాన్ని వెచ్చిస్తారుగానీ ప్రజలసమస్యల గురించి నట్టేంచుతున్నట్లుగానీ, పరిష్కరించినట్లుగానీ చెప్పరని వాడు విమర్శించారు.

రోజ్‌గార్ యోజన పథకం కొత్త పీసాలో పాత సారాయిలాంటిదని, పంచాయతీరాజ్ బిల్లు ఎన్నికల వాగ్దానమేనని వాడు విమర్శించారు.

అరబ్ దేశాల

(1వ పేజీ తరువాయి)

అమెరికా కార్యదర్శి జేమ్స్ బేకర్, ఇజ్రాయిల్ ప్రధానమంత్రి ఇత్జక్ షమీర్‌నుద్దేశించి ఇజ్రాయిల్-మహాసామ్రాజ్యమనే పగటికలల్ని వీడి, సమస్యా పరిష్కారానికై సరైన పంథాననుసరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆక్రమిత భూభాగాలలో ఇజ్రాయిలో హింసా కాండను గూర్చిన భయం పాలస్తీనా విమోచనా సంస్థను భయంకరమైన నీడలా వెంటాడుతోందని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

కాగా 18 దేశాల జాతీయ ప్రతినిధులు హాజరైన ఈ అరబ్బుదేశాల సమాఖ్య సమావేశం కొంత ఆలస్యంగా ప్రారంభమైంది.

ఈజిప్టు నుంచి 22 మంది సభ్యుల బృందం హాజరైన ఈ సమావేశంలో లెబనాన్, పాలస్తీనా సమస్యల పట్ల అనుసరించవలసిన పంథాకై సమావేశానికి ముందుగా ఒక 30 నిమిషాల పాటు ప్రాథమిక చర్చలు జరిగాయి.

కెనెడీ హంతకునికి బెయిల్ నిరాకరణ

కాలిఫోర్నియా, మే 24:

అమెరికా దివంగత అధ్యక్షుడు రాబర్ట్ ఎఫ్ కెనెడీ హంతకుడైన సిర్హాన్‌కి పదవసారి బెయిల్ నిరాకరించటం జరిగింది.

హత్య విషయమై తాను ఎంతో పశ్చాత్తాపం చెందుతున్నానని చెప్పినా అధికారి అభ్యర్థనను ఖాతరు చేయలేదు.

అమెరికా చరిత్రలో కెనెడీ హత్య ఒక భయానకమైన పుట్టం. అలాంటి ఘాతుక చర్యకు పాల్పడిన వాడిని బెయిల్‌పై విడుదల చేయటం ఏ మాత్రం సమంజసం కాదని జైలు అధికారులు తీర్పు చెప్పారు.

పనిపిల్ల అదృశ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 24:

మహేశ్వరం పోలీసుస్టేషన్ పరిధిలోని అమ్మగూడెంలో నివసిస్తున్న శ్రీ ఎన్.టి. ప్రసన్నకుమార్ అనే పనిపిల్ల రుమ్మి(10) ఈనెల 9నుంచి కనిపించడం లేదని తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు.

[illegible] పోలీసు [illegible] శ్రీ ఎన్. [illegible] కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

'అన్న' ఎత్తు అరవై అడుగులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 24.

తెలుగుదేశం పార్టీనేత, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు 67వ జన్మదినోత్సవ వేడుకలో భాగంగా మే 28వ తేదీన నిజాంకాలేజ్‌గ్రౌండ్స్‌లో జరగనున్న బహిరంగసభలో 60అడుగుల ఎత్తైలో "విశ్వరూపం" ప్రదర్శన కటౌట్‌ను ఏర్పాటుచేయనున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణశాఖామంత్రి ఎన్టీఆర్ అభిమానసంఘం నాయకుడు శ్రీ శ్రీపతి రాజేశ్వర్ తెలిపారు.

బుధవారం సాయంత్రం నివాసంలో ఆయన విలేకరులకు పై విషయం చెప్పారు.

దేశం యావదరదు ఎవరికీ జరుగని రీతిలో అపూర్వమైన పద్ధతిలో తమ అభిమాన నాయకుని పుట్టినరోజు వేడుకలను అత్యంత ఆకర్షణీయంగా జరుపుకోబోతున్నామని ఆయన అన్నారు.

అభిమాన సంఘాల వారు తన ఆధ్వర్యంలో తలపెట్టే ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు, స్వాగతోరణాలు, మే 28వ తేదీన ఏర్పాటు చేయనున్నామని ఆయన చెప్పాడు.

శ్రీ ఎన్.టి రామారావు పుట్టినరోజు పురస్కరించుగా జిల్లాలలో ప్రజలకు ఉచిత నేత్ర చికిత్సా శిబిరాలు పేదవారికి ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం ఉంటుందని శ్రీ రాజేశ్వర్ తెలిపాడు.

తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అరోక్ గజపతిరాజు ఆధ్వర్యంలో బహిరంగ సభ ప్రాంగణాని ప్రారంభించడమ్మటే చిత్రం.

హెహాంగార్డ్ ఆత్మహత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 24:

ఇంట్లోడబ్బులు ఇవ్వకుండా తాగుడుకు అలవాటుపడిన హోంగార్డు యం.ఎస్ ప్రకాశ్(22)ను ఇంట్లో అందరూ అసహ్యించుకోవడంతో విరక్తి చెంది వంటపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. ఈ సంఘటన సోమవారం రాత్రి పార్శిగుట్టలో జరిగింది.

చికిత్సలనుదా పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలిక ఆత్మహత్య

చింతలగూడా పోలీస్‌స్టేషన్ పరిధిలోగల ఉప్పర్‌బస్తీలోవుంటున్న పరవస్తి(15) అనేబాలిక వంటపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకుంది ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగింది.

చికిత్సగూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దంత వైద్యునికై సంధ్యాల ప్రజల విజ్ఞప్తి

[illegible], మే 24:

[illegible] జిల్లా సంధ్యాంలోని [illegible] ఆస్పత్రిలో ప్రస్తుతం [illegible] సివిల్ డెంటల్ సర్జన్ పోస్టు స్థానాన్ని వెంటనే డిప్యూటీ సివిల్ డెంటల్ సర్జన్‌ను, నియమించాలని సంధ్యాం పట్టణ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ ఆస్పత్రికి పంటి రోగులు ఎక్కువగా వస్తుంటారని, లక్షన్నర జనాభాగల సంధ్యాం పట్టణానికి, పరిసరాలలోని 14 మండలాలకు చెందిన రోగులకు ఈ ఆస్పత్రిలో దంత చికిత్సలకు అనుభవజ్ఞుడైన దాక్టరును నియమించ వలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. వెంటనే ఈ ఆస్పత్రిలో సీనియర్ డెంటల్ సర్జన్‌ను నియమించాలని కోరారు.

(పి)

జ్యోతిష్యం

పేనం.లో మీ అప్పులు, వృత్తి,వ్యాపారం, ఉద్యోగం, స్త్రీసుఖం మొ.వాని మీ.9లకు వి.పి. చేయబడును. పంపవలసిన మీ పేరు, వయసు వ్రాసి పైపైం, తేదీలాయంపి. పంపితే జాన్ జ్యోతిషాలయం,ఇస్లాంపేట,తెనాలి-1.

గ్రహణంవీడిన బోథమ్

లండన్, మే 24:: ఇంగ్లండ్ ఆల్ రౌండర్ ఇయాన్ బోథమ్ దాదాపు సంవత్సర కాలంగా అంతర్జాతీయ క్రికెట్ పోటీలకు దూరంగా

వున్న విషయం పాఠకులకు విదితమే. ఇటీవల జరిగిన కౌంటీ మ్యాచ్‌లో బోథమ్ విశేషమైన ప్రతిభ కనపరచటంతో త్వరలో ఆస్ట్రేలియాలో జరిగే మూడు వన్‌డే మ్యాచ్‌లలో పాల్గొనే ఇంగ్లండ్ జట్టులోఅతనికి స్థానం లభించింది.

మ్యాచ్‌లో ప్రతిభావంతంగా అడగల సత్తా తనకుగలదని బోథమ్ ఇప్పటికే నిరూపించుకున్నాడని ఎంపిక సంఘం చైర్మన్ డెక్సటర్ పేర్కొన్నారు. బోథమ్ వెన్నెముకకు శస్త్ర చికిత్స జరగడం వల్ల గత సంవత్సరం నుండి బోథమ్ క్రికెట్ పోటీలలో పాల్గొనటం లేదు.

ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య తొలి అంతర్జాతీయ ఒక రోజు క్రికెట్ మ్యాచ్ గురువారం ఒల్డ్ ట్రాఫర్డులోను, రెండవ వన్‌డే మ్యాచ్ శనివారం ట్రెంట్ బ్రిడ్జిలోను, చివరి మ్యాచ్ సోమవారం లార్డ్స్‌లోను జరుగుతాయి.

వరాజయాల భారంతో క్రుంగిపోతున్న ఇంగ్లండ్ క్రికెట్ జట్టుకు బోథమ్ కొత్త ఊపిరి ఇవ్వగలడని ఆశించవచ్చు.

ఇంగ్లండ్ జట్టులోని సభ్యులు: డేవిడ్ గోవర్ (కెప్టెన్), కిమ్ బర్నెట్, బోథమ్, ఫ్రీటస్, జాన్ ఎంబ్యురే, పీల్ ఫాస్టర్, మైక్ గ్యాటింగ్, గ్రాహం గూచ్, జార్విస్, ల్యాంబ్, ప్రింగిల్, రోడస్, రాబిన్ స్మిత్.

పోలింగ్ కేంద్రాల తరలింపు అబద్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 24.

హరిజన వాడలలోని పోలింగ్ కేంద్రాలను తరలించినట్లుగా పత్రికలలో వచ్చిన వార్తలలో నిజంలేదని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి శ్రీ మామిడిపూడి గోపాలకృష్ణన్ తెలిపారు.

బుధవారం విలేఖరుల సమావేశంలో శ్రీ గోపాలకృష్ణన్ మాట్లాడుతూ, ఆరోపణలపై దర్యాప్తు చెయ్యవలసిందిగా సంబంధిత జిల్లా కలెక్టర్లకు తాను ఆదేశాలు జారీ చేసినట్లు ఎన్నికల ప్రధాన అధికారి తెలిపారు.

ఎన్నికల కమీషను మార్గదర్శక సూత్రాల ననుసరించి పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఆ విషయంలో ఎలాంటి ఒత్తిడిలను లొంగే దిలేదని ఆయన స్పష్టం చేశారు.

పోలింగు కేంద్రాలను మార్చివేయడం ఎవ్వరికి సాధ్యం కాని విషయమని శ్రీ కృష్ణన్ చెప్పారు.

వచ్చే ఎన్నికల సంవత్సరానికి గాను రాష్ట్రంలో కొత్తగా 1,949 పోలింగు కేంద్రాలను ఏర్పాటు చెయ్యనున్నామని ఆయనన్నారు.

అయితే కరీంనగర్ జిల్లాకు సంబంధించి అక్కడ ఎన్ని కేంద్రాలు నెలకొల్పేది నివేదిక అందవలసివుందని శ్రీ గోపాలకృష్ణన్ చెప్పారు.

నవ చిత్రకథ

జూన్, '89 సంచిక వెలువడింది!

ఈ సంచికలో...

ఓన్లీట్యూబ్ బేబీలు...
శ్రీ రాఘవేంద్రస్వామి
సీక్రెట్ ఏజెంట్ విక్రమ్
నాక్టర్నల్ ఎనిమీస్ (సీరియల్)
రెడ్ క్రాస్ (కొత్త సీరియల్)
బుద్ధి తెచ్చుకున్న ఏనుగుపిల్ల
రసరమ్య రామాయణం
రుద్రసేనుడు
త్రివిక్రముడు
ఇద్దరు మిత్రులు

ఆంధ్రపత్రిక ప్రచురణ

బంగారం, వెండి ధరలు

హైదరాబాద్ మార్కెట్

బంగారం 10గ్రా. కొనుగోలు ధర	రూ. 3060
.. అమ్మకం ధర	రూ. 3100
వెండి కె. జి.	
కొనుగోలు ధర	రూ. 6650
.. అమ్మకం ధర	రూ. 6700
బిస్కెట్ ధర	రూ. 6800

మద్రాసు మార్కెట్

కత్తివెండి కె. జి.	రు. 6800
నాణెపధర	రు. 6750
బిస్కెట్ధర 1 గ్రా.	రు. 69.00
బంగారం మేలిమి 10 గ్రాములు	రు. 3300
బిస్కెట్ ధర 1 గ్రా.	రు. 311.50

బొంబాయి మార్కెట్

[illegible] 999పరం	రు. 6692
[illegible] 916 పరం	రు. 6677
బంగారం స్టాండర్డ్ ధర	రు. 3190
అరవణాల బంగారం 10గ్రా. ధర	2924

హైదరాబాద్ కోడిగుడ్ల ధర

స్థానిక కోడిగుడ్డు ధర	– 42-00
బిస్కెట్ ధర	.. 00-40

ఆంధ్రపత్రిక ఉద్యోగి పి.జి. మణి మృతి

విజయవాడ, మే 24: ఆంధ్రపత్రిక కార్యాలయంలో గత 23 ఏళ్ళుగా ఉద్యోగం చేస్తున్న శ్రీ పి. దైవశిఖామణి నిన్నటి రాత్రి వారి స్వగ్రామమయిన తమిళనాడులోని వేప్పమ్‌గోలమ్ గ్రామంలో మరణించారు. వీరి వయస్సు 44 సంవత్సరాలు. ఈయన గత కొద్ది నెలలుగా క్యాన్సరు వ్యాధితో బాధపడుతున్నారు. నేటి సాయంత్రం ఆంధ్రపత్రిక ఎంప్లాయిస్ యూనియన్ సమావేశమై శ్రీ మణి మృతికి తీవ్ర సంతాపం ప్రకటించింది.

చెరువు నిర్మాణానికి మంత్రి ఆదేశం

ఆలూరు, మే 24:

కర్నూలుజిల్లా ఆలూరు మండలం హుసేనిపేట గ్రామంలో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో చెరువు నిర్మాణం చేపట్టాలని నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ జి. నాగిరెడ్డి ఆలూరులో జరిగిన జనచైతన్య యాత్రసందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ వి. నరసయ్యకు రాసి యిచ్చిన విజ్ఞప్తులకు స్పందించి అదేశాలను జారీచేసారు.

తమ గ్రామానికి 2 కి.మీ. దూరంలో రెండేళ్ళ క్రితం చెరువు నిర్మాణం చేపట్టే నిమిత్తం సర్వే కూడా జరిపారని అయితే నేటివరకు చెరువు నిర్మాణం పని జరగకపోవటం చేత ప్రజలు అగచాట్లు పడుతున్నారని చెరువు నిర్మాణం పూర్తయితే దాదాపు 100 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కూడా లభించే అవకాశం ఉందని సర్పంచ్ నరసయ్యకు మంత్రి శ్రీ నాగిరెడ్డి ఇచ్చిన వివరి పత్రంలో పేర్కొన్నట్లు - అగస్టులోగా చెరువు నిర్మాణం పని చేపట్టేందుకు మంత్రి హామీఇచ్చినందుకు సర్పంచ్ నరసయ్యకు అలివేంద్ర తెలుపు అంటలేదని తెలిపాడు, సర్పంచ్ చేసిన మనవిని మన్నించి పంపిన మంత్రి శ్రీ నాగిరెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులకు తమ కృతజ్ఞతలు తెలుపుతూ ఆ గ్రామ ప్రజలు అయనను కొనియాడారు. సర్పంచ్ తన గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్నట్లు తమకు సమాచారం అందిందని అయనకు యేవిధమయిన సహాయం కావాలన్న శక్తివంచన లేకుండా అందిస్తామని మంత్రి నాగిరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. (కం)

సి.పి.యంపై పోలీసుల కక్ష: నాయకుని ఆరోపణ

మిర్యాలగూడ, మే 24:

డి.యస్.పి. శ్రీనర్సింహరాజు సి.పి.యం పార్టీపై కక్షగట్టి ఈ ప్రాంతంలో పార్టీ కార్యకర్తల మీద అక్రమంగా కేసులు బనాయించి పార్టీని బలహీనపరచేలా చేస్తున్నారని జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ మల్లు వెంకటనర్సింహారెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇటీవల మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ గడ్డి కొప్పుల రాంరెడ్డిని దొండపాడుగూడెం కేసులో డైరెక్టుగా నుండి యాండినిపేట్ జైలు దొంగ సప్పటికీ మరొక కేసులో ఇరికించి అక్రమంగా అరెస్టు చేశారని ఆయన విమర్శించాడు.

గ్రామీణాభివృద్ధి వ్యతిరేకి రామారావు

మిర్యాలగూడ మే 24:

పంచాయితీరాజ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తేవాలని గ్రామీణ ప్రాంతాలకు నిధులు సమకూర్చాలని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి ప్రయత్నిస్తుంటే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వ్యతిరేకి అయిన ముఖ్యమంత్రి శ్రీ రామారావు అవరోధాలు కల్పిస్తున్నారని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ రావిలు జయప్రకాశ్ ఒక ప్రకటనలో విమర్శించాడు.

చేర్యాల మండల సమావేశంలో సర్పంచుల రగడ

చేర్యాల, మే 24:

ఇటీవల జరిగిన చేర్యాల మం.ప్ర.స సర్వసభ్య సమావేశంలో కొందరు సర్పంచులు కొంతసేపు రగడ చేశారు. ఈ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి డా. అర్. పరమేశ్వర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో మొదట చేర్యాలకు ఎం.డి.వాగా వచ్చిన శ్రీ రాంరెడ్డి తమ పరిచయం చేసుకున్నాడు.

తర్వాత పిసాదిపల్లి గ్రామసర్పంచ్ శ్రీ ఎమ్. మల్లారెడ్డి మాట్లాడుతూ సమావేశం ఎజెండా తనకు అందలేదని, ఎందుకు పంపలేదని అడిగాడు, దానికి ఎం.డి.గా. శ్రీ రాంరెడ్డి, లాడు మండలంలోని సభ్యులందరికి పంపామని కానీ మీకు ఎందుకు అందలేదో అని అన్నాడు.

పమలపంపర్తి సర్పంచ్ మాట్లాడుతూ గత రెండున్నర నెలలో 5056 మందులు, గ్లౌసులు, మేకలకు నిరిత్పత్తిచేశామని, 7183 మందులకు ఇన్జెక్షనులు, నులివెచ్చటి టీకాలు వేశామని, చేర్యాల, సర్రిమద్దాల, నాగపురి గ్రామాలలో గుంటి వాపు వ్యాధితో 40 మందులు, దిక్కులేని వాపువచ్చాయని, అనారోగ్యాలు ఎక్కడా రాలేదని, వాపాలే వాస్తవ లేదా అని నాగుల్ సర్పంచ్ శ్రీ జి. రామచంద్రారెడ్డి ప్రశ్నించాడు.

సమావేశాలకు సర్పంచులు రావటం ఒత్తిళ్ల వేనా సమస్యలు పరిష్కారం కానివి ఏం లాభం? అని చింతనకోట సర్పంచ్ శ్రీ టి. ఆనందరెడ్డి ప్రశ్నిస్తూ, మండలంలోని పశు వైద్య కేంద్రాలలో మందులు సరిగా లభ్యం కావడంలేదని, నీళ్ళంది కూడా సరిగా లేకపోవడం లేదని ఆరోపించాడు.

సామాజిక అటవీ పెంపకం అధికారి మాట్లాడుతూ 1989-90లో క్రొత్త ప్రతిపాదనలు చేశామని, రోడ్డు ప్రక్కన చెట్లు నాటటానికిగాను చేర్యాల, అక్కునూర్ రోడ్డులో రెండు కిలో మీటర్లకు రు.17,000, నర్సాయపల్లి రోడ్డులో 1 కి.మీ. కు రు. 8,500, మనిపల్లి ఎస్.సి. కాలనీలో చెట్లనాటటానికి రు. 5,500లు కేటాయించామని తెలిపాడు.

విద్యుత్ ఏ.ఇ. శ్రీ నమ్మిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని గ్రామాలకు 16గ్రామాలకు, 28మంది కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయని అన్నాడు.

తపాలా గ్రామ సర్పంచ్ శ్రీ వి. సుందరరెడ్డి మాట్లాడుతూ, మిట్టపల్లి అనాథపల్లి మధ్యలో అంతాలు చేసుకుంటున్నారని, అక్రమ కనెక్షన్లు ఇస్తున్నారని, పండ్ల చెంకి నష్టం జరుగుతోందని, రాత్రి పూట కరెంటు సప్లయ్ చేయిస్తున్నారని, నేరుగా పాడుకు లంచాలు తీసుకుంటున్నారని, అక్రమ కనెక్షన్లు ఇవ్వకుండా చూడాలని సర్పంచ్ శ్రీ కేశవరావు సూచించాడు.

మల్కపేట అధికారి మాట్లాడుతూ 1989-90 సం.కి చేర్యాల మండలంలోని గ్రామాలకు ఎస్.సి.పి. ద్వారా 16 ఎస్.సి.కాలనీ, ద్వారా 6 గ్రామాలకు గ్రామాభివృద్ధి యూనిట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపాడు.

మండలానికి వచ్చిన అతివృష్టి నష్టం గూర్చి చుంచన కోట సర్పంచ్ శ్రీ అనంతరెడ్డి మాట్లాడుతూ వచ్చిన నష్టాన్ని మండల కేంద్రంలోనే అడ్డు పెడితే మిగతా గ్రామాల సంగతి ఏమిటని, తమ గ్రామాలపై ప్రేమ లేక పోతే ప్రక్క మండలాలలో కలపాలని 'దానం పల్లి' సర్పంచ్ శ్రీ బుర్రా అయిలయ్య అడిగాడు.

జీవనధారకు పంపిణీపై విషయంలో తమ గ్రామాలకు చాలా అన్యాయం జరిగిందని కొమరవెల్లి సర్పంచ్ రాంచంద్రారెడ్డి అడిగాడు.

జీవనధారలో దాపుల ఎంపిక పూర్తి కాలేదని, మొత్తం 2వేం దాపులలో 700 మాత్రమే గుర్తించ బడినవి, మిగతా 1300 జియోలాజిస్టులు వచ్చి గుర్తించిన తర్వాతనే పనులు ప్రారంభమవుతాయని జి. ప్ర. వ చేర్మన్ శ్రీ సుదర్శన్‌రెడ్డి అన్నాడు. ఈ సమావేశానికి హన్మకొండ, ఎం.పి. కూడా హాజరయ్యారు.

ప్రజాదరణ పొందుతున్న రాజీవ్‌గాంధీ...

చేర్యాల, మే 24:

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ, దేశంలోని యువత, బలహీనవర్గాలగూర్చి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి గొప్పగా అభివృద్ధి చెందుతున్నారని, చేర్యాల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కందుకూరి వీరేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అనంతరాములు అంటూ, రోజురోజు ప్రజాదరణ పొందుతూ వస్తున్నారని, దీనిబట్టి సర్వత్రా కాంగ్రెస్‌వాదు వచ్చే ఎన్నికలలో తిరుగుబాటు కన్న చక్కగా రాజీవ్‌గాంధీ ఏమి తీర్చిన్నారని వారి విమర్శలే దమనకు అవుతాయని, ఇటీవలే ప్రకటించిన "జవహర్ రోజగార్" యోజన, చాలా చక్కని ఆలోచన అనివాడు ప్రశంసించాడు.

తుపాకుల ఆలోచన మంచిదే:మందూలాల్

చేర్యాల, మే 24:

గ్రామాలలోని అక్షరాలు అత్యరక్షణ గూర్చి చుపాకులు రైతెన్నుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రామారావు రిజర్వుగా ఉన్న నిర్ణయం సమంజసమైనదేనని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అజ్మీరా రాంనాయక్ చేర్యాల ఎం.పి.పి కార్యాలయంలో విలేకర్లతో అన్నారు.

ఇవి అందరికి ఇవ్వరని, అక్షరాలు మంచివారు, ఉత్సాహవంతులు, ధైర్యమున్న వారికి, తమను, చుట్టుప్రక్కల వారిని రక్షించుకోవాలనే తపన ఉన్న వారికే ఇస్తామని, అలాగే వారి గత చరిత్ర పరిశీలించి, నివేదికలు దృష్టిలో పెట్టుకుంటామని, ఒక్క అధికార పార్టీ వారికే కాదని, ఎవరికైనా ఇవ్వగలమని 1987లోని ముఖ్యమంత్రి నాడు ఆలోచన చేశారు కాని సమయం రాక ఇచ్చుట నెట్టలేదని, ప్రత్యేకంగా జిల్లాలుగాని, ప్రాంతాలు కాని ఎంపిక చేయరని, అన్ని జిల్లాలలోని అన్ని మండలాలలోని గ్రామాల వారికి అవసరమనే ఉద్దేశ్యము తమ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.

18 ఏళ్ళకే ఓటుకు రాష్ట్రపతి అమోదం

(18 ఏళ్ళకే ఓటు)

న్యూఢిల్లీ, మే 24: ఈ ఏడాది డిసెంబర్ ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన వారందరికి ఓటు హక్కు కలిగించే రాజ్యాంగ ప్రాథమిక సవరణకు రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడు అమోదాన్ని తెలియజేశారు.

ప్రస్తుతం ఎన్నికలలో 18 సంవత్సరాలు నిండిన పౌరులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఈ సవరణ ప్రకారం ఓటు హక్కు వయస్సు 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించారు. గత సంవత్సరం పార్లమెంటులో ఈ సవరణ చట్టాన్ని ఆమోదించింది. ఓటింగ్ వయస్సు తగ్గించడం వల్ల సుమారు 21 నుండి 18 సంవత్సరాలు నిండిన సుమారు 50 లక్షల మంది కొత్త ఓటర్లు ఏర్పడుతారని అంచనా. ప్రభుత్వ వర్గాలు తెలియజేశాయి.

పార్లమెంట్ గత బడ్జెట్ సమావేశంలో ఈ సవరణ చట్టాన్ని ఆమోదించింది. ఓటింగ్ వయస్సు 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించడం వల్ల సుమారు 21 నుండి 18 సంవత్సరాలు నిండిన సుమారు 50 లక్షల మంది కొత్త ఓటర్లు ఏర్పడుతారని అంచనా. ప్రభుత్వ వర్గాలు తెలియజేశాయి.

రాష్ట్రంలో ఎండల తీవ్రత

హైదరాబాద్, మే 24

ఆంధ్రప్రదేశ్ గ్రీష్మతాపంతో అల్లాడిపోతోంది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పగటిపూట ఉష్ణోగ్రత మంగళవారంనాడు సాధారణ స్థాయికంటే చాలా ఎక్కువగా ఉంది.

రామగుండం, నిజామాబాద్ ప్రాంతాల్లో అత్యధిక పగటి ఉష్ణోగ్రత 113 డెంటీగ్రేడ్ నమోదయింది. తుంటవనరాలలో కూడా ఎండలు అధికంగానే ఉన్నాయి. పగటి ఉష్ణోగ్రత 108.86 డెంటీగ్రేడ్ ఉంది.

అరుజోన్లలో ఎ.పి.పి.ఎస్.సి. కార్యాలయాలు

మదనపల్లె, మే 24:

జన చైతన్య యాత్ర సందర్భంగా తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని పలువు మండలాల్లో పర్యటిస్తున్న సందర్భముగా మాజీ అటవీశాఖ మంత్రి శ్రీ గారిపుడ్డకృష్ణమనాయుడు మొలకల చెర్వులో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జోనుకు ఒకటి చొప్పున పబ్లిక్ సర్వీస్ కమీషన్ జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలియ జేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి చురకాయలకోట, వి. కోట, చౌడపల్లి, నిమ్మనపల్లె, కొత్తపల్లి మిట్టా, వరదయ్య పాలెంలలో జూనియర్ కళాశాలను ప్రారంభిస్తున్నట్లు ఇంజర్మీడియట్ బోర్డు కీజినల్ ఇన్‌స్పెక్టింగ్ అధికారి పై ప్రాంతాలను సందర్శించి రిపోర్టునివ్వ ప్రభుత్వానికి సమర్పిస్తున్నట్లు కూడా తెలిపాడు. ఇదే విధంగా సత్యవేడు, నాగలాపురం, కార్వేటినగరం, పచ్చికాపల్లం, కుప్పం లలో డిగ్రీ కళాశాలలను ప్రారంభిస్తున్నట్లు కూడా తెలిపాడు. త్వరలో బంగారుకాయలకోట, పచ్చికాపల్లం, పల్లం కుప్పం రూరల్, రాయల్‌పేట, శంకర్ రాయల్ పేటలను కూడా మండలాలుగా ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత వైద్య ముఖ్యమంత్రి వద్ద ఉన్నట్లు త్వరలో ముఖ్యమంత్రి ఆమోదించగలరని కూడా తెలిపిరి. ఇదే సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మాట్లాడుతూ మొలకలచెర్వు, పెద్దమండ్యంలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం పనులు త్వరలో ప్రారంభిస్తున్నట్లు బి.కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వచ్చే సంవత్సరం 30 పడకల ఆసుపత్రి దేయనున్నట్లు, బి.కొత్తకోటలో దేవాదాయ శాఖకు చెందిన 20 ఎకరాల భూమిలో ఎన్.సి.సి. పబ్లిక్ స్కూల్ భవనాలను 50 లక్షల రూపాయలతో కంటు స్థాపన గావిస్తున్నట్లు తెలిపాడు. జిల్లా ప్రజాపరిషద్ చైర్మన్ శ్రీ జి. వి. శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నిధ మించబోయే 250 మంది ప్రైవేటీకరణ నియామకానికి గుంటూరు ప్రాంతం ప్రత్యేకమని, సీటి ఎడ్డికి నియామకానికి, డ్రాట్ రిరిక్రింద మండలానికి 3 మంచినీటి బోర్లను మంజూరు చేసినట్లు ఇందులకు 10 లక్షల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసినట్లు ఇంకా 90 లక్షల రూపాయలు కంటు స్థాపన గావిస్తున్నట్లు తెలిపిరి. జిల్లా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపాడు. (కం)

THE SALARIED EMPLOYEE'S CO-OPRATIVE HOUSE BUILDING SOCIETY LIMITED, No.C.725

Gandhinagar, KAKINADA-533 004.

కాకినాడ (ఆంధ్ర) సమీపంలో ఇండ్ల స్థలాలు

కాకినాడ సమీపంలో ఆంధ్రాయూనివర్శిటీ పి.జి.కేంద్రమునకు (నిర్మాణంలో వున్నది) అనుకొని ఇండ్ల స్థలములు లభించును (ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ డైరెక్టరు ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ వారిచే ఆమోదించబడిన లేఔట్ ప్లాను నెం. 379/87 ఆఫ్ తిమ్మాపురం గ్రామంలో.

మొత్తం లేఔట్ విస్తీర్ణం యు. 13.20 (116 ప్లాట్లు) చదరపు గజము 1కి రు. 70/ రోడ్లు ఎలక్ట్రిక్ లైను ఖర్చులు కలుపుకొని) ఈ ప్రాంతంలో త్రాగునకు చక్కని మంచినీరు లభిస్తుంది. ప్లాట్లు 280 నుండి 367 చ.గజాలలో విస్తీర్ణంలో లభిస్తాయి.

"మొదట వచ్చినవారికి మొదటి" పద్ధతిపై మాత్రమే ప్లాట్లు కేటాయించడం జరుగుతుంది. ఉద్యోగులు/ఆఫీసర్లు రు. 1000/-లకు ఈ సొసైటీ పేర్న అకౌంటు పేయీ డిమాండు డ్రాఫ్టును జతపర్చి దరఖాస్తు చేసుకొనవలెను.

Phone: 76148 సి. రాజగోపాలరావు, BE,

Grams: BUILD HOUSE S. E, (R & B)

తీవ్రమవుతున్న మంచినీటిసమస్య

సూర్యాపేట, మే 24 :

చివ్వెంల, పెన్‌పహాడ్, మోతె, సూర్యాపేట, అత్మకూడు మండలాలలో మంచినీటి సమస్య రోజు రోజుకు తీవ్రమవుతున్నది. వేసవి కావడంతో మరింత ఉధృతరూపం దాల్చింది. గత సంవత్సర్యం కురిసిన భారీవర్షాల అనంతరం ఇంతవరకు చెప్పుకోదగ్గ రీతిలో వర్షాలు పడక పోవడం. దీనికితోడు నానాటికి ఎండలు మండరడంతో జనం రాహుంలో అలమటిస్తున్నారు. మండలాల వారీగా ఈ విషయాన్ని పరిశీలిస్తే ఏదో కొన్ని గ్రామాల్లో తప్పించి మొత్తంమీద మంచినీటికి కటకటలాడే దుస్థితి ఏర్పడింది.

బావుల్లో నీటి పరిమాణం అతి తక్కువగానూ కొన్నింటిలో అసలుసేమీ మచ్చుకైనా లేకుండా ఉంది. కాగాలాల గ్రామంలో గొట్టపు బావులు చెడిపోయాయి. కొన్ని బాగానే పనిచేస్తున్నా నీటి వనరులు అట్టే లేకపోవడంలో ప్రజలకు మంచినీరు లభించడంలేదు. మరికొన్ని గ్రామాల్లో గొట్టపు బావులు అసలు పని చేయటంలేదు. నీటికోసం జనం ముఖ్యంగా మహిళలు కొన్నికిలో మీటర్లు నడిచివెళ్లగలుగుతున్నారు. చివరకు వ్యవసాయబావులనుండి నీళ్ళదెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. పైగా విద్యుత్‌కోత మూలంగా వ్యవసాయ బావుల నుండి పొలాలకు నీరందడంలేదు. ఎలాగోలా కష్టపడి తెలుల్ వంటప్రాంతాలకు నీరు పెట్టుకుంటున్నారు. ఈ తరుణంలో మంచినీటికోసం వచ్చేవారికి అడపదడప నీరు ఇవ్వడానికి వాడు నిరాకరిస్తున్నారు. అన్ని మండలాల్లో నీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చింది. ప్రభుత్వం చేపట్టిన రక్షిత మంచినీటి సరఫరాలు ఎప్పటికి పూర్తవుతాయో తెలియని అయోమయస్థితి ఏర్పడింది. అనేక గ్రామాలకు మంజూరయిన ఈ పథకాల లమలుతీరు అత్యంత నిరాశజనకంగా ఉన్నట్లు అయా గ్రామాల ప్రజలు తెలియజేశారు. ఈ విషయమై ప్రభుత్వ అధికారులలో ఏ లాంటి స్పందన కనిపించటంలేదు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా కొన్ని గ్రామాలలో చేతివంపులు అలంకార ప్రాయమైనాయి. వీటిని బాగుచేయించే విషయంలో ఎవరూ వర్య తీసుకొంటున్న దాఖలాలు లేవు.

వికలాంగుల హర్షం (న.వా)

నిర్మల్, మే 24::

వికలాంగులకు అర్టిన, బస్సులలో మూడు సీట్లు కేటాయించినందుకు, ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పించినందులకు మేనేజింగ్ డైరక్టర్‌కు, సంబంధిత అధికారులకు, కానాపూర్ వికలాంగుల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ జక్కుల ధీరయ్య ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశాడు.

లోగడ వికలాంగులకు బస్‌పాస్ ఇస్తి ప్రోత్సహించిన నిర్మల్ డిపో మేనేజర్ శ్రీ కిశోర్‌బాబుకు కృతజ్ఞతల్ని తమ ప్రకటనలో తెలియజేశాడు.

భారత్‌లో జర్మన మందుల కంపెనీ అవినీతి వ్యాపారం

న్యూఢిల్లీ, మే 24: ఎయిడ్స్ వ్యాధిని కనుగొనేందుకు తక్కువ ప్రమాణం గల సాధనాలను పశ్చిమ జర్మనీకి చెందిన ఒక బహుళజాతి సంస్థ తక్కువ రేట్లకు భారత్‌కు అమ్ముతున్నదట. ఐరోపా మార్కెట్ నుంచి తొలగించబడిన ఈ పరికరాలు ఎయిడ్స్ నివారణా కార్యక్రమానికి ప్రమాదంగా తయారయినట్లు వెల్లడయ్యింది.

పశ్చిమ జర్మనీ సంస్థ అయిన హోయిచ్‌స్ట్‌కు అనుబంధ సంస్థ అయిన బెహ్రింగ్ డయాగ్నిస్టిక్స్ మూడులాట్ల "ఎన్‌జై గ్నోస్ట్" అనే పరీక్షా సాధనాలను సరఫరా చేసినట్లు వాటిని అంతకుముందు ఐరోపా మార్కెట్ నుంచి వెనక్కి తరలించినట్లు భారత వైద్య పరిశోధనా మండలి (ఐ.సి.ఎం.ఆర్) తెలిపింది. ఈ విషయం వెల్లడి కావడంతో ఎగుమతి దేశాలు తగిన అధికారులచే సర్టిఫై చేయబడని పరీక్షా సాధనాలను వినియోగించడాన్ని తక్షణం నిషేధించ వలసిందిగా ఐ.సి.ఎం.ఆర్. డైరెక్టర్ జనరల్ డా. ఎం.ఎస్. పెయింటల్ ఆరోగ్య మంత్రిత్వ శాఖను కోరారు.

అయితే 1988 ఆగస్టు నుంచి లోపభూయిష్టమయిన ఆ సాధనాలతో వేలాది పరీక్షలు అప్పుడే జరుపబడ్డాయి. ఈ సాధనాల వినియోగం వల్ల భారత్‌లో ఎయిడ్స్ ఉనికిని రహస్యంగా ఉంచవచ్చునని, పరోక్షంగా అది వ్యాప్తి చెందడానికి దోహద పడవచ్చునని ఎయిడ్స్ పరిశోధకులంటున్నారు.

హోయిచ్‌స్ట్ కంపెనీ సరఫరా చేసిన లోపభూయిష్టమైన ఆ సాధనాలు తప్ప దోషపుట్టించే వ్యతిరేక ఫలితాలనిచ్చినట్లు తెలుస్తున్నది. ఎయిడ్స్ వ్యాధి సోకిన రక్తం నమూనా, ఎయిడ్స్ సోకని కేసుగా తెలుపుతుంది. పూనాలోని సెరమ్ సంస్థ తక్కువ ప్రమాణం కల్గిన ఎయిడ్స్ పరీక్షా సాధనాలతో దెబ్బ తిన్న మొదటి భారత కంపెనీ అయ్యింది.

చనిపోయిన కార్మికుల బంధువులకు ఉపాధినివ్వండి

రామగుండం, మే 24:

స్థానిక నేషనల్ తర్మల్ పవర్ ప్రాజెక్టులో రక్షణ సదుపాయాలు లేక 1979 నుండి 1989 వరకు 45 మంది కాంట్రాక్టు కార్మికులు చనిపోయారని, కాని వారిలో 35 మందికి మాత్రమే నష్టపరిహారం చెల్లించారని, కంకా 10 మంది కార్మికుల బంధువులను కాంట్రాక్టర్లు బెదిరిస్తున్నారని, ఇరుకులో అవతార్‌సింగ్ అనే కాంట్రాక్టరుముఖ్యుడని, సర్టిఫికేట్ వర్కర్స్ కాంట్రాక్ట్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ గడ్డం సత్యనారాయణ తెలిపాడు.

చనిపోయిన కార్మికుల బంధువులకు ఎన్.టి.పి.సి.లో పర్మినెంటు ఉద్యోగం లభించాలనని అలాగే స్టేట్ మినిమమ్ వేజ్ అడ్వయిజరీకౌన్సిల్ (కాంట్రాక్టు) చైర్మన్ శ్రీ వాసుదేవరావు సూచించిన మేరకు రెట్లను పెంచాలని, ప్రతిరెండుసంవత్సరాలకు కోసారి జరిపే వేతన ఒప్పందంలో భాగంగా 13 రూ.ల 50 నుండి 19రూ.ల 25పైసలకు, 18 రూ.ల నుండి 25 రూ.లకు 25 రూ.లనుండి 32రూ.ల 50పైసలకు పెంచాలని ఫిబ్రవరి2వ తేది 1989 నాడు లేఖ పంపారని, కార్మికులందరికి ప్రైవేటనములు చెల్లించి, చనిపోయిన కార్మికులకు సరైన న్యాయం చేకూర్చవలసిందిగా యస్.టి.పి.సి యూనియన్ సర్టిఫికేట్ కాంట్రాక్టర్లు శ్రీ గడ్డం సత్యనారాయణ కోరాడు.

యువకులను మభ్య పెడుతున్న ముఖ్యమంత్రి

సూర్యాపేట, మే 24:

శ్రీరామారావు రానున్న ఎన్నికలను దృష్టియందు ఉంచుకొని, మినీ మహానాడులో యువకుల కార్యక్రమంకు ప్రాధాన్యత ఇస్తున్నారని సూర్యాపేట సమితి మాజీ అధ్యక్షుడు శ్రీకటూరి రామకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిజముగా శ్రీరామారావుకు యువకుల మీద ప్రేమ ఉంటే,ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉండేవారని, పాలకులు రక్షణ చేసేదారని అయన పేర్కొన్నాడు. తన ఏడు సంవత్సరాల పాలనలో కొత్త ఉద్యోగాలు సృష్టించకుండా పోలీసు నియమకాలు. యువకులను నిరుద్యోగ రక్కసి పాలిట పడేసిన శ్రీరామారావు నేడు రానున్న ఎన్నికలను దృష్టి యందుంచుకొని మినీమహానాడులో యువకుల కార్యక్రమాలు ఏర్పాటు చేయడం,ఆశ్చర్యకరంగా ఉందని శ్రీరెడ్డి తెలిపాడు.

ఇటు వంటి ఎన్నికల స్టంటులు యువకులను తృప్తి పరచలేవని అయన తెలిపాడు. దళితుడు డి. వెంకటేశ్వర రావుపు మంత్రి పదవి నుంచి తొలగించి తరిగి తెలుగు యువత అధ్యక్షునిగా నియమించాలన కోవడం, తన వారికి ఏదో ఒక రూపంలో రాజకీయ ఉపాధి కల్పించ చదవేనని అయన విమర్శించాడు.

కోటా విడుదల

చెర్లపహాడ్ మండలంలో మే నెల కోటాను 1008 క్వింటాళ్ళ బియ్యం, 129 క్వింటాళ్ళ పంచదార, 68.88 కిలోల పామ్‌ఆయిల్‌ను సరాఫరా చేస్తున్నట్లు మండల రెవెన్యూ అధికార శ్రీ రంగారావు తెలిపాడు. ఈనెలలో అర పట్చ కార్డుల వారికి కిలోన్నర, పావుపు పచ్చకార్డుల వారికి మూడు కిలోల పంచదారను ఇవ్వమని డీలర్లను అదేశించినట్లు అయన చెప్పాడు. (న.వా.)

జనతాదళ్ రుణ విమోచనా ఉద్యమం

బెంగుళూరు, మే 24: : రు. 10 వేల లోపు రుణభారం ఉన్న చిన్నతరహా రైతులు, వ్యవసాయ కూలీలు తమ రుణాలను తిరిగి చెల్లించరాదని కోరుతూ ఆగస్ట్ 15 నుండి ఉద్యమం ప్రారంభించాలని జనతాదళ్ పార్టీ నిశ్చయించింది.

మంగళవారం ఇక్కడ ప్రారంభమైన పార్టీ జాతీయ, రాష్ట్రస్థాయి కార్యవర్గసభ్యుల రెండు రోజుల సదస్సులో మంగళవారం ఈ నిర్ణయం తీసుకొంది. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన పార్టీ అధ్యక్షుడు శ్రీ ఇ.పి. సింగ్ ఆ తరువాత పత్రికల వారికి సదస్సులో చర్చల వివరాలను వెల్లడిస్తూ రు. 10 వేల లోపు రుణభారం కలిగిఉన్న చిన్నతరహా రైతులు, వ్యవసాయ కూలీల రుణాలను రద్దుచేయాలని కోరారు. వారు రుణాలు తిరిగి చెల్లించరాదని పిలుపు ఇస్తూ తమ పార్టీ ఆగస్ట్ 15 నుండి "రుణ విమోచన" ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. గ్రామీణుల రుణభారాన్ని అంచనా వేసేందుకు తమ పార్టీ ఒక సర్వే చేపట్టనున్నదని కూడా అయన తెలియజేశారు.

ఈ సదస్సుకు పార్టీ ఉపాధ్యక్షుడు, కర్నాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే, జనతాదళ్ పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడు దేవానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అనిల్ సింగ్ ప్రభృతులు కూడా పాల్గొన్నారు.

అ వ్యవస్థీకృత రంగంలోని కార్మికులతో సహా కార్మికులందరికీ జాతీయ కనీస వేతన పథకాన్ని ప్రారంభించాలని సదస్సు డిమాండ్ చేసింది. రపాన్య బ్యాలెట్ ద్వారా మేనేజ్‌మెంటులో కార్మికులకు ప్రాతినిధ్యం కల్పించడం, భాయిలా వెడ్డ పరిశ్రమలోని కార్మికులు పునరావాసానికి చర్యలు తీసుకోవడం వంటి అంశాలకు తమ పార్టీ అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని శ్రీ సింగ్ తెలిపారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తమ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో భూసంస్కరణలను ప్రవేశపెడుతుందని అయన పేర్కొన్నారు. కోర్టులలో ప్రస్తుతం ఈ విషయమై అనేక కేసులున్నాయని, చట్టంలోని లోపాలను నివారించేందుకు తమ పార్టీ ఈ చర్య తీసుకోవాలని భావించిందని అయన తెలియజేశారు.

శ్రీ బొమ్మాయ్‌కి శాసన సభలో తనకుగల మెజారిటిని నిరూపించుకునే అవకాశం కల్పించకుండా శాసన సభను రద్దు చేయాలని సిఫార్సు చేయడం ద్వారా కర్నాటక గవర్నర్ శ్రీ వెంకటాంట వెంకటసుబ్బయ్య పక్షపాత ధోరణితో వ్యవహరించారని సదస్సు విమర్శించింది. కర్నాటక రాష్ట్రంలో [illegible] ఏర్పడేందుకు సత్వరం ఎన్నికలు నిర్వహించాలని సదస్సు కోరింది.

విచ్చుకొంటున్న ప్రతి విరజిమ్ము లాభం

ఎమ్ ఇ సి హెచ్-4



డైలీ సీరియల్ 96

కొలుతున్నపూలతోట

నాతవాహన

"కానీ... కానీ... ఎందుకు తాతయ్యా ఆ మారణహోమం? స్త్రీలంటే ఎందుకు ఆ ద్వేషం వాళ్ళకు?"

"ఎందుకంటే కట్నం!.... వరకట్నం! తల్లీ... వరకట్న రూపంలో ఎస్టేట్లు ఎస్టేట్లు వాళ్ళ ఎస్టేట్లో కలిసిపోవాలే తప్ప కట్నం రూపంలో ఒక చిల్లిగవ్వ కూడా వాళ్ళ రాజమహలు దాటి బయటకు వెళ్ళటానికి వీల్లేదు. అంతేకాదు తల్లీ యితర స్త్రీలను వాళ్లు అంటే శారీరకంగా అనుభవించాలేతప్ప తమ వంశంలోని స్త్రీలను మరెవరూ అనుభవించకూడదు. తాకకూడదు. అనే రెండు దుర్మార్గపు లక్షణాలు గజేంద్రభూపతి వంశంలో పాతుకుపోయి వున్నాయి. అందులో ముఖ్యమైనది కట్నం.

ఆడశిశువు పుట్టి పెద్దదైతే ఆమెకు కోట్ల రూపాయలు కట్నం యిచ్చి పెళ్ళి జరిపించాల్సి వుంటుంది. అది వాళ్ళకు ఏమాత్రం యిష్టంలేదు. దాన్ని శాశ్వతంగా తప్పించేయాలంటే పుట్టిన ఆడపిల్లను పుట్టిన వెంటనే చంపేయటం ఒక్కటే చక్కటి పరిష్కారం మార్గంగా కనిపించింది వాళ్లకు. దాన్ని వాళ్లు నిర్దాక్షిణ్యంగా అనుసరించారు. అనుసరిస్తున్నారు.

నా సుధేష్ణ నెల తప్పగానే వాళ్ళ వంశజ్యోతిష్కుడు ఒకడు ఆమెకు తొలిచూలు ఆడపిల్లే పుడుతుందని చెప్పాడు.

అంతే ఆ మరునిమిషం నుంచి నా సుధేష్ణను నీచంగా చూడనారంభించారు వాళ్ళు.

వాళ్లు ఎందుకలా ప్రవర్తిస్తున్నారో సుధేష్ణకు బోధపడలేదు. ఇతర కోడళ్లు కూడా వెదవి విప్పి చెప్పలేదు. కరణం ఏమిటో వాళ్లకు తెలుసు. కానీ నోరు విప్పితే నిలుచు న్నచోటే సమాధి అయిపోతారని వాళ్లకు తెలుసు.

అప్పుడు ఆ రాజమహల్లో ఎన్నో ఏళ్ళుగా ఆయమ్మగా పనిచేస్తోంది ఒకామె. ఆమె పేరు మణెమ్మ. అయినా ఆ పేరు ఎవరికీ తెలియదు. ఆమెను ఆయమ్మ అనే అందరూ పిలుస్తారు. ఆమెకు ముగ్గురు కుమార్తెలు. యశోద, అనసూయ, సావిత్రి. ఒక్క కొడుకు శక్తిసామంత్.

గజేంద్రభూపతి వంశానికి తరతరాలుగా సేవచేస్తూజీవిస్తున్న కుటుంబం వాళ్లది. ఆ వంశానికి చెందిన రహస్యం వాళ్ళందరికీ తెలుసు. కానీ నోరు విప్పితే ఏం జరుగుతుందో తెలుసు కనుక, పైగా రాజాజ్ఞ ఏదైతే దాన్ని తు.చ. తప్పకుండా పాటించాలి కనుక వాళ్ళు ఎప్పుడూ నోరు విప్పలేదు.

ఆ రాజభవనంలో అందరు కోడళ్లు ఆయమ్మకూ, అనసూయకు, యశోదకు పరిచయమే. కానీ ఎందుచేతనో సుధేష్ణ అంటే వాళ్ళందరికీ అంతులేని యిష్టం ఏర్పడింది. యశోద, సుధేష్ణ యజమాని, సేవకురాల్లా కాక ప్రాణ స్నేహితురాళ్ళుగా మారిపోగు.

అర్థాంతరంగా ఆరోజున యశోద సుధేష్ణకు తెలియజేసిన సమాచారం

అది విని సుధేష్ణ భూకంపం వచ్చినట్టు కంపించిపోయింది.

నిజానికి సుధేష్ణ రాజవంశంలో జన్మించినా ఆమెకు ఏనాడూ ధనమదం, అహంకారం అబ్బలేదు.

నేను కూడా ఆమెను అలాగే పెంచాను.

స్త్రీజాతి అంటే సుధేష్ణకు అంతులేని గౌరవం. స్త్రీలను ఎవరు వల్లెత్తు మాటన్నా సహించేది కాదు. కరుణ, దయ తప్ప క్రూరత్వం, నిర్దయ ఆమెకు బొత్తిగా తెలియదు.



తనకు ఆడపిల్ల కావాలని ఆమె తన భర్త దగ్గర ఎంతగానో విలపించింది. కానీ ఆమె మాట ఎవరు వింటారు. అది కేవలం అరణ్యరోదనంగానే మిగిలిపోయింది.

రోజులు గడుస్తున్నకొద్దీ తన గర్భంలో బిడ్డ పెరుగుతున్నకొద్దీ సుధేష్ణ భయపడవలసిందిపోయి, ఆ వంశంలోని దుర్మార్గాన్ని ఎలా ఎదుర్కోవాలా అని ఆలోచించ సాగింది.

ఒకరోజు నాకు ఈ దురాచారం గురించి వర్తమానం అందింది. గజేంద్రభూపతిని అన్యాప దేశంగా అడిగిచూశాను. కానీ అతడు నన్ను రాజమహలు నుంచి బయటకు గెంటించి మళ్ళీ అడుగు పెట్టటానికి వీల్లేదని శాసించాడు.

కాదని నేను వెళ్తే ఆ కోపం నా సుధేష్ణమీద తీర్చుకుంటారని నేను దూరంగా వుంటూ అంతా ఎప్పటికప్పుడు తెలుసుకోసాగాను.

అప్పటినుంచే ఆయమ్మ కుటుంబానికీ నాకూ మధ్య రహస్యమైన అనుబంధం ఏర్పడింది. యశోద అన్ని విషయాలు ఎప్పటికప్పుడు నాకు చెబుతుండేది.

సుధేష్ణ వివాహం జరిగినప్పుడే యశోద వివాహం కూడా జరిగింది. ఆమెకూడా నెల తప్పింది. ఆమెకు కూడా ఆడపిల్లే జన్మిస్తుందని ఒక జ్యోతిష్కుడు చెప్పాడు.

నిరుపేదరాలైనా, సేవకురాలైనా తన యిష్టం వచ్చిన బిడ్డను కనిపెంచుకునే అధికారం, పాక్యం, అదృష్టం యశోదకు వున్నాయి. కానీ సుధేష్ణకు లేవు. అంతులేని సంపదలో పుట్టి అంతులేని సంపద మధ్యకు అడుగుపెట్టిన యశోదకు ఆ అదృష్టం లేదు.

ఆమె పట్టుదల రోజురోజుకూ పెరిగింది.

శతాబ్దకాలంగా ఆ వంశంలో జరుగుతున్న దురాగారాన్ని సమూలంగా మట్టుపెట్టగల సాహసవంతమైన ఆడపిల్ల తనకు జన్మించాలి. ఆమెను ఎలా అయినా ఆ అమానుష రాజమహలునుంచి బయట పడేయాలి.

అందుకు తను ఏంచేయాలో ఎప్పుడూ యశోదతో చర్చిస్తూవుండేది సుధేష్ణ.

అక్కడ ఎందరో స్త్రీలు సజీవ సమాధి అయిపోతున్నారు. అదే ఆచారం ఆ రాజభవనం నుంచి బయటి ప్రపంచానికి కూడా పాకితే యిహ ఈ భూమ్మీద అడుగడుగునా స్త్రీల సమాధులే వుంటాయి. దాన్ని ఆపాలి. స్త్రీజాతికి న్యాయం చేయాలి. అందుకు తన ప్రాణం అర్పించవలసి వచ్చినా సిద్ధంగా వున్నానంది సుధేష్ణ.

కానీ.... కానీ ఆమె ఎంత సాహసం ప్రదర్శించదలుచుకున్నా ఒంటరి ఆడపిల్ల. అది క్రూరమైన జంతువుల కన్నా క్రూరమైన భూపతులుండే రాజభవనం. అక్కడ ఆమె సాహసం ఫలించదని యశోదకు తెలుసు.

ఆమెకు సుధేష్ణ అంటే ప్రాణం!

సుధేష్ణ లాగే ఆమెకూ ఆడపిల్లలంటే అంతులేని యిష్టం. ఆ రాజభవనంలో జరుగుతున్న మారణహోమంమీద అనంతమైన ద్వేషం.

సుధేష్ణ చెబుతున్నట్టు అదే వంశంలో పుట్టిన ఒక్క ఆడపిల్లనైనా బతికించి ఆమె చేతే ఆ దుర్మార్గపు భూపతులమీద పగ తీర్చుకోవాలి.

అప్పుడు యశోద మస్తిష్కంలో ఒక ఆలోచన మెరుపులా మెరిసింది.

నిజానికి అది ఆలోచన కాదు!

ఒక మహోన్నతమైన త్యాగం!

ఆ త్యాగం.... యశోద చేసిన ఆ త్యాగం కారణంగానే నువ్వు జీవించి వున్నావు తల్లీ.! ఆ త్యాగం తల్చుకుంటే నాకు శ్వాస ఆడటంలేదు. నా గుండె ఆగిపోతానంటుంది.

యశోద స్త్రీ కాదు!

యశోద ఒక దేవత!

కాదు..... కాదు దేవతలు కూడా అంతటి త్యాగం చేయలేరు!!

హఠాత్తుగా చైతన్యవర్మకు ఏర్పు ముంచుకొచ్చింది. ఆయన పసిపిల్లడిలా వెక్కి వెక్కి ఏడ్వసాగాడు.

ఆయన చాలాసేపు అలా కన్నీరు కారుస్తూనే వున్నాడు.

తరువాత కన్నీరు ప్రవహించి, ప్రవహించి ఆ గుండె కాస్త తేలికపడిన తరువాత మళ్ళీ చెప్పనారంభించాడు. (ఇంకావుంది)



త్రివేణి నట్‌పౌడర్‌మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
ఫోర్ట్‌రోడ్, మచిలీపట్నం-521001.
Ph: 3458
P.B.No.59

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు

త్రివేణి నట్‌పౌడర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
మచిలీపట్నం.

వరకట్న దాహానికి మల్లేశ్వరి బలి

బాపట్ల, మే 21: పొదుపుకు దెందిన విజయలక్ష్మి మల్లేశ్వరి అనే మహిళ ఇటీవల అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించింది. మామగారింటి నిప్పులో మరణించిందని పోలీసులకు వివరించారు దోషులని. వట్టిణ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి శవ పంచాయతీ జరిపి.

తనపుత్రతో విజయలక్ష్మి మల్లేశ్వరి

అయితే వరకట్నం కోసం తన కుమార్తెను హత్య చేశారని తమ తుంటి కళ్యాణం రామారావు తరలిస్తున్నారు. ఈ సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

బాపట్ల పట్టణంలో పత్రంగం పుట్టి చేసుకొంటున్న శ్రీ కళ్యాణం రామారావు తన కుమార్తె విజయలక్ష్మి మల్లేశ్వరికి సంవత్సరంన్నర క్రితం బాపట్లకు చెందిన పంతల నేని శ్రీనివాసరావు తరఫి శ్రీనివాసులు ఇచ్చి వివాహం చేశారు. వివాహ సమయంలో కట్నంగా 11వేల రూపాయలు, ఒక గడియారం, ఒక ఉంగరం ఇచ్చారు. మల్లేశ్వరి పట్టణంలోని పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినిగా పని చేస్తున్నది. వారికి నాలుగు మాసాల బిడ్డ కూడా ఉన్నది.

మల్లేశ్వరి భర్త ఉద్యోగం లేకుండా భార్య ఉపాధ్యాయినిగా తెచ్చే జీతంపై జీవించడమేగాక వివాహమైనప్పటి నుంచీ కట్నం చాలలేదని, మరి కొంత కట్నం పుట్టింటి నుంచి తెమ్మని వేధించేవాడని శ్రీ రామారావు తరలించారు.

తన రెండో కుమార్తెకు ఇటీవల ఒకరితో వివాహం నిశ్చయించానని, ఖర్చులకుగాను 30 వేల రూపాయలు ఇవ్వడానికి నిర్ణయం జరిగిందని తెలుపుతూ, తన సంబంధం నిశ్చయమైనప్పటి నుంచీ శ్రీనివాసరావు తన కుమార్తె మల్లేశ్వరిని చిత్రహింసలకు పెట్టడం ఎక్కువచేశాడని అయన తెలియజేశారు.

గత నెల 29వ తేదీ తెల్లవారు జామున శ్రీనివాసరావు సోదరుడు ప్రసాద్ తన ఇంటికి వచ్చి మల్లేశ్వరి ఉరి వేసుకొని చనిపోయిందని చెప్పాడని, తాను వెంటనే వెళ్లి చూడగా తన కుమార్తె శవం పడకగదిలో మంచం ప్రక్కన పడి ఉన్నదని శ్రీ రామారావు తెలిపారు. తాను తన కుమార్తె మరణం చూసి దిగ్భ్రాంతి చెంది తన కుమార్తె అనుమానాస్పద స్థితిలో మరణించిందని పోలీసులకు వివరించాడు దోషులని. వట్టిణ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి శవ పంచాయతీ జరిపి.

అయితే పరకట్నం కోసం తన కుమార్తెను హత్య చేశారని తమ తుంటి కళ్యాణం రామారావు తరలిస్తున్నారు. ఈ సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

బాపట్ల పట్టణంలో పత్రంగం పుట్టి చేసుకొంటున్న శ్రీ కళ్యాణం రామారావు తన కుమార్తె విజయలక్ష్మి మల్లేశ్వరికి సంవత్సరంన్నర క్రితం బాపట్లకు చెందిన పంతల నేని శ్రీనివాసరావు తరఫి శ్రీనివాసులు ఇచ్చి వివాహం చేశారు. వివాహ సమయంలో కట్నంగా 11వేల రూపాయలు, ఒక గడియారం, ఒక ఉంగరం ఇచ్చారు. మల్లేశ్వరి పట్టణంలోని పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినిగా పని చేస్తున్నది. వారికి నాలుగు మాసాల బిడ్డ కూడా ఉన్నది.

మల్లేశ్వరి భర్త ఉద్యోగం లేకుండా భార్య ఉపాధ్యాయినిగా తెచ్చే జీతంపై జీవించడమేగాక వివాహమైనప్పటి నుంచీ కట్నం చాలలేదని, మరి కొంత కట్నం పుట్టింటి నుంచి తెమ్మని వేధించేవాడని శ్రీ రామారావు తరలించారు.

తన రెండో కుమార్తెకు ఇటీవల ఒకరితో వివాహం నిశ్చయించానని, ఖర్చులకుగాను 30 వేల రూపాయలు ఇవ్వడానికి నిర్ణయం జరిగిందని తెలుపుతూ, తన సంబంధం నిశ్చయమైనప్పటి నుంచీ శ్రీనివాసరావు తన కుమార్తె మల్లేశ్వరిని చిత్రహింసలకు పెట్టడం ఎక్కువచేశాడని అయన తెలియజేశారు.

గత నెల 29వ తేదీ తెల్లవారు జామున శ్రీనివాసరావు సోదరుడు ప్రసాద్ తన ఇంటికి వచ్చి మల్లేశ్వరి ఉరి వేసుకొని చనిపోయిందని చెప్పాడని, తాను వెంటనే వెళ్లి చూడగా తన కుమార్తె శవం పడకగదిలో మంచం ప్రక్కన పడి ఉన్నదని శ్రీ రామారావు తెలిపారు. తాను తన కుమార్తె మరణం చూసి దిగ్భ్రాంతి చెంది తన కుమార్తె అనుమానాస్పద మృతి చేశారని ప్రభుత్వ ఆస్పత్రికి పరిశీలనకు పంపారని తెలిపారు. పంచాయతీ జరిపేటప్పుడు కూడా తాను కట్నం కోసం చేసిన వాత్సల్యం తెలిపానని అన్నారు. ఉరి వేసుకోవడంగా చూపబడిన త్రాడు 17 అడుగుల పొడవు ఉన్నదని, కాని ఇంటి కప్పు నేల నుంచి 9 అడుగులు మాత్రమే ఉన్నదని, అందువలన ఆ త్రాడుతో ఉరి వేసుకొనే అవకాశం లేదని, ఉరి వేసుకొని మరణించిన మల్లేశ్వరి మంటపై ఏ విధమైన గుర్తులు లేవని శ్రీ రామారావు తెలిపారు. ఇదుగుపొరుగు వారు తనతో మల్లేశ్వరి మరణించిన రోజున భర్త శ్రీనివాసరావు ఆమెను కొట్టడం, ఆమె కేకలు వేయడం తాము విన్నామని చెప్పారని, అందువలన తన కూతురుని అల్లుడు కొట్టి చంపి తరువాత ఉరి వేసుకున్నట్టుగా చిత్రీకరించాడని కూడా శ్రీ రామారావు తెలిపారు.

అయితే పోలీసులు 174 సి.ఆర్.పి.సి. క్రింద కేసు రిజిస్టరు చేసి [అనుమానాస్పద పరిస్థితులలో చనిపోయినట్లు] తన అల్లుడిని పోలీసు స్టేషనుకు పిలిచి విచారించగా గాని, శవ పంచాయతీ సమయంలో ఫోటోలు తీయడం గాని జరుపలేదని అన్నారు. దాని వలన స్థానిక పోలీసులపైన తన అల్లుడు రాజకీయంగా గాని, మరే విధంగానయిన పలుకుబడి తెచ్చి కేసు మాఫీ చేయడానికి ప్రయత్నిస్తున్నాడని, స్థానికంగా ఉన్న పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గాని, డి.ఎస్.పి.కాని నిజాన్ని బయటకుతీసుకొని రావడంలో శ్రద్ధ చూపడం లేదని మల్లేశ్వరి తండ్రి శ్రీ రామారావు ముఖ్యమంత్రికి, హోం శాఖ మంత్రికి, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుకు పంపిన విజ్ఞాపనలో తెలియజేస్తూ పై అధికారులు విచారణ జరిపి నిందితుని శిక్షించాలని కోరారు.

విశ్వదర్శనం

మంచుయాత్రికుల విజయం

ప్రపంచంలో మంచుఖండాల పర్యటన సాగిస్తున్న బృందం ఉత్తరధ్రువం చేరుకోవడంలో విజయం సాధించింది. ఉత్తర, దక్షిణ ధ్రువ మంచుఖండాల నధిరోహించిన మొదటిఘనత బ్రిటన్ రాబర్ట్‌స్వాన్ నాయకత్వంలో నడుస్తున్న ఈ బృందానిదే. అమెరికా, బ్రిటన్, సోవియట్ యూనియన్, కెనడా, ఆస్ట్రేలియా, పశ్చిమ జర్మనీ దేశాలనుంచి ప్రతినిధులున్న ఈ బృందం ఇప్పటి వరకూ 960 కిలోమీటర్లను రెండు నెలల్లో కాలినడకన ప్రయాణించింది.

తమ ప్రయాణపు అనుభూతులను మాటల్లో చెప్పడం సాధ్యంకాదని బట్టావా రేడియోలో మాట్లాడుతూ రాబర్ట్‌స్వాన్ అన్నారు. ఈ ప్రయాణంలో మొదటిసారిగా అమెరికా, జపాన్, జర్మనీలకు చెందిన ప్రతినిధులున్నారు. న్యూయార్క్ నుంచి వచ్చిన ఇరవై రెండేళ్ళ డ్రిల్ రాబర్ట్సు అందరిలోకీ చిన్నవాడు.

మార్చి 20న బయలుదేరిన ఈ బృందం మే 14న ఇంతవరకూ ఎవరూ చేరని ఆర్కిటిక్ ఖండపు మంచు పర్వతాలను అధిరోహించింది. గ్రీన్‌విచ్ కాలమానం ప్రకారం ఉత్తరధ్రువాన్ని ఈ బృందం ఉదయం గం. 8.38 ని.లకు చేరింది. అక్కడ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేక బృందం ఇబ్బందులు పడింది.

నర్మద ఆందోళనకారులకు ప్రపంచబ్యాంకు అభయం

ప్రపంచబ్యాంక్ ఆర్థిక సహాయంతో భారతదేశంలో నర్మదా నదిపై నిర్మిస్తున్న 'డామ్' వల్ల ఎటువంటి ఆందోళనా చెందనవసరంలేదని బ్యాంక్ హామీ యిచ్చింది. మధ్యప్ర దేశ్, గుజరాత్, మహారాష్ట్రలను కలుపుతూ నిర్మించే ఈ డామ్ వల్ల నిర్వాసితులైన ప్రజలకు పునరావాసం కల్పిస్తామని ప్రపంచబ్యాంక్ అభయమిచ్చింది.

నర్మదా డామ్ నిర్మాణంవల్ల నదీ తీరాలలో శతాబ్దాలుగా స్థిరజీవనాన్ని ఏర్పరచుకున్న గిరిజనులు, యితర ప్రజానీకం ఆ స్థలాలను ఖాళీచేయవలసి వచ్చింది. అంతేకాకుండా ఈ డామ్ నిర్మాణంవల్ల అక్కడి ప్రకృతి పరిసరాలు దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. ఈ డామ్ వల్ల ప్రమాదాలు ఏర్పడనున్నందున, దీని నిర్మాణం నిలుపు చేయాలని చాలా కాలంగా పర్యావరణ అధ్యయనవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలను సమీకరించి భారతదేశంలోనూ, అమెరికాలోనూ ఆందోళన జరుపుతున్నాయి. ఈ ఆందోళనలకు అర్థంలేదని, నిర్వాసితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పిస్తామని ప్రపంచబ్యాంక్ హామీ నిచ్చింది. అయితే పరిసరాల పరిరక్షణ విషయాన్ని బ్యాంక్ ప్రస్తావించలేదు. డామ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, నిర్వాసితుల పునరావాస ఏర్పాట్ల సమాచారం అందిన తరువాతే తాము సహాయం చేస్తామని ప్రపంచబ్యాంక్ వివరించింది.

ఏనుగుల రక్షణపథకం సిద్ధం

ఆఫ్రికాలో ప్రస్తుతం ఉనికిలోవున్న ఏనుగులను రక్షించడానికి ఒక అంతర్జాతీయ వ్యూహం అనుసరించనున్నారు. నాలుగేళ్ళు అమలుచేసే ఆఫ్రికా ఏనుగుల రక్షణ ప్లాన్ ఆఫ్రికా దేశాల, యూరప్ ఆర్థిక సంస్థల, ప్రకృతి పరిరక్షణ అంతర్జాతీయసంస్థ, ప్రపంచ అటవీ నిధుల సహకారంతో పనిచేస్తుంది. ఈ ప్లాన్ కోసం వెచ్చించే 18 మిలియన్ డాలర్లను ఏనుగులు ఎక్కువగా వుండే 40 ప్రాంతాలలో వినియోగిస్తారు. అందులో బాగంగా ఈ ఏడాది 6 లక్షల 50 వేల డాలర్లు వెచ్చిస్తారు. ఏనుగుల దంతాలను అక్రమంగా తరలించడాన్ని నిరోధించడానికి, ఏనుగుల జీవన పరిస్థితులకు అనుకూల వాతావరణాన్ని ఏర్పరచి ఏనుగుల ఉనికిని కాపాడడానికి ఈ ప్లాన్ కృషి చేస్తుంది. ప్లాన్ అమలుచేసే 40 కేంద్రాలను ఇంకా గుర్తించనప్పటికీ, ఈ ప్లాన్‌ద్వారా రక్షణ పొందే ఏనుగులు సుమారు 3 లక్షల 50 వేల వరకూ వుండవచ్చు.

భారత పరిశ్రమలకు ప్రపంచ బ్యాంక్ అప్పు

ఎగుమతి ప్రాధాన్య భారత పరిశ్రమలు ప్రపంచ మార్కెటు అభివృద్ధి చేసుకోవడానికి ప్రపంచ బ్యాంక్ భారీగా రుణ సహాయం చేస్తున్నది. 295 మిలియన్, 730 మిలియన్ డాలర్ల విలువ చేసే ఈ రుణ సహాయంవల్ల భారత పరిశ్రమలు సరుకుల ఉత్పత్తి, అమ్మకాలను పెంచుకోగలుగుతాయి. ఈ పథకంలో భారత దేశానికి చెందిన ఇండస్ట్రియల్ క్రెడిట్, ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, భారత ఎగుమతి, దిగుమతుల బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్‌లు భాగస్వాములుగా వుంటాయి.

ఎగుమతి విధానంపై భారతదేశం ఉదారంగా వ్యవహరించటంతో గత నాలుగేళ్లకంటే 9 శాతం ఉత్పత్తులు పెరిగాయని, ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

'నీ పత్రిక నువ్వే తిను'

పనమోన్ అనే పత్రిక విలేఖరి లూయిస్ రైస్‌ను ఫిలిప్పైన్స్‌కు చెందిన ఒక సైనికాధికారి తుపాకి మెడపై పెట్టి ఆ విలేఖరి పనిచేస్తున్న పత్రికను తినమని బెదిరించాడు. లెఫ్టినెంట్ కర్నల్ నార్బెర్టో మనోగ్ గురించిన ఒక వార్త ప్రచురించిన కారణంగా ఈ దుశ్చర్యకు ఆ లెఫ్టినెంట్ కర్నల్ తలపడ్డాడు.

ఈ సంఘటనపై ఫిలిప్పైన్స్‌లో కలవరం చెలరేగటంతో లెఫ్టినెంట్ కర్నల్‌ను తాత్కాలికంగా పదవి నుంచి తప్పించి విచారణ జరుపుతున్నారు. ఈ సంఘటనపై విచారణ జరపమని ఫిలిప్పైన్స్ అధ్యక్షురాలు కొరజాన్ అక్వినో కూడా ఆదేశించారు.

విప్లవ భారతం



డాక్టర్లపై 'ఎస్మా' ప్రయోగం?

మే 16 నుంచి సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్లు సమ్మె విరమించని పక్షంలో ప్రభుత్వం అత్యవసర సర్వీసుల చట్టాన్ని (ఎస్మా) ప్రయోగించ దలిచినట్లు తెలుస్తున్నది. కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి, మంత్రిత్వశాఖ అధికారులతో జూనియర్ డాక్టర్లు గురువారం సాయంత్రం దాకా జరిపిన చర్చలు విఫలమవడంతో ఎస్మాను ప్రయోగించ దలిచినట్లు ప్రభుత్వం వెదిరించింది. సమ్మెను విరమించి చర్చలకు రమ్మని ఆరోగ్య శాఖామంత్రి రాదుసిబాస్ మీర్దా చేసిన విజ్ఞప్తిని జూనియర్ డాక్టర్లు తిరస్కరించారు. సమ్మెను విరమించి విధులకు హాజరు కాకపోతే ఎస్మాను ప్రయోగించగలమని ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. శ్రీనివాసన్ ప్రకటించారు.

మూడేళ్ళక్రితం ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందంలోని అంశాలు అమలు జరపాలని జూనియర్ డాక్టర్లు కోరుతున్నారు. ప్రాక్టీస్‌లేని సమయపు అలవెన్స్, కంటింజెన్సీ అలవెన్సు విషయంలో 'డి' అంశం సవరించడానికి ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేస్తున్నది. ఈ సవరణ వల్ల జూనియర్ రెసిడెంట్లకు 600 రూపాయల నుంచి 900 రూపాయల వరకు ఆదాయం పెరుగుతుంది. సీనియర్ రెసిడెంట్లకు, స్పెషలిస్టులకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ అనంతరం మూడేళ్ళ అనుభవం వుండాలని ప్రభుత్వం నిర్దేశిస్తున్నది.

సమ్మె కొనసాగించ దలుచుకున్న డాక్టర్లు ప్రధానమంత్రి నివాసం వద్దకు స్కూటర్‌ర్యాలీ నిర్వహించి విజ్ఞాపనపత్రం సమర్పించాలని నిర్ణయించుకున్నారు.

ప్రభుత్వ జూనియర్ డాక్టర్ల సమ్మెవల్ల ఢిల్లీలోని ప్రయివేట్ వైద్యశాలలు అప్రమత్తమై రోగుల రద్దీ తట్టుకోవడం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. సెంట్‌స్టీఫెన్స్ హాస్పటల్‌లో కనీసం 20 పడకలు అదనంగా ఏర్పాటు చేసారు. మామూలుకంటే 25 శాతం రోగులు ఆ హాస్పటల్‌కు ఎక్కువగా వస్తున్నారు. జూనియర్ డాక్టర్లసమ్మె కొనసాగేట్లయితే రోగులరద్దీ మరింత పెరిగే అవకాశముంది. ఈ పరిస్థితే మిగిలిన హాస్పటల్స్‌లో కూడా వున్నది.

సంక్షోభంలో ఎరువులకంపెనీలు

ఫాస్ఫరిక్ ఆమ్లం సరఫరా లేకపోవడంతో, డై అమ్మోనియం ఫాస్ఫేట్ లేక దేశంలోని ఎరువుల కంపెనీలు సంక్షోభంలో పడ్డాయి. ఈ ఏడాదిలో ఇప్పటికే ఎదకొండు ఎరువుల కంపెనీలు మూతపడ్డాయి. ముడి సరుకు దిగుమతి చేసుకోవడంపై ఎరువుల మంత్రిత్వశాఖ ధర నిర్ణయించక పోవడంతో జనవరి నుంచి ముడిసరుకు కొరత ఏర్పడింది. ఫాస్ఫరిక్ ఆమ్లం దిగుమతి కంటే డై అమ్మోనియం ఫాస్ఫేట్‌ను దిగుమతి చేసుకోవడం తక్కువ ఖర్చుతో కూడుకున్న పని.

అయితే పరిశ్రమలు ప్రధానంగా ముడిసరుకు కొరతవల్లకాక, ఆర్థికంగా నష్టాలవల్లనే మూసివేసేసినట్లు మంత్రిత్వశాఖ భావిస్తున్నది. ముడిసరుకు దిగుమతి విషయంలో కాకినాడలోని ఉమ్మడి రంగంలోవున్న గోదావరి ఫెర్టిలైజర్స్, ప్రదీప్ ఫాస్ఫేట్స్‌లిమిటెడ్‌లు ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీతో సంభాషణలు జరిపాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు కూడా రాజీవ్‌గాంధీకి ఒక లేఖ రాసారు. ప్రపంచ వివణి వీధిలో ఫాస్ఫరిక్ ఆమ్లాన్ని ఎగుమతి చేసే ప్రధాన కంపెనీలు మొరొకాన్ కంపెనీ, ఫాస్కెమ్‌లతో గత ఏడాది డిసెంబర్‌లో ఎరువుల మంత్రిత్వశాఖ చర్చలు జరిపింది. దిగుమతి ధరలను నిర్ణయించే అధికారం ఈ మంత్రిత్వ శాఖకే వుంటుంది.

బీహార్ రైతుకూలీఉద్యమంపై దౌర్జన్యాలు!

కనీస పాక్కుల కొసం పోరాడుతున్న రైతులను, కార్యకర్తలను బీహార్, పోలీసులు చిత్రహింసలు పెట్టి చంపడాన్ని కలకత్తాలో జరిగిన ఒక సమావేశం తీవ్రంగా ఖండించింది. బీహార్ రైతు ఉద్యమంపై ప్రభుత్వ నిర్బంధకాండను ఈ సమావేశం ఒక తీర్మానం ద్వారా నిరసిస్తూ తక్షణం' అక్కడి నుంచి పారామిలటరీ దళాలను వెనక్కు పిలిపించాలని కోరింది.

మిగులు భూములను, అక్రమ ఆక్రమణలో వున్న భూములను పేదలకు పంచిపెట్టాలని భూమిలేని నిరుపేదలపై భూ స్వాముల దౌర్జన్యాలు నశించాలని, కనీస వేతనాల చట్టం అమలు చేయాలని, గిరిజనుల సాంప్రదాయక పాక్కులను కాపాడాలని కోరుతూ బీహార్‌లో రైతాంగం పోరాడుతున్నది. శాంతియుతంగా సాగుతున్న ఈ ఉద్యమాన్ని అణచివెయడానికి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. రైతులను సమీకరిస్తున్న మజ్దూర్ సంగ్రామ సమితి, మావోయిస్ట్ కమ్యూనిస్ట్ కేంద్రంలను బీహార్ ప్రభుత్వం నిషేధించింది. రైతుల ఇళ్ళను, గ్రామాలను పోలీసులు తరచూ చుట్టుముట్టి ప్రశ్నలతో వేధిస్తున్నారు. వందలాది పేదరైతులను పోలీసులు అరెస్ట్ చేయడమేకాక, 'రక్షక్ ఆపరేషన్' పథకం అమల్లోకి వచ్చిన ఆరునెలలలోనే 17 మంది ఉద్యమ కార్యకర్తలను పోలీసులు "ఎన్‌కౌంటర్"లలో కాల్చిచంపారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే సుమారు 1000 మంది కార్యకర్తలు జైళ్ళలో, అమానుష హింస అనుభవిస్తున్నారు. పడారియా, ఘటియార్, బిరాజ్‌పూర్, కొల్హాన్, లోహార్‌దగ్గ గ్రామాలలో పోలీసుల అరాచకాలు సామూహిక మానభంగాల దాకా పెరిగాయి. బిరాజ్‌పూర్, దౌలత్‌పూర్‌లలో తప్పుడు కేసులు బనాయించి ప్రజలను నిర్బంధించడం నిత్యకృత్యమైంది.

గత ఏడాది ఆగస్ట్ నెలలో కేంద్ర హోం మంత్రి బూటాసింగ్ జహానాబాద్‌లో పర్యటించి వెళ్ళిన తర్వాత పాట్నా, జహానాబాద్, గయ, ఔరంగాబాద్, పాలమూలలో 20 బెటాలియన్ల పారామిలటరీ దళాలు దిగాయి. ఇవికాక గుజరాత్ సాయుధ పోలీసులు, బీహార్ మిలటరీ పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీసులు, సరిహద్దు భద్రతాదళాలు బీహార్‌లో మోహరించి వున్నాయి.

శాంతియుతంగా సాగుతున్న ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రభుత్వం ప్రయోగిస్తున్న ఈ నిర్బంధానికి మేధావులు కూడా గురయ్యారు. సాంస్కృతిక రంగ కార్యకర్తలు సమర్‌జిత్‌సింగ్ పోహి, బీరేంద్ర విద్రోహి, మధుసింగ్‌లు, శంభు చౌరాసియా అనే జర్నలిస్టూ పోలీసుల నిర్బంధానికి, చిత్రహింసలకూ గురయ్యారు. కేవలం నెలరోజుల వ్యవధిలో 20 మంది కార్యకర్తల

ఒకులేయవి యొనరించిన శతవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

కాంగ్రెస్ 'క్రమశిక్షణ'

మునుగులో గుడ్డులాట వారికి గిట్టదు. వీధినపడి వీరంగం వేస్తేగాని మనసు తృప్తి చెందదు. అవతలివారిని సర్వ నాశనం చేయగలశక్తి ఉండి కూడా తమ నెత్తిమీద తాము చేతులు పెట్టుకోవడంలో సిద్ధహస్తులైన భస్మాసురులు వారు.

రెండు రోజులపాటు హైదరాబాద్‌లో జరిగిన పి.సి.సి. విస్తృత స్థాయి సమావేశాన్ని పరిశీలించిన వారికెవరికైనా పైన పేర్కొన్న అభిప్రాయం కలగక మానదు.

రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి ఇంతకు ముందు ఎన్నటికంటే నేడు ఎంతో అనుకూలంగా ఉన్నది. కోతకొచ్చిన వంటచేనులాంటి ఈ పరిస్థితిని వినియోగించుకొని ప్రజల గుండెల్లో తిరిగి గూడు కట్టుకోవాలనే వివేకం కూడా కాంగ్రెస్ పార్టీకి లేదని మొన్నటి సమావేశాల తొలి రోజున జరిగిన సంఘటనలు రుజువు చేస్తున్నాయి.

ఆరు మాసాల క్రితం నియమించిన శ్రీ నేదురుమిల్లి జనార్ధనరెడ్డిని తొలగించి, డాక్టర్ మర్రి చెన్నారెడ్డికి రాష్ట్ర పార్టీ నాయకత్వాన్ని అప్పగించిన దరిమిలా ఆయన నేతృత్వంలో అందరూ కలిసి పని చేసి పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చే బృహత్తర కృషికి అంకితం కావాలని తీర్మానించుకోవడానికి ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో హైదరాబాద్‌లో స్థానికంగా పలుకుబడి కలిగిన ఒక బలమైన వర్గం నానా బీభత్సాన్ని సృష్టించడం డాక్టర్ చెన్నారెడ్డికి ఆదిలోనే హంసపాదువంటి ఒక చేదు అనుభవం అని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు.

డాక్టర్ చెన్నారెడ్డికి ఇటువంటి అనుభవాలు కొత్త కాదు. కార్యకర్తలలోని కండ బలాన్ని ఉపయోగించి ప్రత్యర్థులకు వణుకు పుట్టించే విద్యలో ఆయన కూడా ఆరితేరిన వారే. అయితే ఆయన ఇప్పుడున్న స్థితి వేరు. అందరినీ కూడగట్టుకొని పార్టీలోని వారందరి శక్తియుక్తులతో ఒక మహాబలుడైన ప్రత్యర్థిని రాజకీయంగా మట్టిగరిపించే బాధ్యతను ఆయన పైన వేసుకొన్నారు. అందుచేత పార్టీ లోపలి పరిస్థితులను చక్కదిద్దడంలో, వివిధ ముఠాల వారిని సంతృప్తి పరచడంలో ఆచి తూచి అడుగు వేయవలసిన బాధ్యత ఆయనపై ఉంది. మొన్న శ్రీయుతులు జలగం వెంగళరావు, డాక్టర్ చెన్నారెడ్డి, కె. ఎన్. సింగ్, హెచ్. కె. ఎల్. భగత్ వంటి ఉద్దండులైన పార్టీ నాయకులు వేదిక మీద ఆసీనులై ఉండగానే సభలో చెప్పులు, రాళ్లు, పూలకుండీలు విసిరి తమ ప్రతాపం చూపిన వ్యక్తులు పార్టీ క్రమశిక్షణను బొత్తిగా పాటించలేదని వేరే చెప్పనక్కరలేదు. ఇంతకు మించిన క్రమశిక్షణారాహిత్యం ఇంకొకటి ఉంటుందని కూడా అనుకోజాలము. ఇంతటి క్రమశిక్షణారహితమైన స్థితిలో ఈ పార్టీ ప్రజల మధ్యకు మళ్లీ ఎలా వస్తుంది? ప్రజల ఆదరాభిమానాలను తిరిగి ఎలా చూరగొంటుంది? ఇటువంటి పార్టీకి తిరిగి అధికారం ఇచ్చి మనం ఏమి లాభపడతాము? అనే ప్రశ్నలు తల ఎత్తక మానవు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి ఒకే ఒక మార్గం క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం. రాష్ట్ర పార్టీకి సంపూర్ణమైన స్వయం నిర్ణయాధికారం ఇస్తామని, అన్ని విషయాలు, హైదరాబాద్‌లోనే నిర్ణయం అవుతాయని, ఢిల్లీ నుంచి నిర్ణయాలను రుద్దే ప్రసక్తి ఉండబోదని శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ అన్నారు. నిజంగానే ఇది నిజం అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బాగుపడడానికి అదే నాంది అవుతుంది.

వ్యక్తుల వట్ల మొగమాటాలతో, ఒత్తిడులకు లొంగి నిర్ణయాలు తీసుకోవడం వ్యక్తుల మంచి చెడ్డలను దృష్టిలో పెట్టుకోకుండా వారికున్న భుజబలాన్ని పరిగణించి అందలమెక్కించడం, దౌర్జన్య వాదులను నెత్తికెక్కించుకోవడం వంటి పద్ధతుల వల్లనే కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ నశించి మొన్న జరిగినటువంటి సంఘటనలు తరచు జరుగుతున్నాయి.

డాక్టర్ చెన్నారెడ్డి చేతి దండానికి ఇప్పుడు రెండు కర్తవ్యాలున్నాయి. ఒకటి ప్రత్యర్థి శక్తిని ఢీకొనడం, రెండు పార్టీలో క్రమశిక్షణను పాదుకొల్పడం ఈ రెండు పనులను ఆయన ఏక కాలంలో నిర్వర్తించవలసి ఉంది.

అధికారంలో ఉన్నప్పుడు అందులో వాటా కోసం కీచులాడుకోవడం కొంత అర్థం చేసుకోదగినది. అధికారంలో లేనిచోట కూడా అదే స్థాయిలో పార్టీలోని వివిధ ముఠాల మధ్య కీచులాటలు తల ఎత్తడం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకతను చాటుతున్నది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోయి, తెలుగు ప్రజల ఆగ్రహానికి గురి అయి ఆరేళ్లు దాటింది. ఇన్నాళ్లపాటు ఊరూ పేరూ లేనివారిగా బతికిన తర్వాతనైనా వారిలో పౌరుషం పెల్లుబికి ఎలాగైనా ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలనే పట్టుదల కలగకపోవడం శోచనీయం.

పార్టీ నాయకత్వం తీసుకొనే కొన్ని నిర్ణయాలు పార్టీలోని ఒక వర్గానికి నచ్చకపోవచ్చు. అంత మాత్రాన తమ అసంతృప్తిని రాళ్ల భాషలో, చెప్పుల భాషలో చెప్పి తమను తాము దిగజార్చుకోవడమేనా? అదేనా సిద్ధాంత ప్రాతిపదిక గలిగిన ఏకైక జాతీయ పార్టీ క్రమశిక్షణ!

ప్రజాసంక్షేమమే మా లక్ష్యం

- వెంకయ్యనాయుడు

2

(గత సంచిక తరువాయి)

ప్రశ్న : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు మీ పార్టీకి ఉన్న సంబంధం ఎలాంటిది ?

జవాబు : ఆర్.యస్.యస్. భారతీయ సంస్కృతిని, ధర్మాన్ని రక్షించి దేశ సమైక్యతకు కృషి చేస్తున్న సంస్థ. బి.జె.పి.లో ఉన్న అనేక మంది నాయకులకు ఆర్.యస్.యస్.తో సత్‌సంబంధాలు వున్నాయి. జాతీయ భావం అనే ప్రధాన సమస్యపై ఇరువురి అభిప్రాయాలు మౌలికంగా ఒక్కటే.

ప్రశ్న : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి వర్గం ఇటీవల నాగపూర్‌లో జరిగిన "కార్యకారి" మండల సమావేశాల్లో తమ సంఘ్ విధానాలకు ఏ రాజకీయపార్టీ మద్దతు ఇస్తే వారి వైపు పనిచేయడానికి నిర్ణయం తీసుకున్నారు కదా, వారి విధానాలకు మీ పార్టీ మద్దతు ఇస్తారా ?

జవాబు : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ బి.జె.పి. అనుబంధ సంస్థకాదు-కానీ సహజంగా ఇరువురు జాతీయ వాదులు కాబట్టి వారి సానుభూతి బి.జె.పి. వైపే వుంటుంది.

ప్రశ్న : "రామజన్మ భూమి" వివాదం ఏ దశలో వుంది ?

జవాబు : రాముడు జన్మించిన భూమిపై వివాదం ఏర్పడటంకన్నా దౌర్భాగ్యం మరొకటిలేదు. ప్రభుత్వం చేస్తున్న జాప్యమే ఆ సమస్య అపరిష్కృతంగా మిగిలివుండటానికి కారణం. ఏ విధంగా చూసినా "రామజన్మభూమి" హిందువులకు వదిలివేయడం మంచిది. హిందువుల మనోభావాల్ని దృష్టిలో ఉంచుకొని ముస్లింసోదరులు సహృద్భావంతో వ్యవహరించి మరొకచోట మశీదు నిర్మించుకోవాలి.

ప్రశ్న : బి.జె.పి.లో తలపండిన నాయకులుండగా ఈదఫా మీకే రాష్ట్ర అధ్యక్షపదవి అధిష్టానవర్గం కట్టబెట్టడానికి కారణం మీ ప్రతిభా ? లేక మీకు రాష్ట్రంలో వున్న గ్లామరా?

జవాబు : బి.జె.పి.లో పదవులు కట్టబెట్టరు. అధిష్టానవర్గం జోక్యం అసలే వుండదు. ఎన్నికల్లో పార్టీ సభ్యులు తమ ఇష్టంవచ్చిన వారిని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకుంటారు. ఈ పర్యాయం నన్ను ఎన్నుకున్నారు. నేను జండాలు పాతాను. అలాగే గోడలపై మా ఆశయాల్ని వ్రాశాను. ఒక సాధారణ వ్యక్తికి పైతం మా పార్టీలో పదవులు లభించగలవనడానికి ఇది నిదర్శనం. కష్టించి పార్టీ కోసం పాటుపడే ప్రతి కార్యకర్తకూ మా పార్టీలో ప్రాధాన్యత వుంటుంది.

ప్రశ్న : పాత జనసంఘ్‌లోను, ఇప్పటి బి.జె.పి. లోను కార్యకర్తల క్రమశిక్షణా వునాది గట్టిగా వుందని అందరికీ తెలుసు. అయితే ప్రజావునాది (మాస్‌బేస్) ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో బాగా లోపించి వుండటంపై మీరు దాని నిర్మాణానికి ఎలాంటి చర్యలు అవలంభించబోతున్నారు ?

జవాబు : దేశభక్తి, జాతీయ సమస్యల పోరాటానికి జనసంఘ్ పెట్టింది పేరు. బి.జె.పి. ప్రజావునాది మరింత గట్టి చెయ్యాల్సిన అవసరాన్ని గుర్తించే రైతాంగ ఉద్యమాలు, హరిజన గిరిజన వర్గాల్లోనికి వెళ్లి వారి సమస్యల్ని పరిష్కరించేందుకు దళిత, గిరిజన మోర్చాలు, చేతి వృత్తులవారి సమస్యలపై ప్రత్యేక ఉద్యమాలు, ప్రజల దైనందిన సమస్యలపై నిరంతర పోరాటం, వీటివల్ల పార్టీ నాయకత్వం ఇటీవల దృష్టినిఎక్కువగా కేంద్రీకరిస్తోంది. అలా చూసినప్పుడు జనసంఘ్ కన్నా బి.జె.పి. ప్రజాబాహుళ్యంలోకి త్వరగా చొచ్చుకుపోతుందని చెప్పొచ్చు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, నిరుద్యోగ యువకుల సమస్యలు వీటిపై నిర్దిష్టమైన కార్యక్రమాలు రూపొందించి ఆయా వర్గాలకు పార్టీని మరింత సన్నిహితం చేసే కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. నేను కూడా గ్రామీణ సమస్యలకే అధిక ప్రాధాన్యత ఇచ్చి ఆ సమస్యలపైనే సభల్లో ఉపన్యసించడం, ఉద్యమాలు నిర్వహించడం చేస్తున్నాను. గతంలో పట్టణాలకే పరిమితమైందన్న బి.జె.పి. శంనాడు గ్రామీణ ప్రాంతాల్లో బాగావిస్తరించి, "గ్రామీణ ప్రజావాణిగా" రూపుదిద్దుకొంది. ఈ నెల 31 వ తేదీన 10 లక్షల మంది రైతులతో "కిసాన్ ర్యాలీ" ఢిల్లీలో బి.జె.పి. నిర్వహిస్తుంది.

ప్రశ్న : రాష్ట్రంలో బి.జె.పి. తృతీయశక్తిగా రూపొందేందుకు మీరు ఎంతమేరకు కృషి చేస్తున్నారు ? అందుకు అడ్డంకులున్నాయా ? లేక తెలుగుదేశంతోనే కొనసాగుతారా ?

జవాబు : ప్రస్తుత పరిస్థితిలో మూడవ ప్రత్యామ్నాయ శక్తి వైపు ప్రజలు మొగ్గు చూపడంలేదు. ప్రజాసమస్యలపై ప్రభుత్వం తప్పుగా వ్యవహరిస్తే ఎదుర్కొనడం, అవసరంవస్తే ఉద్యమించడం, కాంగ్రెస్‌ను ఎదుర్కొనడం కోసం తెలుగుదేశంతో కలిసి పనిచేయడం బి.జె.పి. ప్రస్తుత విధానం. అయితే వివిధ విషయాలపై బి.జె.పి.కి. తనకంటూ ఒక ప్రత్యేక వైఖరి, అవగాహన వున్నాయి. వాటిని మేము స్పష్టంచేస్తూనే మా ఉనికిని, అస్తిత్వాన్ని కాపాడుకుంటూ ప్రజలకు చేరువకావడానికి ప్రయత్నిస్తున్నాము. తెలుగుదేశం పార్టీ తప్పు చేసినా అందుకే నిర్భయంగా విమర్శించగలుగుతున్నాము. "రాజకీయ ప్రయోజనం కన్నా ప్రజాసంక్షేమం మిన్న" అన్న నినాదం మాకు మార్గదర్శి. దాని ఆధారంపైబూనే మా వైఖరి ఆధారపడి వుంటుంది.

ప్రశ్న : ట్రేడ్‌యూనియన్ సమస్యలపై జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానానికి చేరుకున్న భారతీయ మజ్దూరు సంఘ్ ఆంధ్రరాష్ట్రంలో నామమాత్రమేనని అనడంపై మీ వ్యాఖ్య?

జవాబు : తీవ్రవాదం యువతరాన్ని ఆకర్షిస్తున్నమాట నిజమే. కానీ తీవ్రవాదంలోని బలహీనతల్ని యువత గుర్తిస్తుంది. రాజకీయపార్టీలు బాధ్యతగా, సిద్ధాంత బద్ధంగా వ్యవహరిస్తే యువతరాన్ని తీవ్రవాదం వైపునుంచి మళ్ళించవచ్చు. తీవ్రవాదం సరైన పంథా కాదని యువత తెలుసుకుంటుంది.

ప్రశ్న : శ్రీ సుబ్రమణ్యస్వామి నెటిజెటు రాజకీయ నాయకులపై చేస్తున్న అవినీతి ఆరోపణలను వాస్తవమేనని మీరు భావిస్తున్నారా ?

జవాబు : శ్రీ సుబ్రమణ్యస్వామి తెలివిమీరిన బాధ్యతారహిత, సంచలనాత్మక, వ్యక్తిగత ఆకాంక్షపరుడైన రాజకీయ వాది. అందువల్ల ఆయన మాటలు దేశ ప్రజలు పెద్దగా విశ్వసించడంలేదు. శ్రీ స్వామి చేస్తున్న పని మంచిది కాదని నా అభిప్రాయం.

ప్రశ్న : పత్రికా రంగంపై అధికారంలో వున్నవారితో సహా వివిధ వర్గాల వారు జరుపుతున్న దాడులపై మీ సమాధానం ?

జవాబు : ఇది చాలా ప్రధాన సమస్య. పత్రికలు వాస్తవాలను వెలుగులోకి తేవడంతో తాము చీకట్లో చేస్తున్న పనులు ప్రజల ముందు బహిర్గతం అవుతున్నాయన్న బాధతో అనేకమంది దౌర్జన్యాలకు పూనుకుంటున్నారు. దురదృష్టవశాత్తు ప్రభుత్వాలు ఈ విషయంలో కఠినంగా వ్యవహరించటంలేదు చాలా రాజకీయపార్టీలకు పత్రికా స్వేచ్ఛపై సరైన అవగాహనకాని, మౌలికంగా నమ్మకంగాని లేదు. అందువలన ఈ దుస్థితి ఏర్పడుతుంది.

ప్రశ్న : జనతాదళ్‌తో మీ పార్టీ పొత్తు కుదుర్చుకుంటుందా ?

జవాబు : జనతాదళ్, బి.జె.పి. పొత్తు జాతీయ స్థాయిలో నిర్ణయింపబడుతుంది. బహుశా కలిసే పని చేయవచ్చు. బి.జె.పి. కి దూరంగా జనతాదళ్‌ను తీసుకెళ్లాలని పాపం కమ్యూనిస్టులు విశ్వప్రయత్నం చేస్తున్నారు. కానీ వారి ఎత్తుగడలు ఫలించవు. ఉత్తరప్రదేశ్ తదితర ఉత్తరాది రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల ఫలితాలే ఇందుకు ప్రత్యక్షసాక్ష్యం. ఢిల్లీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్, హర్యానా, బీహార్, మహారాష్ట్రలలోబి.జె.పి. సహకారం లేకుండా కాంగ్రెస్‌పార్టీని ఓడించలేమని అందరూ గమనించారు. కమ్యూనిస్టులకు ఈ విషయం స్పష్టంగా తెలుసు. రాజీవ్‌గాంధీ గద్దె దిగడం కన్నా బి.జె.పి.ని అవడం మిన్న అన్న తమ ఎత్తుగడకు అనుగుణంగా వారు తమ ఆశని ప్రయత్నం చేస్తున్నారు. బి.జె.పి.ని ఏకాకిని చెయ్యాలని ప్రయత్నం చేస్తున్న ఈ కమ్యూనిస్టులు చివరకు "కాకులు" గా మిగిలిపోతారు.

ప్రశ్న : మీ స్వంత జిల్లా అయిన నెల్లూరు జిల్లాలో నెలకొని వున్న కరువు పరిస్థితి సమీక్షించి నివారణ సూచనలు ప్రభుత్వానికి అందజేస్తున్నారా ?

జవాబు : కరువు నివారణకు వర్షమే పరిష్కారమని ముఖ్యమంత్రి శ్రీ రామారావు విశ్వసిస్తున్నట్లు నాకు తోస్తుంది. కరువు విషయంలో ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం గతంలో నేనెన్నడూ చూడలేదు.

ప్రశ్న : రాబోయే ఎన్నికల్లో మీరు పోటీ చేస్తారా ? చేస్తే ఏ నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకోబోతున్నారు ?

జవాబు : పార్టీ నియోజకవర్గాన్ని నిర్ణయిస్తుంది. నాకు మాత్రం పూర్తి కాలాన్ని వెచ్చించి పార్టీ అభివృద్ధికికృషి చేయాలనివుంది. అయితే పార్టీ ఎన్నికల్లో పోటీచెయ్యమని కోరుతుంది.

ప్రశ్న : మాజీ ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డికి పి.సి.సి. అధ్యక్షపదవి కట్టబెట్టినంతమాత్రాన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధిష్టానం భావిస్తోందని అనడంపై మీ వ్యాఖ్య ?

జవాబు : కాంగ్రెస్‌పార్టీని, ఆ పార్టీ నాయకుడినీ, పార్టీ విధానాల్ని పరుష పదజాలంతో దూషించిన వ్యక్తికే కాంగ్రెస్ పార్టీలో పెద్ద పీట వెయ్యడం కన్నా దివాలాకోరుతనం మరొకటిలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గద్దెనెక్కించగల వాడుడు ఎవరూ లేరు. శ్రీ చెన్నారెడ్డి పేరు చెప్పగానే రాష్ట్ర ప్రజలకు ఆయన పాత కథలు కళ్లకుగడుతున్నాయి. అందువలన శ్రీ చెన్నారెడ్డి కాదుకదా మరేవ్యక్తి అయినా ఈ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని గద్దెనెక్కించడం కల్ల.

ఇంటర్వ్యూ:
జలదంకి ప్రభాకరరావు

ప్రేక్షకులగానం

గానం: వేణు
కార్టూన్: CHAKAM



మంచిమాట

ప్రకృతి, కాలం, ఓపిక; ఈ మూడూ గొప్ప వైద్యులు
-హెచ్.జి. బోన్.

నవ్వేముఖానికి అందం

'మనిషికో రుచి' అన్నట్లుగానే 'నరునికోనవ్వు'. ఒక్కొక్కరు ఒకో విధంగా నవ్వుతుంటారు. అయినప్పటికీ రుచులన్నిటిని కలిపి 'నవరుచులు', అని చెప్పినట్లుగానే నవ్వులన్నింటిని కలిపి 'నవ్వులు ఆరు రకాలు' అని మన ప్రాచీన ఆలంకారికులు చెప్పారు. ఆ ఆరింటిలోను స్మితము, హసితము అనేవి ఉత్తమాలనికూడా ప్రాచీన లాక్షణికులే అన్నారు.

'స్మితము' అంటే 'చిరునవ్వు'. అంటే చిన్నవ్వు. చిన్నవ్వు లేదా చిరునవ్వు లేదా స్మితము అంటే ఎలా వుంటుంది?- మనకు ఆనందం కలిగినపుడో, సంతృప్తి కలిగినపుడో లేదా ఎవరైనా సుపరిచితులు ఎదురైనపుడో ముఖంలో కండరాన్ని వదులుచేసి, కళ్లు పూర్తిగానో సగంగానో విప్పార్చి పెదవుల కొసలు సాగదీసి, ధ్వనిలేకుండా పూర్తిగానో సగంగానో పళ్లు బయట పెడుతుంటాం- ఇలాంటి చర్యను చిరునవ్వు అంటారు.

నవ్వు మనిషికి కొంత వయస్సు వచ్చిన తర్వాత కనిపిస్తుంది. కాని చిరునవ్వు అలాకాదు. శిశువుకు 95 రోజుల వయస్సురాగానే అంటే మూడు నెలలు రాగానే చిరుగా నవ్వుతాడు అని మనస్తత్వ శాస్త్రజ్ఞులు తమ ప్రయోగాలద్వారా నిరూపించారు. మేరికోవర్ జోనస్ అనే శాస్త్రజ్ఞురాలు 1926 లో 186 మంది శిశువులపై పరిశోధన జరిపింది. శిశువును బల్లమీద వరుండబెట్టి 12 అంగుళాల దూరములో ముకముంచి నవ్వుతూ 'ల్‌క్ష' అనే ధ్వని చేసింది. శాస్త్రజ్ఞురాలుకు శిశువు ప్రతిస్పందించకపోతే శిశువు తల్లిచేత ఇదే పని చేయించింది. ఇలా చేసినపుడు 15 రోజుల వయసుకు ముందు ఏ శిశువు చిరునవ్వు నవ్వలేదు. కాని 186 మంది శిశువులలో మోత్తానికి మొత్తం దాదాపు 95 రోజుల వయసుకు చిరుగా నవ్వాడు. అయితే ఇంత పసిప్రాయంలో చిరునవ్వుకు కారణం ఏమిటి? - సంతృప్తి, ఆనందం. ఆధారపడదగ్గ వ్యక్తి చెంతకు చేరటం, సురక్షితత్వం ఇందులో ఏదైనా కావచ్చు.

నాగరికత పెరిగేకొద్ది ఉద్వేగాలకు అనుకూల భావప్రకటనలు చేయటంలో మనిషిలో మార్పులు వచ్చాయి., అంటే మనసులో ఒక ఉద్వేగం ఉంటే ముఖంలో ప్రకటించే భావం వేరుగా వుంటుంది. వాటిని నియంత్రించడం నేర్చుకోవడం జరుగుతుంది. దానికికూడా సంస్కృతే కారణం. ఉదాహరణకు మనం మన పిల్లవాణ్ణి పక్కవీధిలో మన పరిచితులో ఒకరు మరణిస్తే అక్కడికి తీసుకపోయాం. అక్కడ వాతావరణం అంతా విచారంతో నిండివుంది. కాని పిల్లవాడు ఏదోమాసో, చేసో నవ్వువచ్చి నవ్వుతాడు. 'ఏ! అలా నవ్వకూడదు. తప్పు' అని నేర్పుతాం. అంటే ఉద్వేగ ప్రకటనలో నియంత్రణను నేర్పుతున్నాం. ఈ కారణంగా మనిషికి కలిగే అనేక వాస్తవమైన ఉద్వేగాలు, భావాలు వేరువిధంగా ప్రకటించటం అలవాటైపోతుంది. అందుకే ఆధునిక మానవునిలో మనసులో ఒకటి, ముఖంలో మరోటి కనిపిస్తుంది. ఏది వాస్తవమో ఏది అవాస్తవమో దేనిని నమ్మాలో దేనిని నమ్మకూడదో అనే అయోమయ పరిస్థితి నేడు ఏర్పడింది. ఇది జంతు ప్రపంచంలో దేనికి లేనట్టి మనిషికొక్కడికే సొంతమైనట్టి వింత ప్రకృతి.

సంతృప్తికి, సంతుష్టకత్వానికి, ఆనందానికి ప్రకటించాల్సిన ప్రదర్శించాల్సిన చిరునవ్వుకూడా నేటి సంస్కృతిలో వివిధ రూపాలు ధరించింది. వివిధ అర్థాలకు ప్రయోజనాలకు ఉపయోగించబడుతుంది. ఆ మార్పులను, ఆ ప్రయోజనాలను తెలుసుకొనవలసిన అవసరం ప్రతి మనిషికి, ముఖ్యంగా సమాజంలో నివసించే వ్యక్తికి వుంది.

ప్రేయసీ ప్రియులు ఒకరిని ఒకరు కలుసుకున్నప్పుడు, ఇద్దరూ కలసివున్నంతసేపూ సిగ్గుపడుతూ, పక్కచూపులు చూసుకుంటూ, సన్నగా ధ్వనిరాకుండా నవ్వుతూనే వుంటారు. ఈ నవ్వులో సిగ్గు, ఎవరైనా చూస్తారేమోననే భయం రెండు కలసి ఉంటాయి. ప్రాచీనులు స్మితం పద్మినిజాతి స్త్రీ లక్షణంగా చెప్పారు. కాని అనుభవం మాత్రం ప్రతి స్త్రీ ప్రేమతో ఉన్నప్పుడు 'స్మితమే' చేస్తున్నట్లు కనిపిస్తుంది. ఇటువంటి చిరునవ్వుకు ప్రియాస్మితం లేదా ఇష్టుల చిరునవ్వు అని పేరుపెట్టవచ్చు.

స్నేహితులు ప్రదర్శించే స్మితం ఇంకా తీయనైంది. స్నేహితులు ఒకరిని ఒకరు కలుసుకొన్నప్పుడు ముందుగా చిరునవ్వు నవ్వుతారు. ఆ తరువాత కరచాలనం చేయడమో పలుకరించుకోవటమో మరోటో మరోటో చేస్తారు. ఇలా స్నేహితుల్లో కనిపించే చిరునవ్వుకు 'స్నేహ స్మితం' అనే పేరు బాగా నప్పుతుంది. ఈ నవ్వు చాలా చల్లనయింది. మనిషి వ్యక్తిత్వాన్నిపట్టి ఇస్తుంది. ఎదుటవాని మనసులోని శాంతిని, శక్తిని, ఓర్పును పట్టి ఇస్తుంది. మంచి మనసు కలవానిగా నిరూపిస్తుంది. స్నేహస్మితం ముఖం అంతా వ్యాపించి ముఖాన్ని కాంతివంతం చేస్తుంది. ఇతరులను జయించగలిగే శక్తి, అతనిలో విశ్వాసాన్ని పొందగలిగే శక్తి స్నేహస్మితానికుంది. ఎల్లప్పుడు స్నేహస్మితాన్ని ప్రదర్శించేవారిని విందుకుగాని వినోదానికికాని ఆహ్వానించడానికి అందరూ ఇష్టపడతారు, వారితో కొంతకాలం గడపటానికి ఎన్ని పనులున్న ప్రయత్నిస్తారు.

హడావిడిగా పనిమీద పోతూవుంటాం. హఠాత్తుగా పరిచయస్తుడు కనిపిస్తాడు. మనతో మాట్లాడటానికి ప్రయత్నిస్తాడు. కాని నిలబడి మాట్లాడే సమయంలేదు. మాట్లాడకుండాపోతే 'వీడికి ఎంత గర్వం' అనుకుంటాడు. ఆ సమయంలో ఒక చిరునవ్వు విసిరిపోతే సరిపోతుంది. ఇటువంటి చిరునవ్వును సంకేతస్మితం అని పిలిస్తే బాగుంటుంది. ఎదుటకంటే మన చిరునవ్వు అనే సంకేతం ద్వారా మన పరిస్థితినంతా అతనికి చెప్పినట్లు అవుతుంది. అయితే ఈ నవ్వు చాలా జాగర్తగా నవ్వాలి. మన ఆతురతనంతా ప్రదర్శిస్తూ 'ముదనష్టం ఎందుకు ఎదురుపడ్డాడురా' అన్నట్లుకాక ఎదుటివానిని ఆనందపరిచేవిధంగా మనసారా నవ్వాలి.

మనం కష్టంలో ఉన్నప్పుడు మిత్రుడో, బంధువో ఎవరో ఒకరు మనదగ్గరకు చేరిచిరునవ్వుతో అనునయిస్తుంటారు. పిల్లలు కూడా మారాం చేసేటప్పుడు కూడా ఇటువంటి నవ్వే నవ్వుతాం, అనునయిస్తాం. అందుకే దీనికి అనునయస్మితం అని పేరు. ఇతరులు కష్టాల్లో ఉన్నప్పుడు గతంలో మనం మన పరిస్థితిని గుర్తుచేసుకొని 'అనునయస్మితాన్ని' ప్రదర్శిస్తే కష్టాల్లో ఉన్న వ్యక్తికి కొంత అయినా ఉపశమనం కలుగుతుంది. ఇదేమంత కష్టమైందికాదు. ఖర్చు అయ్యేదికాదు. చాలామంది కుహనా సంస్కారం ముసుగేసుకొని అనునయస్మితం ఇష్టం లేనట్లు కనిపిస్తారు. కాని వాస్తవానికి ఇది వారికి కావాలి. అవసరంకూడా. ఏడ్చేవాడిని ఏడవనివ్వు అనే ఈలోకంలో ఆమాత్రం అనునయస్మితం ప్రదర్శించే వారు లభించడమే వారి అదృష్టం.

ఒక విద్యార్థికి జబ్బుచేస్తుంది. నాలుగురోజులు బడికిరాలేదు. ఆ పరిస్థితులలో ఉపాధ్యాయుడు ఆ విద్యార్థి ఇంటికి పోయి అనునయస్మితంతో 'ఫర్వాలేదు ! రేపు నయం అవుతుంది' అని అంటే ఆ విద్యార్థికి ఎంత ధైర్యం కలుగుతుంది, ఉపాధ్యాయుడిపై ఎంత గౌరవం, అభిమానం కలుగుతుందో ఒక్కసారి ఊహించండి.

ఒక ఉద్యోగి ఆఫీసులోకి ప్రవేశించడంతోటే ఎదురుగా అధికారి కుర్చీలో కూర్చొని ఉంటాడు. ఉద్యోగి నమస్కారం అంటాడు. కాని అధికారి ప్రతి నమస్కారం చేయడు - ఏం చేస్తాడు? చిరుగా నవ్వుతాడు. దీనినే అపాంభావస్మితం అంటారు. ఆ అధికారి నవ్విన చిరునవ్వు అర్థంలో అపాంభావం ఉంటుంది. ఎదుటివాడు నాకన్నా తక్కువవాడు. వాడికి నేను నమస్కారం పెట్టడం ఏమిటి అనే అపాంభావం. ఈ నవ్వు నవ్వేటప్పుడు పెదవుల చివరలు విచిత్రంగా వంకర తిరుగుతాయి. ఎదుటివారి కష్టాల ఎడల కాని బాధలఎడలకాని, వాడు తోటి మానవుడే కదా అనే మంచి మనసు కాని ఈ అపాంభావ నవ్వు వెనుక వుండవూ. ఈ నవ్వులే ఆంగ్లకవి హెల్లీ తన 'ఒజిమాండియస్' కు శిల్పిచేత చెక్కించాడేమో !

అన్నిటికన్నా ప్రమాదమయింది. నవ్వు జాతిలోనే చెడవుట్టింది. అధిక్షేపస్మితం. ఇది మేకవన్నె పులిలాంటిది. సాధువు దుస్తులోని దయ్యంలాంటిది. స్నేహాన్ని ప్రదర్శించినా ఈ నవ్వువెనుక ద్రోహచింతన, ద్వేషం వుంటాయి. ఎదుటివారి పతనం ఎడల సానుభూతి కనపరిచినట్లే ఈ నవ్వు నవ్వేవారు కనిపించినా లోలోన ఆనందిస్తారు. అధిక్షేపస్మితం ఓడిపోయిన రాజకీయవేత్తలాంటిది. ఓడిపోయినవాడు గెల్చిన రాజకీయవేత్తను అభినందించినా, కరచాలనంచేసినా లోలోన మాత్రం గెలిచినవాని పతనాన్ని, నాశనాన్ని కోరుకుంటాడు. దీన్ని గురించే ఆంగ్ల మహాకవి షేక్ స్పియర్ "యు మే స్మైల్ అండ్ స్మైల్ అండ్ యట్ బిఏ. విలన్" (నీవు ఎంతగా నవ్వినా నీవు ప్రతి నాయకుడవే) అంటాడు.

- వై. రాజ్యలక్ష్మి

నిజంగానే నిజం-పెళ్లక్కర్లేదు!

నవసమాజానికి పెళ్లే కావాలా అనే చర్చ (జనఘోష మే 6, 11)లో "కళ్లు తెరిచి ఆలోచించాలి"ని డా. జి.ఎస్. రాయుడు సెలవిచ్చారు.

అదృష్టంతోపాటు కనుక్కోలేని మోసం మత్రమే జాదంలో ఉంటుంది. మోసం, దోపిడీలు బహిరంగంగా గూడా జరుగుతాయి పెళ్లి వ్యవసాయంలో. వాని వరుసల ప్రాముఖ్యతే పెళ్లికి మూలం. కాని సంతానాన్ని, శృంగారాన్ని పకడ్బందీగా నిరోధ్‌లతో, కాపర్-టీలతో ఆపరేషన్లతో వేరు చేయలేని కాలంలో మాత్రమే పెళ్లి తప్పనిసరి అయింది. సాంకేతిక గర్భధారణ, (యూజెనిక్స్) పద్ధతులు వచ్చిన తరువాత పెళ్లి అనేది ఓ మూఢాచారమే.

ఆడ, మగ అనే వరుసలే వుండాలని బెర్ట్రెండ్ రస్సెల్ "మ్యారేజ్ అండ్ మోరల్స్" అనే పుస్తకంలో వివాహ వ్యవస్థపై దాడి చేస్తూ కంట్రా సెప్టివ్స్, ఆపరేషన్స్ రాని రోజుల్లోనే చెప్పాడు. పోతే 'యమ', 'యమి' అనే

ఎరువుల కర్మాగారానికి రు. 26కోట్లు నష్టం

రామగుండం, మే 24:

స్థానిక రామగుండం ఎరువుల కర్మాగారం విద్యుత్ కోతకు గురై 1988-89 సంవత్సరంలో రు. 26 కోట్ల నష్టముతో నత్తనడక నడుస్తోంది. ఈ సంస్థలోని సింగిల్ స్ట్రీంనడవాలంటే 40 మెగావాట్ల విద్యుచ్ఛక్తి, డబుల్ స్ట్రీంనడవాలంటే 50 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అవసరముంటుంది. స్థానిక ఎ. పి. యస్. ఇ. బి. వారు ఈ కర్మాగారానికి 40 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తుంటేవారు. కాని గతమార్చి ఇరవై అట్టనుండి 10 మెగావాట్లు మాత్రమే సరఫరా చేస్తూ కరెంటు కోత విధించడము మూలాన ఎన్. సి. ఐ. లో ఉత్పత్తి స్థంభించి పోయి కోట్ల నష్టం వాటిల్లుతోందని ఎన్. సి. ఐ. జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. కె. గోయల్ విలేఖర్లలో తెలిపారు. విద్యుత్ సరఫరా విషయమై రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు మరియు కేంద్ర విద్యుత్ మండలి వారితో చర్చలు జరుగుతున్నాయని, వీలైనంత త్వరలో తిరిగి సరఫరా కానుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు రాష్ట్రంలోనే అతి పెద్ద వినియోగదారుడైన ఎన్.సి.ఐ.పై కనీస మర్యాద కూడ చూపకుండా కరెంటు కోత విధిస్తున్నారని ఆయన తన వివరాన్ని వ్యక్తం చేశారు. దాదాపు రెండున్నర లేదా మూడు కోట్ల కరెంటు బిల్లు చెల్లించినా బోర్డు ఏర్పాటు చేస్తున్నారు. ఇది ఇప్పటికే ఫిబ్రవరి నెలలో ప్రారంభించి అధ్యయనాలు చేస్తున్నారు. 18 కోట్లతో కాలుష్య నివారణకోసం ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్ యూరియా హైడ్రోజైడ్ స్ట్రిప్పర్లు నిర్మిస్తారు. మిగతా రూపాయలతో ఇంకా కొన్ని బాదిత చెడువులుతో పాటు వివిధ యంత్రాలను ఆధునీకరిస్తారు. జల వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. కె. గోయల్ తెలిపారు.

1988-89 సంవత్సరములో 1,60,000టన్నుల యూరియా ఉత్పత్తి లక్ష్యం కాగా 1.54,000 టన్నుల యూరియాను ఉత్పత్తి చేశామని, మార్చి 26నుండి విద్యుత్‌కోత మూలాన 6రోజులు ఉత్పత్తి స్థంభించడముతో 6,000టన్నుల యూరియా ఉత్పత్తి నష్టము జరిగిందని, లేకుంటే లక్ష్యాన్ని చేరేదని తెలిపారు.

గత 2సంవత్సరముల నుండి విద్యుత్ కోత వల్ల ఎన్.సి.ఐ చాలా నష్ట పోయిందని, 1988-89సంవత్సరములో 6నెలలు సక్రమంగా నడిస్తే రు. 10కోట్లు లాభంవచ్చిందని, మిగతా 6నెలల తరువాత వార్షిక లెక్కలు చూడగా మొత్తం మీద 26కోట్ల రూపాయల నష్టం వచ్చిందని, దీని కంతటికి విద్యుత్ కోతే కారణమని తన అవేదన వ్యక్తం చేశారు. గత మూడు, నాలుగు సంవత్సరాల క్రితం సాంకేతిక లోపాలవల్ల సరైన ఉత్పత్తి రాలేదని, అన్ని సాంకేతిక లోపాలు సరిదిద్దుకొని సక్రమంగా నడుస్తున్న తరుణంలో విద్యుత్ కోతలో తీవ్ర నష్టము సంభవిస్తోందని అన్నారు.

ఇంకా ఈ ఫాక్టరీని ఆధునీకరణ చేయనున్నాడు. దీనిలో మొదటి దశ క్రింద 100 కోట్ల రూపాయలు మంజూరుకానున్నవి. దీనిలోరు.45కోట్ల రూపాయలతో జనరేటర్, రు. 10కోట్ల వ్యయంలో 4వమీడియం డ్రాఫ్టర్ ఏర్పాటు చేస్తున్నారు. ఇది జూన్ నెల మొదటివారంలో ప్రారంభం అయ్యేపనులు దగ్గర్లు. 18 కోట్లతో కాలుష్య నివారణకోసం ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్ యూరియా హైడ్రోజైడ్ స్ట్రిప్పర్లు నిర్మిస్తారు. మిగతా రూపాయలతో ఇంకా కొన్ని బాదిత చెడువులుతో పాటు వివిధ యంత్రాలను ఆధునీకరిస్తారు. జల వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. కె. గోయల్ తెలిపారు.

గత నెల 30వ తేదీన లక్ష్మీపురం గ్రామంలోని 86 మేకలు 2 ఆవులు 1 గేదె ఎన్. సి. ఐ కలుషిత నీరు త్రాగి మరణించిన విషయము పాఠకులకు విదితమే దీని విషయమై ప్రశ్నించగా ప్లాంటులోని వ్యర్థ పదార్థాలన్నీ వర్షపునీరు చెరువు మార్గాల గుండా నీటిలో కలిసి దయటికి వెళ్ళాయని కలెక్టర్ అదేశాల మేరకు రైతులకు నష్టపరిహారము చెల్లిస్తామని ఆయన తెలిపారు. కలెక్టర్‌గారు ఆర్.డి.వోను అంచనాలు తయారు చేయమన్నారని ఆయన అంచనా తయారుచేసి కలెక్టర్‌కు ఎన్. సి. ఐ యాజమాన్యానికి పంపించారు. 86 మేకలు 2 ఆవులు 1 గేదెకు నష్టపరిహారంగా 62,507 రూపాయలు అందనాపేశారని ఇట్టి డబ్బు జిల్లా కలెక్టర్ పేర పంపిస్తాము కాని రైతులకు కాదని రైతులు కలెక్టర్ నుండి నష్ట పరిహారం పొందవచ్చునని ఆయన తెలిపారు.

ఉద్యోగుల నియామకంలో రిజర్వేషను సక్రమంగా పాటిస్తున్నామని ఎవరైనా వచ్చి పరిశీలించుకోవచ్చునాని అనవసరంగా యాజమాన్యం మీద బురద చల్లకూడదని ఆయన కోరారు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు సరైన వేతనములు లభించేలా చూస్తున్నామని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు కార్మికుల చట్టమును ఉల్లంఘించడము లేదని వారు సూచించిన దాని కంటే మా కంట్రాక్టర్లు ఎక్కువనే చెల్లిస్తున్నారని రోజు వేతనము 10 రూలు ఇవ్వాలిసినప్పుడు 11 రూ.ల 50పైసలు చెల్లించారని ఇప్పుడు 13 రూ.ల.50పైసలు చెల్లించాల్సివుండగా 15 రూపాయలు చెల్లిస్తున్నామని వివిధ ప్రదేశాల్లో దాదాపు 350 నుండి 500 కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రైతుల ధర్నా

డోన్, మే 24:

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు మే నెల 15న డోన్ పట్టణంలో మండల రైతు సంఘం సి.పి.ఐ. కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్ళి మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కరెంటు కోతవల్ల, మోటార్లు కాలిపోయి, పంటలు ఎండిపోయి రైతులు బాధపడుతుంటే పోలీసులతో రైతుల ఇండ్లను జప్తు చేయించి అప్పులపాలై పేదిస్తున్నారని, వేతనగడ పంట పండినా గిట్టుబాటు ధర లేక పోవడములో బుణాలు చెల్లింపలేక పోయిన్నారని రైతులు అందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితులలో వడ్డీ మాఫీచేసి, జప్తులు ఆపుచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం మండల నాయకులు కలవట్ల వెంకటేశ్వర్లు, రాంపురం వెంకట్రాయుడు, సి.పి.ఐ. నాయకులు పైలర్ మౌలాలి, అల్లా బక్షి, ఎ.ఐ.ఎస్.ఎఫ్. నాయకులు డి. శాంసాహెబ్, ఎస్. సత్యనారాయణ రెడ్డి నాయకత్వం వహించారు.

కరాటే ప్రదర్శన

నిర్మల్, మే 24:

నిర్మల్ నియోజక వర్గంలోని సారంగపూర్ మండలంలోని దీర్ఘపెల్లి గ్రామంలో జపాన్ కరాటే సంఘం చేర్మల్ బ్రాంచ్ విద్యార్థులు ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక తెలుగు దేశం అధ్యక్షులు శ్రీ విజయ్ విచ్చేయగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాంరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీ చుక్కదర్మరాజ్ సంస్థ అశయాల్ని వివరిస్తూ కరాటే ప్రాముఖ్యతల్ని తెలియజేశారు.

ఈ విద్యార్థులు ఎడుచే కటాస్, స్పారింగ్, జూడోటెక్నిక్స్, టాయర్ బ్రేకింగ్స్ విన్యాసాలు ప్రదర్శించారు. ఇన్స్పెక్టర్ దర్మరాజ్ చివరగా జూడో లపై యోగా పద్ధతిలో బ్రీథింగ్ కంట్రోలింగ్ విన్యాసాన్ని చక్కగా ప్రదర్శించారు.

మున్నూరు కాపు యువజన సంఘం

నిర్మల్ పట్టణంలోని బజార్‌వీధి మున్నూరు కాపు యువజన సంఘం ఎన్నికలలో శ్రీ క్రింద్రివాడు ఏకగ్రీవంగా ఎన్నికయినారు: అధ్యక్షులు శ్రీ అప్పాల మహేశ్వర్, ఉపాధ్యక్షులు శ్రీ ఆడుముల్ల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ కొట్టి రాజేశ్వర్ కోశాధికారి శ్రీ లడుముల్ల పోశెట్టి, సహాయ సభ్యులుగా శ్రీ సల్లరాజేశ్వర్, పవన్, భక్రి దేవయ్య, వెంకట్రమణ, బి. పోశెట్టి, రాజేందర్, అశోక్, సింగనారాయణ. (కం)

బస్సుకై విజ్ఞప్తి

ఖమ్మం, మే 24:

పల్లె పల్లెకు బస్సు అంటూ బస్సు నాపైతే చేస్తాడు కాని అవసరం కొద్దీ పక్కన బస్సు కార్యక్రమం నడుస్తుంటుంది. ఏదో మారుమూల గ్రామాలకు బస్సు చేయలేనందే రాష్ట్ర ప్రభుత్వం కొనవద్దు. ఆరద్యారి కావల ప్రజలు నివసిస్తున్నారంటే అధికారుల అలోచనను క్షమించి వచ్చు కాని నగరానికి అక్షరాల హైదరాబాద్ నగరానికి కేవలం మారుమూల నల్లూరు గ్రామానికి ఇంత వరకు బస్సుసౌకర్యం లేకపోవడం అత్యంత శోచనీయం. కాని ఇది నిజం. ఈ గ్రామంలో పాటు లక్ష్మీపురంగూడెం, నాయులాల్, పోతారం, అలినగర్, మంగిపంట గ్రామాలకు ఎటువంటి ప్రయాణ సౌకర్యం లేదు. ఈ గ్రామాలు మెదక్‌జిల్లా బిన్నారం మండలం పరిధిలోకి వస్తాయి. వర్షాకాలంలో నల్లూరు, లక్ష్మీపతిగూడెం గ్రామాలే గూడెం, నాయిలాల్ గ్రామప్రజలు నానా అవస్థలు పడవలసివస్తుంది. ఈ గ్రామాలకు మండలానికి మధ్య సంబంధాలు లేవిలోలాయి. ఇకనైనా నల్లూరు బస్సుచేయాలని జిల్లాధికారి మండల లక్ష్మీపతిగూడెం గ్రామస్తులు శ్రీ దుంపం నర్సింహం కోరుతున్నారు.

జనరల్ బజారు సమస్యలు

హైదరాబాద్, మే 24:

నగరంలోని మున్సిపల్ డివిజన్లలో కౌన్సిలర్ కోటానుండి అనేక ప్రాంతాలలో కమ్యూనిటీహాళ్ళు నిర్మించబడుతున్నవి కింగ్‌కోఠి జనరల్‌బజార్ డివిజన్‌లోకమ్యూనిటీహాలునిర్మాణానికి మున్సిపల్ కమిషనర్ అంగీకరించనందులేదని జనరల్‌బజార్ కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్, నగర కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. నర్సింగరావు ఆరోపించారు.

20 సంవత్సరాల క్రితం గుడుంబాతో కాపురాలు సర్వనాశనమయ్యే కాలంలో ఈ కమ్యూనిటీహాలుకు శంకుస్థాపన జరిగింది అలా నాటి తర్వాత వచ్చిన పాలనసమస్యలందరూ కౌన్సిలర్‌ను ఆయన వివరించారు.

నిజాంరాజ్యం ప్రాంతంలో జనరల్ బజార్ మొత్తం వ్యాపార కేంద్రమని, కాని ఈ ప్రాంతంలో కరెంటు లోడ్‌షెడ్డింగ్ అధికంగా వుండటం వల్ల, దొంగతనాలు, ప్రమాదాలు జరుగుతున్నాయని అయన తెలిపారు.

జనరల్ బజార్ డివిజన్‌లో వైద్యసేవ్యా, పెంపుడు వాడుకోట్లు త్రవ్వారని పాచ్‌పడ్డాలు చేయలేదని మున్సిపల్ వారికి ఎన్నిసార్లు విజ్ఞప్తిచేసినా కాతరు చేయరని అయన తనఆవేదన వ్యక్తం చేశారు.

తాను కౌన్సిలర్‌గా ఎన్నికైన తర్వాత అనేక సమస్యలను పరిష్కరించామని రంగ్ రాక్ బజార్, కుర్మబస్తీ వద్ద రు. 50వేలతో రోడ్ వేయించానని, నాగరి దుర్గయ్య మెటర్నటి హాస్పిటల్‌లోని మంచాల గురించి తన కోటానుండి 20వేల కాంక్షన్ చేయించానని, వ్యాయామశాలకు రు. 30వేల కాంక్షన్ చేయించానని పాతబోయిగూడాలో 50వేల వ్యయంతో రోడ్లన్నీ వేయించానని 25వేల వ్యయంతో ఫ్లోరింగ్ చేయించానని అవుసులబజార్‌లో 10వ వ్యయంతో రోడ్లు పూర్తిచేయించానని బూడిగ విశ్వనాథం పాఠశాల వద్ద 20వేల వ్యయంతో వైద్యసేవ పూర్తిచేయించానని 12వేలతో సెవర్ లైన్ బాంబర్ రిపేరింగ్ చేయించానని శ్రీ నర్సింగరావు ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు.

సబ్సిడీ-మార్జిన్‌మనీ విడుదల చేయాలని విజ్ఞప్తి

అలూరు, మే 24:

కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 89మంది లబ్ధిదారులకు జరగవారర్యం కల్గించిందని డి.ఆర్.డి.ఎ సంస్థ సబ్సిడీ మార్జిన్ మనీ విడుదల చేయాలని హైదరాబాద్ వివిధ సహకార సంఘం చీఫ్‌మేనేజింగ్ కమిటీ, అధ్యక్షులు శ్రీని, భద్రప్పగౌడ్ కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీమతి నాగిరెడ్డి, కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ నూనూపీరసాహెబరెడ్డి, కర్నూలుజిల్లా టి.డి.పి పార్టీ అధ్యక్షులు శ్రీ టి.వి. మోహనరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ విభాగ పరపతి సంఘం 1980లో 498సభ్యులు రు4980 మూల ధనంతో ప్రారంభింపబడింది. రు12లక్షల స్వల్పకాలిక ఋణాల క్రింద రు2లక్షల దీర్ఘకాలిక ఋణాల క్రింద దాదులకు, మోటార్లకు, అయిల్ ఇంజన్లకు ఋణాలు ఇవ్వడం జరిగింది ఈ 20గ్రామాలలో జరపనదులున్నాయని, 5సామూహిక బావులు మంజూరు చేయాలని కోరారు

89సభ్యులకు ఎద్దులు బండ్లకు రు6,49,700:యస్.సి అక్షను స్థానం క్రింద 33సభ్యులకు రు2,40,900 మంజూరు చేశారని, సబ్సిడీ మార్జిన్ మనీ మంజూరు చేయాలని డి.ఆర్.డి.ఏ అధ్యక్షుడిని అభ్యర్థించారు. 20గ్రామాలకు క్రెడిట్ క్లాస్ అవసరమని అందుకు రు50లక్షల అవసరమని, స్వల్పకాలిక ఋణాలు రు12లక్షలు పోను. రు38 లక్షలు సంఘాలకి ఋణం మంజూరు చేయాలని కర్నూలుజిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ నూనూపీరసాహెబ్‌ను కోరారు.

ఇండ్ల పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి

ఆదోని మండలంలోని అన్ని గ్రామాలలోని పెద్దలైన పెద్ద హరివాణంలో పేదలకు ఇండ్ల స్థలాలు 1983లో ప్రతిపాదించినను ఇంత వరకు పట్టాలివ్వలేదని, 400 మందికి గాను 19ఎకరాలు స్థలం సేకరించడం జరిగిందనిఇండ్లులేనివారందరికి స్థలం చేయడం జరిగిందని వెంటనేపట్టాలుమంజూరు చేయుటకు కర్నూలు జిల్లా కలెక్టరుకు తగు అదేశాలివ్వాలని ఆదోని మండల ప్రజాపరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. అదినారాయణ రెడ్డి రాష్ట్ర చిన్నతరహా నీటి పారుదల శాఖమంత్రి, శ్రీ జి. నాగిరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

చెరువు నిర్మాణం మంజూరీకై విజ్ఞప్తి

కర్నూలుజిల్లా ఆదోని మండలం యందలి పెద్దహరివాణం గ్రామంలోని సర్వేళ్ళ వంక మీద చిన్ననీటి సరఫరా చేయు చెరువు నిర్మాణానికి అంచనాలు తయారు చేయడం జరుగుతుందని ఈ చెరువువలన నీటి ముంపుకు గురి కాగల విస్తీర్ణం తక్కువగా ఉంది, టి.బి.పి. కాలువ అనుకొని ఉన్నందున నీటిని నల్లచేసి రెండవపంటకు నీటిని అందించే సౌకర్యం కలిగి నుమారు 250 ఎకరాలు సాగు చేయవచ్చునని వెంటనే చెరువు నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని పెద్దహరివాణం సర్పంచు శ్రీ హెచ్. ఆదినారాయణరెడ్డి తదితరులు జనకైతన్య యాత్ర సందర్భంగా ఆదోనికి విచ్చేసిన రాష్ట్ర చిన్న తరహా నీటిపారుదల మంత్రి శ్రీ జి. నాగిరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

ఆదనపు బస్సులు

పెద్దహరివాణం, పంతేకుల్లాదుగట్టి హళ్ళి గ్రామాలకు ఆదనంగా ఆదోని నుండి పెద్దహరివాణంకు8 సింగిల్ బస్సు సర్వీసులు, నెట్టెహళ్ళికి2సింగిల్ సర్వీసులను ప్రారంభించాలని ఆదోని డిపో మేనేజరుకు అదేశాలివ్వాలని పెద్ద హరివాణం గ్రామ సర్పంచు శ్రీ అది నారాయణరెడ్డి చిన్నతరహా నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ జి. నాగిరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

పెద్దహరివాణం నుండి దుమ్మిగనూరు మీదుగా కర్నూలుకు ఒక బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ఆదోనితాలూకా యస్.జి.వేల సంఘాధ్యక్షుని మృతి

ఆదోని తాలూకా యస్.జి.వేల సంఘాధ్యక్షుడు శ్రీ నేరు మాధవరావు ఈనెల 5వ తేదీ ఉదయం హఠాత్తుగా కన్నుమూసారు. పెద్దకడబూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజరుగా పనిచేస్తున్న శ్రీనేరు మాధవరావు ఈ సంవత్సరం అదనపు రిటైర్ కావాల్సివుంది. వీరికి భార్య, ఇద్దరుకుమార్తెలున్నారు. వీరి వయస్సు57సం వత్సరాలు. పిల్చింది. టీచర్లు కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి చేర్మను తాలూకా యూనిటు సమావేశమై ప్రగాఢ సంతాపాన్ని తెల్పుతూ తీర్మానించినట్లు యస్.జి.వేల కార్యదర్శి శ్రీహెచ్. ఎ.రవూఫ్ తెలిపారు. (కం)

పాలిటెక్నిక్ ఎక్విప్‌మెంటుకు రూ. 40లక్షలు మంజూరు

మదనపల్లె, మే 24

పాలిటెక్నిక్ కాలేజ్ ఎంప్లాయీస్ హేజరయ్యే ఎస్.సి, ఎస్.టి విద్యార్థులకు ఉచిత కోచింగ్ క్లాసులు ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖల మంత్రి ప్రారంభోత్సవం చేశారు. అదర్శంగా ప్రసంగిస్తూ పాలిటెక్నిక్ ఎక్విప్‌మెంట్ కొనుగోలుకు ఎనిమిదిలక్షల రూపాయలు విడుదల చేసినట్లు అదే విధంగా 20ఎకరాల స్థలంలో నిమ్మనపల్లె రోడ్డులో 4 కోట్ల రూపాయలతో జూనియర్ కాలేజ్ పాలిటెక్నిక్ భవనానికు సాంకేతిక విద్యాశాఖ మంత్రిచే శంకుస్థాపన చేయించనున్నట్లు తెలిపారు అధ్యక్షత వహించిన మాజీ మంత్రి శ్రీ నారి చుద్రప్రసాదయాదు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం అయిన పరిపక్వత విద్య వారు పాఠ్యాంశాలను విద్యార్థులకు విద్యావ్యాప్తికి మన రాష్ట్రం అమలుపడుతున్నట్లు చెప్పారు ఇక్కడ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ ఏర్పాటులో స్థానిక శాసన సభ్యులు శ్రీ నారాయణ రెడ్డి కృషిని అయన ప్రశంసించారు తొలుత ప్రిన్సిపాల్ శ్రీ సత్యనారాయణ స్వాగతం పలుకుతూ విద్యార్థులు నెలకు 150 రూపాయల స్టైపండ్ 25రూపాయలు పుస్తకాల కొనుగోలుకు ప్రభుత్వం ఇస్తున్నట్లు తెల్పారు. శ్రీ ఎ.ఎ. సుబ్బయ్య వందన సమర్పణ చేశారు. (కం)

కార్మికుల నిరసన

ఆదోని, మే 24

ఆదోని మిలంట్ కోల్డ్‌స్టోరేజ్ కమిటీ బిలుపుమేరకు పోర్టల్ లేబరాం కార్మికులు ఈనెల 5వ తేదీ హెడ్ పోస్టాఫీస్ ముందు నిరసన ప్రదర్శన చేశారు. దరల పెర్గుదలకు అనుగుణంగా గత జనవరి నుండి రావలసిన డి.ఎ. మంజూరు చేయాలని ప్రభుత్వ మెండి వైఖరిని నిరసించారు. ధరల సూచీనను అనుసరించి ప్రతి 6 నెలకు డి.ఎ ఇవ్వాలని నాల్గవవేతన కమిషన్‌ను అమలుచేయాలని, ప్రతి 6నెలకు డి.ఎ మంజూరు చేసినంలో కలపాలని వారు డిమాండ్ చేశారు. రిటైర్‌మెంట్ అమలు చేయాలని. 1986 జనవరి నుండి నెట్టెంబర్ వరకు రావలిసిన హెడ్‌అర్ఎ, అరియర్స్ చెల్లించాలని ఈనెల 10వ తేదీలోగా త్రిమ డిమాండ్లను నెరవేర్చకపోతే సమ్మెకు కార్మికులు కోరారు. (కం)

వీడియోదొంగ అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 24

నగరంలోని వివిధ వీడియో పార్లర్ల నుండి వి.సి.పి లను అద్దెకు తీసుకొని వాటిని కువకట్టా అమ్మి మోసం చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు 50వేల రూపాయల విలువ చేసే అరు వీడియో వి.సి.పి.లను స్వాధీనపర్చుకున్నారు.

తూర్పు మండలం డిప్యూటీ పోలీస్ కమిషనర్ శ్రీ సత్యేంద్ర ప్రభాకర్ సమాచారం ప్రకారం నిందితులు బిల్లా రంగు చెందినవారని నగరంలో టాప్‌వన్ వీడియో విజన్ అనే వీడియోపార్లర్ లను ప్రారంభించినట్టు తెలిపారు.

ప్రజలకు సరఫరా చేస్తానని ఇతర వీడియో పార్లర్ల నుండి వి.సి.పి.లను అద్దెకు తీసుకొని వాటిని ఆత్రాత కువకట్టాడని, అనేకమంది నిందితులనైతే చర్లపల్లి, ముషీరాబాద్, మోండా మార్కెట్ పోలీస్‌స్టేషన్లలో కేసులు కూడా నమోదయినట్టు డి.సి.పి తెలిపారు.

విషం త్రాగి మహిళ ఆత్మహత్య

కరీంనగర్, మే 24

కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మొలకపల్లి గ్రామంలో శ్రీ పరిధి అంజనమ్మ(20) విషంత్రాగి ఆత్మహత్య చేసుకొన్న సంఘటన వెలుగులోకి వచ్చింది. వివాహంఅయిన అంజనమ్మ పిల్లలు పనిరి రెండు నెలల దాటు దాటిలోలేవని, ఇంటికి వచ్చిన అంజనమ్మను భర్త చేరదీయలేదని దీనితో విసిగిన ఆమె విషం త్రాగి మరణించినట్లు కరీంనగర్ రూరల్ సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ సత్యనారాయణ తెలిపారు. శవ పంచనామా కరీంనగర్ వైద్యశాల అధికారి చేశారని కరీంప్రభుత్వ ఆసుపత్రిలో శవపంచనామా జరిగిందని పోలీసులు తెలిపారు. (కం)

లారీబోల్తా : క్లీనర్ మృతి

సూర్యాపేట, మే 24

చిట్యాల మండలం వల్లభాపురం గ్రామం వద్ద గత బుధవారం ఒక లారీ బోల్తాపడి లారీ క్లీనర్ చెందిన వ్యక్తి (21) అక్కడికక్కడే మరణించాడు. హైదరాబాద్ నుండి వరంగల్ వైపు వెళ్తున్న లారీ వల్లభాపురం వద్ద అదుపు తప్పి పక్కకు ఒరిగి పోయినట్టు ఎస్.ఐ. తెలిపారు. డ్రైవర్‌కు అల్పగాయాలు అయినట్టు పోలీసులు తెలిపారు. (కం)

నావల్ సైన్స్&టెక్నాలజీకల్ లేబరేటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీఆఫ్ డిఫెన్స్

విశాఖపట్నం-530027

టెండర్ నం. ఎన్.ఎస్.టి.ఎల్ 301/ఎస్.టి/89-90/ఎమ్. ఇ/II ఎఫ్.సి/ఎ.టి/01

ఎన్. ఎస్. టి. ఎల్. వారి చే టెండరు డాక్యుమెంట్లలో పాటు తారీ చేయబడు స్పెసిఫికేషన్ ప్రకారం జనెంట్లీ కన్‌సైనర్లను నిర్మించి సరఫరా చేయుటకై డి.జి.ఎస్&డి/మిలటరీ మరియు ప్రభుత్వ శాఖలవద్ద రిజిస్టరు అయిన సంస్థల నుండి సీలు వేసిన టెండర్లను డైరెక్టర్. ఎన్.ఎస్.టి.ఎల్. విశాఖపట్నం వారిచే కోరబడుచున్నవి.

ఆసక్తిగల టెండరుదార్లు వివరమైన స్పెసిఫికేషన్లు గల టెండరు డాక్యుమెంట్ల నకలుకొరకు డైరెక్టర్ ఎన్.ఎస్.టి.ఎల్. పేర్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మహారాణిపేట బ్రాంచి విశాఖపట్నం రు. 20/-లకు తీసుకొనవలెను. యిష్టం వచ్చినట్లు ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 20 రోజులలోగా పంపవలెను.

davp 686 (58) 89

సెంట్రల్ క్యాటిల్ బ్రీడింగ్ ఫార్మ్

సునాబేడా-2.

డైరెక్టర్, సెంట్రల్ క్యాటిల్ బ్రీడింగ్ ఫార్మ్, పోస్ట్ సునాబేడా-2 జిల్లా కోరాపుట్ (ఒరిస్సా) పిన్ 763002 నుండి ఈ రిగువ పనులు దాణాలో చేర్చబడినవి సరఫరాదారుగాను 9-6-89 నాడు మ. 1-00 వరకు రిజిస్టర్డ పోస్టులో సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	అయిటం	సుమారు పరిమాణం	క్రమ సంఖ్య	అయిటం	సుమారు పరిమాణం
1)	జొన్న	1000 క్వింటాల్	5)	మినప పొట్టు	100 క్వింటాల్
2)	తెలగ పిండి	900 ..	6)	పెసర పొట్టు	100 ..
3)	గోధుమరాలు	1200 ..	7)	పులవ పొట్టు	100 ..
4)	వేరుసెనగపిండి	200 ..	8)	కామన్‌సాల్ట్(రెడ్)	100 ..

టెండరు ఫారములో పాటు పరతులు మరియు నిబంధనలను ఈ కార్యాలయము నుండి 5-6-89 నాడు మ. 3-00 గం. వరకు నెట్టు ఒక్కంటికి రూ. 10/- చొప్పున చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) పొందగలరు.

davp 539 (57) 89

నోటీసు

Vప అదనపు జడ్జి కోర్టు నందు సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్.

I. A. No. 989 of 1989

O. P. No. 223 of 1989

Between

భారత ప్రభుత్వపు డైరెక్టర్ అఫ్ సేల్స్, కమర్షియల్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్, ఆల్ ఇండియా రేడియో బొంబాయి-400020 -పిటిషనర్

మరియు

మె. శ్రీ ప్రభాకర్ అడ్వర్‌టైజర్స్, 3.4.713, లింగంపల్లి, స్ట్రీట్ నం. 1 హైదరాబాద్-500027. - ప్రతివాదులు

మె. శ్రీ ప్రభాకర్ అడ్వర్‌టైజర్స్ (వీరి ఆఫీసు మరియు స్టుడియోలు నం. 3-4-713, లింగంపల్లి, స్ట్రీట్ నం. 1. హైదరాబాద్ అవరణలో వున్నాయి.) కమర్షియల్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ వారికి చెల్లించవలసిన మొత్తం 13.36 లక్షల రూపాయలు మరియు యీ తేదీ వరకు గల వడ్డీని రాబట్టుకొనుటకై పై పిటిషనర్లో పై కోర్టు జాక్కాలిక పుత్తుర్లు జారీ చేసి ఒక మధ్యవర్తిని నియమించింది. ఈ క్లెయిముల విషయంలో మధ్యవర్తి సమక్షంలో పరిష్కారం అయ్యే వరకు పైన చెప్పిన ఆపరణలో పైప్రతివాదికి సంబంధించిన స్టుడియోలు పరికరాలు అనుబంధ సామగ్రి అన్ని అస్తులను ఎవరికి బదిలీ చేయరాదని కోర్టు ఆదేశించినదని ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయడమైంది. ఈ విషయం ముందు చెప్పిన మధ్యవర్తి సమక్షంలో పరిష్కారం నిమిత్తం పంపబడింది,

... ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్ అఫ్ గవర్నమెంట్

davp 690 (81) 89

Printed and Published for Nageshwara Rao, Estates Ltd., by S. Nageshwara Rao, at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-29, Editor: C.V. Rajagopal Rao [Hyderabad], Chief Editor: S. Radhakrishna, Phones: Business: 68092, Editorial: 68037

దినఫలం

25-5-1989 గురువారం

గంటల పంచాంగం

శ్రీ శుక్లనామ సం. వైశాఖ మాసం బ. పంచమి.

1989వ సం. మే 25 గురువారం. గురు, బ. పంచమి రా. 12-41, ఉ.షా రా. 11-12, వర్జ్యం : ప. 7-06 మొదలు 8-42 వర్జ్యం, వర్జ్యం : రా. 3-10 మొదలు 4-45 వరకు.

1989వ సం. మే 26 శుక్రవారం. శుక్ర, బ. షష్ఠి: రా. 11-43 శ్రవణం: రా. 10-59, వర్జ్యం: రా. 2-53 మొదలు 4-27 వరకు.

మేషం : పత్రికారంగాన మీ ప్రసిద్ధి ఆనందింపదగినది. పాత్రికేయులకు ఆనందాయక దినం. ఆటపాటల్లో ప్రావీణ్యమున్నవారికి అనుకూల దినం. ధనలోపం లేని దినమే.

వృషభం : దూర ప్రాంతాల నుండి బంధుమిత్రులు రానున్నారు. విదేశగమనం కొందరకు చెప్పదగిన సమయం. కాని వర్షమున్నది. గమనించి మెలగండి.

మిథునం : దూర ప్రాంతాల నుండి బంధువులుగాని మిత్రులుగాని యింటికి రానున్నారు. అభిమానించేవారున్నారు. కళాసాహితీ రంగావకాశాలు అనుకూలించు దినం.

కర్కాటకం : 'గురుడు' అనేక రీతుల మీకు మేలు చేయనున్నాడు. అంటే గురు బలయుతులు. అందుచేత శుభ ఫలం నిశ్చయం. ఉపనయనమో, వివాహమో మీ

మహబూబ్‌నగర్ కౌన్సిల్‌లో తీవ్ర ఉద్రిక్తత

మహబూబ్‌నగర్, మే 24.:

స్థానిక మునిసిపాలిటీ తరిలో ముస్సిన్నారు తనీ, పనీ ఎడ్డ గని రీలో అధికార ప్రతిపక్ష కౌన్సిలర్లు, ఒక్క సైస్ మిల్లుకు అనుమతి పిట అయ్యే 35 నిమిషాలు వాదోపవాద లు. పరస్పర దూషణలతో కోపో పిత్తులైన కౌన్సిలర్లు ఒకరిపై రాతకు బల్లలు, కుర్చీలు విసురుకోవ డంతో సమావేశంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

గత మూడు సమావేశాల నుండి కాయిదా వేసుకుంటూ వచ్చిన ఒక సైస్ మిల్లుకు, మెజారిటీ లేనప్పటికి అనుమతిస్తామని తెలుగుదేశం పార్టీకి చెందిన మున్సిపల్ చేర్మన్ శ్రీబెక్కరి బాలకృష్ణారెడ్డి పట్టుపట్టడంతో సమావే శంలో తీవ్రగందరగోళ పరిస్థితి నెలకొంది.

పట్టణానికి సమీపనీ నరసరాచేసే ఇండస్ట్రీ బెడ్‌కు సమీపాన సైస్‌మిల్లు నిర్మించడంవలన, ఆ పిటిలో దుమ్ము, పొగ వచ్చి ప్రజల ఆరోగ్యం క్షీణించే ప్రమాదముందని బిజెపి కౌన్సిలర్ శ్రీ కె. రాములు అనగా, కాంగ్రెస్ కౌన్సిలర్లు శ్రీ బుడిజు సుధాకర్‌రెడ్డి, గోపాల్‌రు అయన వాదనను బలపర్చారు. పట్టణ కౌన్సిలర్ శ్రీమతి జాన్‌సమీరేగం కూడా ఆ సైస్ మిల్లుకు అనుమతి నివ్వకూడ దని అనగా, మున్సిపల్ చేర్మన్ శ్రీ బెక్కరి బాలకృష్ణారెడ్డి అదే పట్ల అవశ్యకరమయిన వ్యాఖ్యలు చేసాడు. ఈ వ్యాఖ్యలపట్ల బిజెపి, కాంగ్రెస్, మజ్లిస్ ఇండిపెండెంట్ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు.

చేర్మన్ గూండాలకు తొత్తులుగా వ్యవహరిస్తూ, హిట్లర్‌వన్నా నియంతగా వ్యవహరిస్తున్నారని, మంత్రికి చేర్మన్‌కు ఈ సైస్‌మిల్లు యజమాని ముడుపులు ఇచ్చినందునే ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేసి అనుమతివ్వడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ కౌన్సిలర్లు శ్రీ గోపాల్, శ్రీ బుట్టజు సుధాకర్‌రెడ్డి, భారతీయ జనతాపార్టీ కౌన్సిలర్లు, శ్రీ కె. రాములు, శ్రీ కె. సామన్న, శ్రీమతి జయమ్మ, ఎం.ఐ.ఎం. కౌన్సిలర్ శ్రీ మాజిమీ బేగంలు ఆరోపించారు. ఈ విషయమై వోటింగ్ నిర్వహించాలని ప్రతిపక్ష సభ్యులుకోరగా, అందుకు చేర్మన్ బాలకృష్ణారెడ్డి నిరాకరించారు.

మున్సిపాలిటీలో ఉద్యోగిగా పార్ట్ అసిస్టెంట్ శ్రీ శ్రీనివాస్‌గౌడ్ తన విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని బిజెపి సభ్యుడు శ్రీ కె. రాములు అడిగిన ప్రశ్నకు చేర్మన్ సమాధానమిస్తూ అతను విధులకు సక్రమంగానే హాజరవుతున్నాడని చెప్పగా, అలా జరగడంలేదని గత మూడు నెలల నుండి విధులకు హాజరు కావడంలేదని రిజిస్టర్‌లో హాజరు చేసుకొని హైదరాబాద్‌లో అధికారపార్టీకి చెందిన ఒక మంత్రి ఇండ్లో ఉన్నట్టు నిరూపిస్తానని లేకపోతే తాను రాజీనామా చేస్తానని శ్రీరాములు అనగా, కాంగ్రెస్ కౌన్సిలర్లు శ్రీ గోపాల్, శ్రీమదాకర్‌రెడ్డిలు బలపరిచారు.

బొడ్డి దారేం కొండడు గూండాలు మున్సిపాలిటీలో ఉద్యోగాలు సంపాదించి అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని, ఇదే శ్రీనివాస్‌గౌడ్ ఒక యువతిని కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించాడని ఆ అమ్మాయి తల్లిదండ్రులలో చెప్పినట్ల గానని శ్రీ కె.రాములు అన్నాడు.

పట్టణంలో అనేకఅక్రమనిర్మాణాలు జరుగుతున్నాయని, ఈ నిర్మాణాలగురించి ఎన్నిసార్లు సమావేశం దృష్టికి తెచ్చినా ఎరిగం లేదని కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ గండ బాలయ్య విమర్శించాడు. ఈ అక్రమ కట్టడాలను మున్సిపల్ ఉద్యోగులే ప్రోత్సహిస్తున్నారని అయన ఆరోపించగా ఈ విషయమై చర్యలు తీసుకుంటామని చేర్మన్ శ్రీ బాలకృష్ణారెడ్డి హామీనిచ్చారు. పట్టణంలోని అనేక ప్రాంతాల్లో చెత్తచెదారం పేరుకుపోయి ప్రజల ఆరోగ్యాన్ని క్షీణించే ప్రమాదముందని పట్టణాన్ని పారిశుద్ధ్యంగా ఉంచడానికి కావలసిన నిధులను నియమించి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించవలసిందిగా పలువురు కౌన్సిలర్లు అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

లీజుకు ఇచ్చిన మున్సిపాలిటీ షాపులను కొందరు సబ్‌లీజుకు ఇస్తున్నారని, ఇలా ఇవ్వవచ్చా అని శ్రీ కె. రాములు (బి.జె.పి) అడిగిన ప్రశ్నకు అలా సబ్‌లీజుకు ఇవ్వరాదనీ, సబ్‌లీజుకు ఇచ్చినవారిపై చర్య తీసుకుంటామని చేర్మన్ హామీ ఇచ్చారు.

పి.జి సెంటర్ ఎత్తివేయరాదని కె. పి. కౌన్సిలర్ శ్రీ ఎస్. సాయన్న ప్రవేశపెట్టిన సవరణ తీర్మానాన్ని సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇంజనీరింగ్ కాలేజి ఏర్పాటుపై కూడా ఒక తీర్మానం ఆమోదించే విషయమై ప్రస్తావనకొగా, గతంలోనే ప్రభుత్వం హామీ ఇచ్చి మరచిపోయిందని, తిరిగి మనం డ్రాఫ్టుకం చేద్దామని చేర్మన్ శ్రీ బాలకృష్ణారెడ్డి అన్నాడు.

తరచూ పట్టణంలో ఏర్పడుతున్న విద్యుత్ కొరతకు నిరసనగా ధర్నా చేద్దామని కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీగండ బాలయ్య సూచించగా, అవును, ధర్నా చేయాల్సిందేనని తెలుగు దేశం చెందిన వైస్-చైర్మన్ శ్రీ బాలకృష్ణయ్య అన్నారు. అధికార పార్టీకి చెందిన నాము ధర్నా చేయరాదని చైర్మన్ అనగా, చైర్ లోకో సందర్భంగా మీరు ధర్నాచేశారని కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ యాదయ్య చైర్మన్ వ్యక్తిగత తీసుకుంటారా, కేంద్రప్రభుత్వంపై ధర్నా చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వంపై ధర్నా చేయమని చైర్మన్ అనగా అందుకు కాంగ్రెస్ సభ్యుల్లో ఆగ్రహం తెలుపుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి ఏప్రభుత్వమైనా ధర్నా చేయాల్సిందేనని అన్నారు.

కోరం లేనందువల్ల నిర్ణీత సమయానికి 40 నిమిషాలు ఆలస్యంగా సమావేశం ప్రారంభమయింది. మున్సిపల్ కమీషనర్ శ్రీ సాంబశివప్పను కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

"అలజడి" ప్రారంభం

తమ్మారెడ్డి భరద్వాజ దర్శకత్వంలో నియో ఆర్ట్ క్రియేషన్స్ అందిస్తున్న యువతరం చిత్రం "అలజడి" షూటింగ్ మొన్న 15వ తేదీ ఉదయం ఏ.వి.ఎం చెట్టియార్ హౌస్‌లో వైభవంగా ప్రారంభమైంది.

భానుచందర్, జయచిత్రలు చెప్పిన డైలాగ్‌లతో ముహూర్తం షాట్ తీశారు. ఈ ముహూర్తం షాట్‌కి హీరో సుమన్ తొలి క్లాప్ యివ్వగా, రచయిత వరుచూరి వెంకటేశ్వరరావు కెమెరా స్విచ్ ఆన్‌చేశారు.

ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ జరిగే ఈ చిత్రంలో భానుచందర్, రఘు, రాజేష్, శుభలేఖ సుధాకర్, గిరిబాబు, అహతి ప్రసాద్, కోట, బాలాజీ, బడి తాతాజీ, ఇక్కీమోహన్, కిరణ్ సుమ్బూ, జయచిత్ర, డిస్కోశాంతి, తులసి, అనిత, ఒక ప్రత్యేకపాత్రలో నరేష్ నటిస్తారు.

సంగీతం, విద్యాసాగర్. కటిర్-లాల్, కళ, రాజు, బాల్జీ, శివ, జయ, మురళి, రామయ్య, వెన్నెలకంటి, వంగవందు, భువనచంద్ర, పెరిదండ్ల, సతీష్, సాయినాథ్ ఈ చిత్ర సాంకేతికవర్గం.

ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: రాజేష్, కె.వి. రావు, నిర్మాత: కొదాలి అనిత, సమర్పణ: పి. కల్యాణి, కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: తమ్మారెడ్డి భరద్వాజ.

అనియత విద్యాపథకానికి ప్రజలసహకారం అవసరం

అద్దోని, మే 24:

నిరక్షరాస్యత నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం అనియత విద్యా పథకం ప్రవేశ పెట్టింది. కాని, అది విజయవంతంగా కొన సాగుటకు సర్పంచులు మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులు, ప్రజల సహకారం ఎంతేని అవసరమని కర్నూలు జిల్లా అనియత విద్యా అసిస్టెంటు డైరెక్టరు శ్రీ యస్. వెంకట రామయ్య ఇక్కడ జరిగిన విద్యా బోధకుల సమావేశంలో చెల్లడించారు. శ్రీ యస్. పుల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు.

కర్నూలులో 1000 నాన్ ఫార్మల్ కేంద్రాలున్నాయని అవి నిరక్షరాస్యత నిర్మూలనకు పరప్రసాదమని అయన అన్నాడు. సామాన్యంగా 6 నుండి 11 ఏండ్ల వయస్సు వరకు ప్రాథమిక విద్య నిర్దేశించ బడింది. అంగ చదువు మానుకొన్న వారికి. ఆర్థిక ఇబ్బందుల వలన చదువు మానేసిన వారికి ఈ స్కీం ఉద్దేశించ బడింది. ముఖ్యంగా పొలాల్లో పనిచేసే వారికి ఫ్యాక్టరీలు, సైకిల్ అంగళ్ళు, హోటళ్ళలో పని చేసే వారికి ఈ పథకం చక్కని అవకాశం కల్పిస్తుంది. 2 సంవత్సరాలలో 5వతరగతి పాఠ్య ప్రణాళిక పూర్తి చేయాల్సి ఉంటుంది. పృచ్ఛిలో వైవిధ్యాం కల్గించడానికి ఈ పథకం సహాయ పడుతుంది.

అనియత విద్యాపథకంలో 8మంది సూపర్ వైజర్లున్నారు. జిల్లాలోనుమారు 26వేలమంది లబ్ధిదారులున్నారు. బోధకులు1000మంది ఉన్నారు. బోధకులు. లబ్ధిదారుల నిష్పత్తి 1:25. కర్నూలు జిల్లాలో అక్షరాస్యత 34.59 శాతం, స్త్రీలు 12,02 శాతం పట్టణ ప్రాంతములో 44.86 శాతం, గ్రామీణ ప్రాంతంలో23.5 శాతం అక్షరాస్యులు దేశ జనాభాలో 36,26శాతం అక్షరాస్యులు వారగా, రాష్ట్రంలో 29.4 శాతం మాత్రమే. సమాజానికి అదోని ప్రాంతపు ప్రాంతం నుండి బోధకులు హాజరయ్యారు. 12 నాన్ ఫార్మల్ సెంటర్లకు ఒక సూపర్‌వైజర్ ఉంటారు. నెలకు 4సార్లు తనిఖీచేయాల్సి ఉంటుంది. స్కూలు వదలివేసిన వారిని గమనించి వారిని మళ్ళ విద్యావంతులుగ చేయుటకు బోధకులు కృషి చేయాలని శ్రీవెంకటరామయ్య అన్నాడు.

ఈ కేంద్రాలేగాకనవోదయ విద్యాలయ నేషనల్ అకాడెమ్మీ బసవనాసపల్లి రూరల్ డెవలప్‌మెంటు సొసైటీఆలూరు సొసైటీ ఫర్ సోషియల్ ఎడ్యుకేషన్ అండ్ వాలంటరీ యాక్షన్, వెలుగోడు పాపులేషన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ సెంటర్ ఆలూరు ఇంటిగ్రేటెడ్ రూరల్ అభివృద్ధి సొసైటీ వెలుగోడు యూనివర్సల్ సొసైటీ వంటి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ సంస్థలతో సహకరించుటకు హామీ ఇవ్వడం జరిగింది.

ప్రభుత్వం అర్థంపెట్టే ప్రతి పైసా నిరూపయోగం కారాదని ప్రభుత్వ అనియత విద్యాపథకం చక్కగా నడచుటకు సర్పంచులు, మండలాధ్యక్షులు ప్రజలు సహకరించాలని, వారు కూడ కేంద్రాలను అప్పుడప్పుడు తనిఖీ చేయాలని, వాటి సక్రమ నిర్వహణకు దోహదపడాలని జిల్లా అనియత విద్యా అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ యస్.వెంకట రామయ్య అన్నాడు.

సమావేశంలో పాల్గొన్న బోధకులు, తమకు జీతంగా రూ.105 కిరసనాయిలకు ఖర్చు రూ.23 ఇస్తున్నారని ప్రతినెల సక్రమంగా జీతాలివ్వాలని, తమ జీతాలు పెంచాల్సిన అగత్యత ముందని వారన్నాడు. (కం)

కోడూరులో గంగ జాతర

డైల్వేకోడూరు, మే 24:

స్థానికంగా జరిగే జాతర ఒక ప్రత్యేకతను సంతరించుకొంటుంది. గంగజాతర మూడు రోజుల ముందు, దున్నపోతును పట్టి గ్రామంలో ప్రతి ఇంటికి త్రిప్పుతాడు. దానివెంట ఘటం కుండలో ప్రతి ఇంటివారు, భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పిస్తాడు. మూడవ రోజు బుధవారం రాత్రి గంగమ్మ విగ్రహాన్ని కుమ్మరి వంశస్థులు, శాస్త్రోక్తంగా తయారుచేసి, అలంకరణ చేసి, గురువారం తెల్లవారక ముందే దేవిని అలంకమ్మ గుడి వద్ద నుంచి గంగమిట్ట వరకు ప్రత్యేకంగా అలంకరించిన గుడిలోకి తీసుకువస్తాడు. ఈ సందర్భంగా గ్రామ దేవతకు, ఎదురుగా కుంభం పోసి, మొక్కుబడి వున్నవారు, మూగ జీవాలని బలిస్తాడు. దీనిని ఎడుగు సమ్మం అంటారు. ప్రతి సంవత్సరం, కొన్ని వందల పైగా మూగజీవాలు జాతర పేరుతో బలి అవుతుంటాయి.

గంగమ్మ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గుడిలోకి చేరగానే ఉలవలు, అన్నం కుంభంగా దేవత ఎదుటపోసి, మరొక మూగజీవాన్ని అక్షణం దేవతకు బలియిస్తారు. మరుసటిరోజు తెల్లవారుజామున అనగ శుక్రవారంతదయం వరకు వేలాదిమంది భక్తులు భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతను కొలుస్తారు.

కాగా గురువారం ఉదయం అర్థరాత్రి దాటిన తర్వాత జాతరకు మొదలెట్టి గ్రామంలో ఇంటింటా తిప్పిన పోతును బలిస్తాడు. తదుపరి పొలిపోతు గంగమ్మను బూరు మాటలు తిడుతూ రేవుకు సాగనంపుతాడు. రేవుకు సాగనంపే కార్యక్రమంలో జాతర ముగుస్తుంది.

ఈ జాతర నిర్వహించడం వల్ల గ్రామంలో అంటువ్యాధులు రాకుండా ఉంటాయని పొలిపోలాల్లో తిరగడం వలన పొలాల్లో పంటలు బాగా పండుతాయని ఇక్కడి ప్రజల విశ్వాసం

పసుపు కుప్పలు దగ్ధం

విజ్వేలి మండలంలోని రాజగుంట గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి సుమారు 20వేల నష్టం జరిగిందని ఆ గ్రామ ఉపసర్పంచ్ శ్రీ ఎం. కనకరాజు తెలిపాడు.

పసుపుకుప్పలపై పసుపుతో కప్పి ఉంచారని, అక్కడ వున్న పిల్లలు దీనిని బాగేందుకు తీసుకపోతూ వుండగా ఆ కుప్పలపైంది కుప్పలు రగులుతున్నాయని ఉప సర్పంచ్ తెలిపాడు. (కం)

బాలిక కిడ్నాప్

ఆలూరు, మే 24:

కర్నూలుజిల్లా ఆలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని పెద్దహోతూర్ గ్రామానికిచెందినదోయనమహ దేవమ్మ(14)ను హాలహర్వి – హర్లగేరి గ్రామాలమధ్య వెలుతుండగా అదే గ్రామానికి చెందిన 7మంది వ్యక్తులు కిడ్నాప్ చేశారు. మహాదేవమ్మ తన తల్లిదండ్రులతో కలిసి పెళ్ళి తాంబూలం పంచడానికి తమదని వారు దారిన తల్లిదండ్రులకు మార్గ మధ్యలో తగవులాడుకున్నారని దాంతో తెచ్చిపోయిన వ్యక్తులు కిడ్నాప్ చేయ్యలకు పాల్పడ్డారని దారిన తల్లిదండ్రులు ఇచ్చిన పిర్యాదు ప్రకారం పోలీసులు తెలిపారు. కిడ్నాప్‌కు గురయినబాలికతో పాటు 7 మంది వ్యక్తులకోసం తీవ్రంగా గాలిస్తున్నామని, కేసుదర్యాప్తు చేస్తున్న ఎస్. ఐ. తెలిపారు (కం)

అప్రెంటిస్ లంటే అంత చులకనా?

రామగుండం, మే 24:

రామగుండం డివిజన్‌లోని భూగర్భగనుల్లో పనిచేస్తున్న బదిలీకి చెందిన ఫిట్టర్ ఎల్‌క్ట్రిషియన్ తదితర అప్రెంటీసుల పట్ల నిర్లక్ష్యతేనే యాజమాన్యం నిరంతరం దోరణిని అవలంబిస్తుందని రాష్ట్ర టెక్నికల్, స్టూడెంట్స్ యూనియన్ కమిటీ సభ్యులు శ్రీ జి. ఆనంద్ మీడియా పత్రికా ప్రకటనలో ఆరోపించారు.

అప్రెంటీస్ మొదటి సంవత్సరం వారికి కేవలం గనుల్లో పనులను పరిశీలించడం. సీనియర్ కార్మికులు వీరికి మానవలు యివ్వాల్సి వుండగా మొదటి సంవత్సరం నుండే వీరిచేత గొడ్డు చాకిరి చేయించుకొంటున్నారని 35 నుంచి 50 కిలోల బరువు సామానులను గనిపై నుంచి లోపలికి మోయిస్తున్నారని అప్రెంటీస్ లంటే వారిని రాండీ బంధువులుగా చూస్తున్నారని, ఇది బాలల అన్యాయమని, దీనిపై ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని శ్రీ జి. ఆనంద్ విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ పరిశోధన సలహాసంఘ సభలు

మహబూబ్‌నగర్, మే 24:

మహబూబ్‌నగర్ జిల్లా పాలెంలో ప్రాంతీయ వ్యవసాయపరిశోధన కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ యం. నాగేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో దక్షిణ తెలంగాణా మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘ సమావేశం ఈ నెల 2, 3 తేదీలలో జరిగింది.

ఈ సమావేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, రాష్ట్ర వ్యవసాయాధికారులు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

విదేశాల్లో, దూరంగుండు, పరిశ్రమల్లో, ఇతర మండలాలు మండలం మండలం పరిశోధన పరిశీలనకు పరిశ్రమలకు పంపిన శాస్త్రవేత్తలు సమావేశంలో నివేదించారు.

చివరిగా విస్తరణ విభాగ అధికారి డాక్టర్ కె. సీతారామారెడ్డి వందనసమర్పణలో సమావేశం ముగిసింది.

కర్తవ్య నిర్వహణే జన్మకు సార్థకం

శ్రీశైలం, మే 24: (నవవార్త) : జ్ఞానసముపార్జనకొరకు పశుపక్ష్యాదులకు లేని అవకాశమును భగవంతుడు మానవులకు కల్పించాడని, పశువులు చేయు పని, మానవుడు చేయు పని ఒక్కటే అయినా పశువులకు లేని అవగాహన శక్తిని అవగా మాట్లాడుట, తెలుసుకొనుట, గ్రహించుట మున్నగు శక్తులను భగవంతుడు మానవునకు ప్రసాదించిన వరాలు. ఈ భూమిమీద మానవుడిగా పుట్టడము గొప్ప అదృష్టం. అట్టి మానవ జన్మను పొందినందుకు సత్కర్మలు, సత్కార్యములు చేయుట, సత్యాశ్రయములు పలుకుట, సత్యాంగత్యము చేయుట మున్నగు పని చేస్తూ ఎవరి ధర్మాలవారు విధిగా ఆచరించాలని శృంగేరి పీఠాధిపతి భారతీతీర్థ స్వామి అన్నారు. జ్ఞాన సముపార్జనకు బహుబంధాలను ఎక్కువ పెంచుకోకుండా భగవంతుడివి ఏకాగ్రతతోను, చిత్తశుద్ధితోను, సత్సంకల్పంతోనూ ధ్యానిస్తూ వారి వారి పనులు సక్రమంగా నిర్వహిస్తే సర్వప్రజలు యావత్సమస్త సుఖశాంతులతో నుండునని అపుడే స్వర్గ సౌఖ్యాలను మానవుడు పొందగలడని ఆయన అన్నారు.

స్వార్థముతోనూ, అసూయా ద్వేషములతోను, అనుమానాలతో నుండి వారి వారి ధర్మాలను వీడి క్షణంతో కూడుకొన్నప్పుడు ప్రపంచంలో సుఖశాంతులు తక్కువై కరువుకాటకా లేర్పడి, అన్నమోరామచంద్రాయని అలమటిస్తూ ఒకరి నొకరు చంపుకుంటూ భతావహాలై వ్యసనాలకులోబడి సుఖశాంతులు లేక బ్రతుకుదురని అట్టి బ్రతుకు వ్యర్థము అని చెప్పారు.

స్వార్థమును విడనాడి, వ్యసనాలకు లోనుకాకుండా భగవంతుని ధ్యానిస్తూ దర్మచింతనతో ధర్మశాస్త్రములు నాచరిస్తూ అతిథి, అభ్యాగతులను సేవిస్తూ వుండిన అప్పుడే మానవజన్మకు సార్థకత అన్నారు.

రాముడు, కృష్ణుడు, శివుడు అని వివిధ పేర్లతో భగవంతుడిని సేవిస్తున్నాము. కాని భగవంతుడొక్కడే. అనేక రూపాలలో, అనేక పేర్లతో సేవించినా, అంతా ఒక్కటే. కావున ప్రతి ఒకరూ వారి వారి ధర్మాలను అనుసరిస్తూ భగవంతుడిని ధ్యానించినపుడే మానవ జన్మకు సార్థకము కలుగుతుందని శ్రీ శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ స్వాములవారు శ్రీశైలం ప్రాజెక్టులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయమునందు ఉపన్యసించిరి.

శ్రీశైలం, శ్రీశైలం ప్రాజెక్టులోని ప్రజలు, ప్రాంతము సుఖశాంతులతో నుండుటయే శ్రీ టి. విశ్వనాధశాస్త్రి (రోడ్డు ఎస్.ఇ.) శ్రీ కామేశ్వరరావు (ఎస్.ఇ.) డా. సూర్యనారాయణ, డా. బాలకృష్ణారెడ్డి, శ్రీ పోలారి సుబ్బారావు, శ్రీ అశ్వత్థనారాయణగారలు శ్రీ స్వామివారిచేత శ్రీ శారదా చంద్రమౌళీశ్వర పూజలు చేయించిరి.

శ్రీశైలం, శ్రీశైలం ప్రాజెక్టు ప్రాంతములలోని ప్రజలు సుఖశాంతులతో నుండుటకు, సుభిక్షంగా నుండుటకు, శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ స్వాములవారిచే శ్రీ శారదా చంద్రమౌళీశ్వర పూజలు చేయించుటకు ఆహ్వానించిన వారికి, కార్యక్రమాలను ఏర్పాటు చేసిన వారికి, శ్రీశైల ప్రాంత ప్రజలందరు గూడా సుఖశాంతులతో నుండాలని శ్రీ స్వామివారు తమ అనుగ్రహ సంభాషణలో ప్రసాదించినారు.

రాజీవ్ చుట్టూ అత్యాశాపరులు

న్యూఢిల్లీ, మే 24:, రాజీ[illegible] గ్రంథంలో వివరించారు.

రాజీవ్‌గాంధీ విధానాలు విదేశ పెట్టుబడులతో రాజకీయాలతో, దేశీయ విధానాలు, మానవ వనరుల అభివృద్ధి రాజీవ్ కృషి, ఆర్థికాభివృద్ధికి [illegible] పరిశ్రమలు, కళాసంస్కృతుల పోషణకు రాజీవ్ చేసిన కృషి గురించి ఆమె తన గ్రంథంలో వివరించు చేశారు.

దేశ అంతరంగిక వ్యవహారాలలో శ్రీ రాజీవ్ కొత్త పరవడి తెచ్చారని, పంజాబ్, అస్సాం, మిజోరం, డార్జిలింగ్ సమస్యల నిత్యత పరిష్కారానికి ఆయన మార్గాలను అన్వేషించారని ఆమె పేర్కొన్నారు. శ్రీ రాజీవ్ గాంధీ అనుసరించిన విదేశాలు ఎక్కువగా పూర్తి ఫలితాలను యివ్వకపోయినప్పటికీ, అవి నిశ్చయంతమైన చర్యలేనని ఋజువయ్యాయన్నారు.

ఆత్యాంతిక నిర్లక్ష్యాలు కంటే దీర్ఘకాలిక విధానాలను శ్రీ రాజీవ్ గాంధీ ప్రారంభించారని డాక్టర్ పేర్కొన్నారు.

కేంద్రాధికారాన్ని పెంచటంలో శ్రీమతి ఇందిరా గాంధీ తప్పుచేశారు. తన చేరు ప్రతిష్టలమీద కాంగ్రెస్ పార్టీని అధారపడేట్లు చేశారు. రాజీవ్ గాంధీ అలా చేయలేదు. కాంగ్రెస్ పార్టీని స్వీయప్రతిష్టకు వాడుకొనలేదు అని ఆమె పేర్కొన్నారు.

అశ్లీల సాహిత్యం

బూతుపుస్తకాల స్వాధీనం

అదోని, మే 24:

అదోని బస్‌స్టేషన్‌లోగలదుకాణంపై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యస్. వెంకటరెడ్డి దాడిచేసి అశ్లీలసాహిత్యం బూతుబొమ్మలుగల పుస్తకాలు (రెండు బస్తాలు) స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈనెల 17 సాయంత్రం ఇదువురిని అరెస్టు చేసినట్లు తెలిసింది. (కం)

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ వెంకటరామయ్య?

న్యూఢిల్లీ, మే 24:

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి శ్రీ ఇ.యస్.వెంకటరామయ్యను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించవచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న శ్రీ ఆర్.ఎస్.సభ్ "అంతర్జాతీయ న్యాయస్థానానికి ఎన్నిక కావటంతో ప్రధాన న్యాయమూర్తి పదవిని అయన త్వరలో వదిలిపెట్టనున్నారు.

నిజ్లా పర్యటన నుంచి రాష్ట్రపతి శ్రీవెంకటరామన్ తిరిగివచ్చిన వెంటనే శ్రీ వెంకటరామయ్యను నియమిస్తారని అనుకుంటున్నారు. ఈ నియామకంలో కేంద్ర మంత్రివర్గం సీనియారిటీ పద్ధతిని పాటించింది. కాని శ్రీ వెంకట్రామయ్య ఇంకొక ఆరు నెలల్లో పదవీ విరమణ చేస్తుండటంతో అయన ఆరు నెలలపాటు మాత్రమే ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించవలసిఉంటుంది.

అటువైపు ఏళ్ళ శ్రీ వెంకటరామయ్య పత్రికా స్వేచ్ఛని సమర్థించే వ్యక్తి పత్రికా స్వేచ్ఛపైన అయన చెందు పుస్తకాలనుకూడా రచించారు. అయన తన తీర్పులలోకూడా పత్రికలకే మద్దతును ఇస్తూ వచ్చారు. అయన ఇటీవల ఇచ్చిన తీర్పులో హ్యాస్ ప్రింట్‌పై కట్టడ్డు సంగతిన్ని విరించిన ప్రభుత్వ చర్యను తీవ్రంగా విమర్శించారు.

పత్రికా స్వేచ్ఛకు అది గొడ్డలిపెట్టు అని తీర్పులో పేర్కొన్నారు. కేంద్రేళ్ళ క్రితం ఢిల్లీలోని "ఇండియన్ ఎక్స్ ప్రెస్" భవనాలను కూలదోయాని "ఢిల్లీ డెవలప్ మెంట్ అథారిటీ" (డిడిఎ) ప్రయత్నాలను కూడా అయన నమ్ము చేశాడు.

కాని ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా తీర్పు చెప్పడానికి అయన ఇష్టపడలేదని కొందర్ న్యాయనిపుణులు తెలిపారు. సాధారణంగా వరకూ ప్రభుత్వాన్ని సమర్థించడానికే ప్రయత్నిస్తారని వారు అన్నారు. ఇటీవల న్యాయమూర్తుల బదిలీ కొలీజియం న్యాయసంఘం సంహారంలోనూ అయన ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించిన విషయాన్ని వారు గుర్తుచేశారు.

కాని మొత్తానికి శ్రీ వెంకటరామయ్యలో తీర్పు నివ్వడంలో పక్షపాత ధోరణి లేదనేవిషయాన్ని అందరూ ఒప్పుకుంటారు. కేసులకు తీర్పు నివ్వడంలోకూడా అయన జాప్యంచేయ్యరు. వీంలో అయన పదవీదార్యతలు చేపట్టిన వెంటనే సుప్రీంకోర్టులో కేసులు త్వరగా పరిష్కారమవుతాయని ఆశించవచ్చు.

కొద్ది సంవత్సరాల క్రితం న్యాయమూర్తుల జీతాలను పెంచినందుకు అయన బహిరంగంగా తన అయిష్టతను వెల్లడిచేశారు. కోర్టు లాయర్లు తీసుకొనే ఫీజుపైన కూడా ఆంక్షలు విధించాలని అయన అభిప్రాయం.

కర్నాటకలోని ఒక పేద కుటుంబంలో జన్మించిన శ్రీ వెంకట్రామయ్య నిరాడంబర జీవి. అయన సంస్కృత పండితుడు కూడా. కర్నాటక హైకోర్టు జడ్జిగా వున్న ఇతను 1979లో సుప్రీంకోర్టు జడ్జిగా నియమితులయినారు.

'సావిత్రి' జలప్రవేశం

విశాఖపట్నం, మే 24: విశాఖపట్నంలోని హిందుస్థాన్ నౌకా నిర్మాణ సంస్థ పోర్బర్ రక్షణ నౌకాదళం కొరకు నిర్మించిన కోస్తా గస్తీ నౌక ఐ. ఎన్. ఎస్. సావిత్రికి కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖా మంత్రి శ్రీ బ్రహ్మదత్ సతీమణి శ్రీమతి ఉషాదేవి నేటి ఉదయం జలప్రవేశ మహోత్సవం జరిపారు. మంత్రి శ్రీ బ్రహ్మదత్ ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఐ. ఎన్. ఎస్. సావిత్రి భారతదేశంలో నిర్మించిన ప్రప్రథమ యుద్ధనౌక. పోర్బర్ రక్షణ నౌకాదళం వారు, హిందుస్థాన్ నౌకా నిర్మాణ సంస్థకి నాలుగు యుద్ధ నౌకలు నిర్మించటానికి ఆర్డరు ఇచ్చారు. వీటిలో ప్రప్రథమంగా నిర్మించిన నౌక ఐ. ఎన్. ఎస్. సావిత్రి.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీ బ్రహ్మదత్ ప్రసంగిస్తూ చమురు, ఖనిజ వాయువుల సంస్థ నిర్మాణ ప్రదేశాలకు భద్రత చేయార్చే బాధ్యత నౌకాదళంపై వుందని, ప్రస్తుతం జలప్రవేశం చేయించిన కోస్తా గస్తీ నౌక ఐ. ఎన్. ఎస్. సావిత్రి చమురు ఉత్పత్తి కేంద్రం, బాంబేహైవద్ద బాధ్యతల్ని స్వీకరిస్తుందని అన్నారు. జాతీయ పునర్నిర్మాణంలో భారత నౌకా నిర్మాణ కేంద్రం, పోర్బర్ రక్షణ నౌకాదళం, చమురు ఖనిజ వాయువుల సంస్థల పరస్పర సహకారం ఎంతైనా అవసరమని కూడా మంత్రి తెలియజేశారు. నౌకా నిర్మాణ కేంద్రం బ్రిగేడియర్ శ్రీ సతీష్‌చంద్ర, తూర్పు నౌకాదళ సిబ్బంది వైస్ అడ్మిరల్ శ్రీ ఎల్. రామదాస్ కూడా సభలో ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో మాట్లాడుతూ శ్రీ బ్రహ్మదత్ ఈ గస్తీ నౌకలు 'బొంబాయి హై' లాంటి తీరప్రాంత పెట్రోలియం నిర్మాణ కేంద్రాలకు రక్షణ కల్పిస్తాయని అన్న

విద్యాశాఖ నిర్ణయంపట్ల జనతాదళ్ హర్షం

హైదరాబాద్, మే 24:

ఉపాధ్యాయులను యీ నెల 25న జరిగే కౌన్సిలింగ్ పరీక్షద్వారా రిక్రూట్ చేయాలని విద్యాశాఖ నిర్ణయించినందుకు జనతాదళ్ కార్యదర్శి శ్రీ రామబ్రహ్మం. కార్యవర్గసభ్యుడు శ్రీ మాధవరావు తమ హర్షం వెలిబుచ్చారు. జిల్లా పరిషత్ అధికారుల యిష్టానిష్టాల ప్రకారంగా ఉపాధ్యాయులకు కలిగే నష్టాన్ని నివారించడానికి యీ నిర్ణయం తోడ్పడుతుందని సూచించారు.

సమాధాన పత్రాలకు కోడ్ నెంబర్లు యివ్వాలని, స్పాట్ వాల్యుయేషన్ జరిపించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. డిక్టేషన్, వాల్యులేషన్ విద్యాశాఖలో సంబంధంలేని వేరే సంస్థకు అప్పగించాలని సూచించారు.

సర్వీస్ కమిషన్ పరీక్షలు

ఎ.పి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ యీ నెల 30,31, తేదీలలో నిర్వహించే గ్రూప్-2(బి) గ్రూప్4పరీక్షలకు హాల్ టికెట్లు పంపబడినవి. అందని వారు 25-27 తేదీలలో కమిషన్ కార్యాలయానికి వచ్చి పూర్తి వివరాలు దరఖాస్తు ఇవ్వాలని కమిషన్ కార్యదర్శి కోరుతున్నారు.

వేసవి ప్రత్యేక బస్సులు

ఆర్. టి. సి 400పైగా వేసవి ప్రత్యేక బస్సులను యీనెల 6 నుంచి 17వరకు నడిపింది. ప్రత్యేక రిజర్వేషన్ కౌంటర్లు గౌలిగూడా వద్ద తెరవబడి.

బహుజన సమాజ్ పార్టీ

ఆంధ్రప్రదేశ్ బహుజన సమాజ్ పార్టీకి ప్రారంభోత్సవం జూన్ 4న జరుగుతుంది. విశాఖపట్నాల అవధులలో శ్రీ కన్షరాం ప్రారంభంచేస్తారు. అహ్వాన సంఘం శ్రీ ఎ. రమవీరవందర్ చెయిర్మన్‌గా ఏర్పాటయినది. ఒక ప్రవర విభాగం సౌకర్యాల కల్పన సంఘం, వంటిల్ల కమిటీలు కూడా ఏర్పాటయినాయి.

పంచాయతీరాజ్ ఉద్యోగుల ఉపాధ్యాయులవేతనాలు

1986 పేస్కేళ్ళలో రాష్ట్రములో పంచాయతీరాజ్ సంస్థలలో పని చేయు ఉపాధ్యాయుల వేతన నిర్ణయములు పూర్తిచేయు గడువును జూలై 31 వరకు పెంచుతూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీచేసినట్లు పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంటు ఆంధ్రరాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సుధాకర్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

అర్హత కలిగిన పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు 1986 పేస్కేళ్ళలో 10,15 మరియు 22సం.లలో ప్రమోషన్ స్కేళ్ళు ప్రకటించారనిఅ పేరకు తక్షణమే ఉత్తర్వులు యివ్వాలని భాషా పండితులను ప్రత్యేక టి.జి.టి.లకు రెగ్యులర్ స్కేళ్లు వర్తింపచేస్తూ, తక్షణము ఉత్తర్వులు జారీ చేయాలనివారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అగ్ర రాజ్యాల వార్తా సంస్థల మధ్య ఒప్పందం

న్యూయార్క్, మే 24:

విశాలమైన ప్రాతిపదికపై వార్తల్ని పోటాపోటీ పరస్పరం అప్పు పుచ్చుకునేందుకై సోవియట్ వార్తా సంస్థ 'టాస్' అమెరికా వార్తా సంస్థ అసోసియేటెడ్ ప్రెస్ (ఎ.పి.)ల మధ్య ఒక ఒప్పందం కుదిరింది.

ఐదేళ్ళ కాల పరిమితిగల ఈ ఒప్పందం ప్రతి సంవత్సరం తన పరిధుల్ని విస్తృత పరచుకొంటుంది.

ఒప్పందంపై టాస్ డైరెక్టర్-జనరల్ విలెనిన్ క్రావచెంకో, ఎ. పి. అధ్యక్షుడు టాయిన్ బొకార్డి సంతకాలు చేశారు.

ఎన్నో పరిస్థితుల్లోనూ సోవియట్ అమెరికాల మధ్య సత్సంబంధాలకై జరిగే కృషిలో పరస్పర విశ్వాసాలకు విఘాతం జరగలేదన్న బొకార్డి మాటల్ని 'టాస్' ఈ సందర్భంగా గుర్తుచేసింది.

కార్మికుల ప్రదర్శన

ఆదోని, మే 24:

ఆదోని పట్టణమునందు భారత కార్మిక సంఘం సమాధ్య అధ్వర్యంలో గొప్ప ప్రజా ప్రదర్శన జరిగింది.

ఈ ప్రదర్శనలో, ఎక్కడ కాల్పులప్పుడు పోలీసు హత్య లేవని, 'ఎదుట కాల్పులను ఆపివేయాలని' కర్ణాటక ప్రాంతాల చట్టాన్ని ఎత్తి వేయాలని, రెగ్యులేషన్ 1970 (1)ను రద్దు చేయరాదని కామ్రేడ్ కనకమ్మ, కామ్రేడ్. గోవర్ధన రెడ్డి (సి. డి. యస్. యు) కామ్రేడ్ వి. అన్నయ్య కోరారు. అనంతరం వాడ్ బర్. డి. శ్రీ మె మెమొరాండం సమర్పించారు.

అనంతరం జరిగిన సభలో సైక్స్ సైర్స్ వర్కర్స్ యూనియన్ వైస్ ప్రసిడెంట్ శ్రీ నేతప్ప, ఆదోని కాటన్ స్పిన్నింగ్, మరియు ఆయిల్ మిల్స్ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ శ్రీ రామాంజనేయులు, ఇ. యస్. టి. యు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఉరుకుందప్ప తదితరులు ప్రసంగించారు. (కం)



మానవ హక్కుల కమిషన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 24: సుప్రీంకోర్టు స్థాయిలో మానవహక్కుల కమిషన్ ఏర్పాటు కావాలని, సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ వి.ఆర్. కృష్ణయ్యర్ పేర్కొన్నారు.

నాగార్జున యూనివర్సిటీ అధ్వర్యాన ఏర్పాటైన సమావేశంలో సోమవారం శ్రీమతి పి. సత్యవతిదేవి స్మారకోపన్యాసంగా మానవహక్కుల స్థాయి అనే అంశంపై ప్రసంగిస్తూ, సుప్రీంకోర్టుకు గల సర్వాధికారాలు కమిషన్‌కు వుండాలని, ఏ ఒకరిద్దరితోనో గాక, న్యాయ వ్యవస్థకు చెందిన ప్రముఖులైన వలువురితో కమిషన్ ఏర్పాటు కావాలని, దేశమంతటా తిరిగి మానవ హక్కుల రక్షణకు నిలబడాలని ఆయన సూచించారు.

అదే విధంగా స్వతంత్ర సామాజిక కార్యావరణ సంస్థలు ముందుకు వచ్చి మానవహక్కులకోసం పోరాడాలని, దళిత,ఆదివాసి, మహిళా సంస్థలు అందుకు ఆయుత్తం కావాలని ఆయన అన్నారు.

రాజకీయ పార్టీలు పార్టీ ప్రణాళికల్లో మానవహక్కుల పరిరక్షణం మొదటి అంశం కావాలని ఆయన అన్నారు.

మానవహక్కుల్లో భాగంగా మహిళల హక్కులను ప్రధమంగా ప్రస్తావిస్తూ, ఎంతో సాంస్కృతిక వారసత్వం గల ఈ దేశంలో మహిళకు తగిన స్థానంలేదని, పట్టేపుట్టక ముందే లింగభేదాన్ని తెలుసుకొని ఆడ శిశువులను హతమార్చడం సాధ్యమేస్తున్నారని, ఎవక్క పేరిట ఇది మానవ హక్కుల ఉల్లంఘనయేనని జస్టిస్ కృష్ణయ్యర్ అన్నారు.

కర్ణాటకలో హరిజన బాలికలను దైవానికి అర్పించడం పేరిట వ్యభిచారిణులుగా తయారుచేస్తున్నారని, మధ్యప్రదేశ్‌లో గిరిజన బాలికలను బహిరంగంగా అమ్ముతున్నారని, రాజస్థాన్‌లో భర్త పోయిన మహిళలను 'సతి' పేరిట బ్రతక నివ్వడం లేదని అంటూ, మహిళల హక్కుల కోసం భరతమానవాళి ముత్తం పోరాడాలని ఆయన అన్నారు.

ప్రభుత్వాలకు మహిళల గోడు పట్టడంలేదని, ఎన్నో చట్టాలు ఉన్నా అమలు పరచడానికి ముందుకు రావడం లేదని,ఒక మహిళ ప్రధానిగా ఉన్నప్పుడే మహిళల విషయం పట్టలేదని ఆయన అన్నారు.

అస్పృశ్యుల్లో వాటా కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ఒక అడుగు ముందుకు రావడాన్ని ఆయన ప్రశంసించారు.

న్యాయ వ్యవస్థ పతనమవుతున్నదని, అంటూ, జడ్జీలు"సతి"పై విచారణలో పరిశీలనకు ఒక యంత్రాంగం ఏర్పడాలని, జడ్జీలు కూడా సమాజానికి జవాబుదారీ కావాలని ఆయన అన్నారు. న్యాయాధికారుల క్రమశిక్షణా సంఘం అమెరికాలో వున్నదని ఆయన చెప్పారు.

న్యాయవ్యవస్థలో సంస్కరణల కోసం ఏ ఒక్క జడ్జి ఒక్కరోజైన వెచ్చించకపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

మీకు ఇష్టమున్నా లేకపోయినా మీరంతా నక్సలైట్లలో చేరిపోక తప్పని పరిస్థితి ఏర్పడవచ్చునని ఆయన వ్యాఖ్యానించారు.

సామూహిక మానవరంగాలు, లాక్ ఏర్పాట్లో చిత్రవధలు జరుగుతూ వుంటే మానవహక్కుల ప్రస్తావనకు తావు ఏది అని ఆయన అన్నారు.

ఎన్.ఎమ్.ఆర్.ల తొలగింపు

మిర్యాలగూడ, మే 24:

రాష్ట్ర పిటిపాడుదల అభివృద్ధి సంస్థ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న 62 మంది ఎన్ఎంఆర్ కార్మికులను సంస్థ ఉద్యోగాల నుండి తొలగించినట్లు తెలిసింది.

మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని నాగార్జునసాగర్, మిర్యాలగూడ, నల్గొండ పట్టణ డివిజన్‌లలో సుమారు 3 నుండి 5 సంవత్సరాలు యన్‌యంఆర్. కార్మికులైన ఎలక్ట్రిషియన్లను, మోటార్‌పంపు ఆపరేటర్లు, పిట్టర్లు, లస్కర్లు సుమారు 150మంది ఉన్నారని. అందులో 62 మంది పర్మనెంట్ ఉన్నారని వారిని తొలగించవలసినదిగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాలు జారీచేశారు. రెగ్యులర్ అయిపోతామనే ఆశతో ఉన్న ఎన్ఎంఆర్. కార్మికుల తొలగింపు ఉత్తర్వులు అందడంతో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. డివిజన్ పరిధిలో నాగార్జునసాగర్ ఎడమ కాల్వ క్రింద తొమ్మిది ఎత్తిపోతల పథకాలను నిర్వహిస్తున్నారు. అంతేగాక నల్గొండ డివిజన్‌ల క్రింద జిల్లాలో 300 బోరింగు బావుల త్రవ్వకం పనికూడా చేపట్టి ఉన్నారు. ప్రస్తుతం డివిజన్‌లో ఉన్న పనివారం దృష్ట్యా తొలగింపబడ్డ యన్‌యంఆర్, సిబ్బంది అవసరమం టారని, తొలగించడం అక్రమమని యన్‌యంఆర్ కార్మికులంటున్నారు. ఒకవైపు మూడు, ఆయిదు సంవత్సరాల సర్వీసు పూర్తిచేసుకొని ఉండగా ఇలా అక్రమంగా తొలగించడం అన్యాయమని వారు అన్నారు.

ఇ.ఇ. సస్పెన్షన్

స్థానిక నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ గోపాలరావును రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. గత అక్టోబరు క్రితం విలేకరి ప్రాజెక్టునుండి ఇసుకదిక్కి బదిలీఅయి వచ్చిన శ్రీ గోపాలరావును సస్పెన్షన్ ఉత్తర్వులో. చీఫ్ ఇంజనీర్ మెమో మేరకు సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులోఉన్నట్లుతెలిసింది. ఏ కుంభకోణంలో భాగంగా సస్పెన్షన్ చేసింది ఇంకా తెలియలేదు. (స.వా)

రంగనమూరు, మే 24:

రంగనమూరు మండలంలోని నిదనవాడ గ్రామంలో రక్షిత మంచినీటి పథకం మంజూరయినప్పటికీ బిరబరకు పని ప్రారంభించబడలేదని నిదనవాడ సర్పంచ్ శ్రీ ప్రసాదరెడ్డి అన్నారు.

హింసకు ప్రతిహింస సమాధానం కాదని వందదేశాల్లో ఉరిశిక్షలు ఇంకా అమలులో వుండగా 80 దేశాలు రద్దు చేసాయని ఆయన అన్నారు,

పంజాబ్ వ్యవహారంపై 24 చట్టాలు తేగా, అవన్నీ మానవహక్కులను ఉల్లంఘించేవని జస్టిస్ కృష్ణయ్యర్ అన్నారు. 59-వ రాజ్యాంగ సవరణను మించిన దారుణం మరొకటి లేదని, ప్రభుత్వం ఆ సవరణ అమలుకు మాత్రం ముందుకు రాకపోవడం సార్వజనీయమని, వచ్చే ప్రభుత్వం కూడా అలాగే నిలబడుతుందని ఆశిద్దామని ఆయన అన్నారు.

లండన్‌లో 'హెలియన్‌కార్పస్'కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తారని ఆయన అన్నారు.

అడవుల రిజర్వేషన్ పేరిట అడివాసీలను అక్కడ జీవించనివ్వడంలేదని, శేషలలో గిరిజనులకు భూములు బదలాయింపుపై 76లో చట్టం తెచ్చి ప్రభుత్వం అమలుపరచలేదని అడవులు పోయి కాలనీలు, కొత్తపట్టణవాడలు వచ్చాయని, బ్రతికే హక్కు అంటే బతుకు తెరువు హక్కు కూడా ఉన్నదనేది గ్రహించాలని జస్టిస్ కృష్ణయ్యర్ అన్నారు.

పెట్టేచారిత విధానానికి వ్యతిరేకంగా స్వామి అగ్నివేష్ ఆందోళన చేస్తూ, సుప్రీంకోర్టు తీర్పు అమలు పరచాలన్నందుకు ఆయన్ను తీసుకొని పోయి రాజస్థాన్ ప్రభుత్వం అరెస్టు చేసిందని, ఇదే మనముందున్న పరిస్థితి అని ఆయన వ్యాఖ్యానించారు.

రిజిస్ట్రార్ శ్రీ దక్షిణామూర్తి స్వాగతం పలికారు. వైస్ చాన్సలర్ ప్రొ. రామకోటయ్య అధ్యక్షత వహించారు. దాత, న్యాయవాది శ్రీ సత్యనారాయణ కూడా వేదికపై ఉన్నారు.

హుస్నాబాద్ బస్సుకు ప్రారంభోత్సవం

చేర్యాల, మే 24:

జనగామ నుండి చేర్యాల ద్వారా హుస్నాబాద్ వెళ్ళే ఆర్టీసీ బస్సును రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ తోట సుబ్బారావు చేర్యాల కొత్త బస్ స్టేషన్‌లో ప్రారంభించాడు. చేర్యాల ఎమ్మెల్యే శ్రీ నిమ్మ రాజారెడ్డి మంత్రి శ్రీవి.వంశీలాల్ జి.ప్రజ్ఞ. వైస్ చైర్మన్ శ్రీ వంగసుందర్శన్‌రెడ్డిలు కొంతసేపు బస్ ఎక్కారు. తర్వాత జరిగిన సమావేశంలో డివిజనల్ మేనేజర్ శ్రీ ఎస్. నాగరాజు మాట్లాడుతూ ఈ బస్ జనగామ నుండి చేర్యాలకు వచ్చి, నల్వాయపల్లి, నాగిళ్ళాపురం, వల్లంవట్ల, పైతాన్‌పల్లి, కూటిగల్, కొండాపురం, రామచరం ద్వారా హుస్నాబాద్ చేరుతుందనీ, దీని ద్వారా పాలా గ్రామాల ప్రజలకు, ముఖ్యంగా గిరిజనులకు ఎంతో మేలు కలుగుతుందని, అన్నాడు.

రవాణాశాఖ మంత్రి శ్రీ తోట సుబ్బారావు మాట్లాడుతూ బస్సులను జాగ్రత్తగా ఉంచాలని ఇప్పుడు ఖాళీ ప్రారంభించిన బస్సంతా దుమ్ము చేయకు పోయిందనీ సిబ్బంది శ్రద్ధకు ఇది మచ్చుతునక అని చురక తగిలించాడు. బస్సులను కాపాడుకోవల్సిన బాధ్యత అందరి పై ఉందని సిబ్బంది కూడా క్రమశిక్షణతో పనిచేస్తూ చక్కగా ఉండాలని ఆయన హితవు చెప్పాడు. తర్వాత శ్రీ చందూలాల్ శ్రీ నిమ్మ రాజారెడ్డి శ్రీ వంగ సుందర్శన్‌రెడ్డి చేర్యాల ఎం.పి.పి అధ్యక్షురాలు అర్. పరమేశ్వర్ తదితరులు మాట్లాడారు.

సమస్యలు సృష్టిస్తున్న రు. 500నోటు

మార్కాపురం, మే 24:

భారత ప్రభుత్వం విడుదలచేసిన అయిదువందలరూపాయల నోటు గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు సృష్టిస్తోంది. మామూలుగా అయిదువందలనోటు పంచరూపాయలనోటు మాదిరిగా వుండటంతో దాన్ని పుచ్చుకోగానే లెక్కిస్తున్నారు గ్రామీణులు. ఈ అయిదువందలరూపాయలనోటును చిల్లరగా మార్చడంలో కూడా వారు అవస్థలు పడుతున్నారు. తెలిసినవారు 500రూపాయల నోటును తీసుకోవడంలేదు సరికదా తెలియనివారు దాని దారికి పోవడంలేదు. చిత్రమేమంటే గ్రామాలలో ఉంచే బ్యాంకులుంటే కూడా ఈ నోటును తీసుకోవడంలేదని గ్రామాల ప్రజలు చెప్పుతున్నారు. (స.వా)

ఎడురు కాల్పుల్లో ఉగ్రవాది హతం

చండీఘర్, మే 24:

అదివారం రాత్రిసుంచి పంజాబ్‌లో ఒక ఉగ్రవాది సంచరించగా, ఇద్దరు శ్రీలు గాయపడ్డారు. రక్షణదళాలు ఏడుగురు ఉగ్రవాదులను అరెస్టుచేశాయి. అరెస్టయినవారిలో "బింద్రన్‌వాలా టైగర్ ఫోర్స్" లెఫ్టినెంట్ జనరల్‌గా తనను తాను ప్రకటించుకున్న రవసింగ్ భార్య కుల్దీప్‌కౌర్‌కూడా ఉంది.

కపుర్తలా జిల్లాలోని ఫాగ్వారాలో గుర్తు తెలియని ఉగ్రవాది ఒకరిని ఎదుట కాల్పులలో రక్షణ దళాలు చంపి వేశాయి. పటియాలా, కపుర్తలా జిల్లాలను, కొన్ని కాల్పుల్లో జరిగిన స్థలం నుండి స్వాధీన పరచుకున్నారు.

లూధియానాలోని మజిటా దళర్ గురుద్వారాలో ఇద్దరు శ్రీలను ఉగ్రవాదులు గాయపరచారు. గాయపడిన వారిని మహిందర్ కౌర్, గుర్‌మీత్ కౌర్‌గా గుర్తించారు.

తరన్‌తరన్ జిల్లాలోని బర్జేపేన్ సింగ్ గ్రామంలో హరదేవ్‌సింగ్ అనే ఉగ్రవాది ఇంటిపై గస్తీదళం దాడి చేసి తుర్వీర్‌సింగ్‌ను అరెస్టుచేసింది.

తరరుగట్టిన ఉగ్రవాది రేషంసింగ్ భార్య తుర్వీర్‌సింగ్, నాలుగుమేగజీన్లు, 46 కార్బైన్లింతోసహా ఒక రైఫిల్ మెషీన్‌గన్‌ను వస్తీదళం స్వాధీనం చేసుకుంది.

హర్యానా నుండి వచ్చిన ముగ్గురితోసహా ఇద్దరుగురు ఉగ్రవాదులను పాటియాలా పోలీసులు అరెస్టు చేశారు.

కొంత ఆయుధ సామగ్రితోసహా ఒక రివాల్వర్, ఒక పిస్టల్‌ను వారి నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

టీచర్ల పోస్టుల భర్తీకై విజ్ఞప్తి

ఆదోని, మే 24:

ఆదోని మండలం లోని పెద్ద హరివాణం గ్రామంలో 1979 కన్నడ హైస్కూలు తెలుగు సమాంతర తరగతులలో ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుతం 6గురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, కన్నడ భాషలో గణితం బోధనకు, ఒక టి.ఇది టీచర్, తెలుగు కన్నడ పండితులు, తెలుగు వెకెంటరీ గ్రేడ్ టీచర్ విజ్ఞానశాస్త్ర, సాంఘిక శాస్త్ర బోధించుటకు యల్.టి, టీచర్లు, ఒక వ్యాయామోపాధ్యాయులు మొత్తం 8మంది ఉపాధ్యాయుల నియామకం జరగాలని, పాఠశాలకు ప్రభుత్వ నిధులు మంజూరుకై ప్రతిపాదనలు పంపడం జరిగిందని వెంటనే మంజూరు చేయాలని గ్రామ సర్పంచు శ్రీహెచ్. అదినారాయణరెడ్డి, గ్రామస్థులు జనచైతన్య యాత్ర సందర్భంగా వచ్చిన మంత్రి శ్రీజి. నాగిరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

ప్రయోజనం లేని మండల వ్యవస్థ

నల్లగొండ, మే 24:

తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన మండల వ్యవస్థవలన ప్రజలకు ప్రయోజనం లేకుండా పోయిందని నల్గొండ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలువురు మండలాధ్యక్షులు విరసన తెలుపుతూ సమావేశాన్ని బహిష్కరించారు. తమకు అర్థిక నిర్ణయాలు తీసుకొనే స్వాతంత్ర్యం లేకపోవడం అభివృద్ధి పనులను చేపట్టలేకపోతున్నామని, పరిణంగా ప్రజలు తమను నిందిస్తున్నారని వారు పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో తమకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. (వి)



ఉ. 7.00 ఉదయం ప్రసారాలు
మ.12.45, 4.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
1.45 మధ్యాహ్న ప్రసారాలు
సా, 5.30 జాతీయ సంగీతం
సోలేటి వెంకటేశ్వర్లు గార్ల సంగీత కచేరీ
6.10 ఉద్యోగ వార్తలు
6.30 కుటుంబ సంక్షేమం. పరిష్కారం.బుప్రదర్శన
6.45 వ్యవసాయదాడం కార్యక్రమం
7.00 వాణిజ్య కార్యక్రమం. ఇంపో రమ్యన్ పాప్ మ్యూజిక్ షో
7.30 వార్తలు
7.45 అంజమన్-ఉర్దూ కార్యక్రమాలు
8.10 సాహిత్య కార్యక్రమం

జాతీయ కార్యక్రమాలు

8.40 సమాచార్
9.00 సప్తగిరి-సీరియల్
9.30 ఆంగ్లంలో వార్తలు
9.50 సంధ్యచుట్టా-సీరియల్
10.20 ఎలక్ట్రానిక్స్ 89
10.40 ముఖాముఖి

నీటిసమస్యపై సి.పి.ఎం. ప్రదర్శన

ఆదోని, మే 24:

ఆదోని పట్టణ సి.పి.ఎం. కమిటీ ఆధ్వర్యాన పట్టణంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోర్తూ వివిధ వీధులనుండి వచ్చిన దాదాపు 500 మందికిపైగా స్త్రీ,పురుషులతో ఊరేగింపుగా ప్రదర్శనలు జరిపి స్థానిక ఆర్. డి.వో, మున్సిపల్ కమిషనర్, చేర్మన్‌కు ఈ నెల 15వ తేదీన వినతిపత్రం సమర్పించారు. పెసాపురం వాటర్‌వర్క్స్ దగ్గర సమ్మర్ స్టోరేజి ట్యాంకు నిర్మించాలని, కందికిరి, కల్లుదాదియందు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించాలని, త్రైగ్రనేజిసౌకర్యం చెడ్డగుతరబడాలని. స్ట్రీంకు పడ్డగుబొట్లు పట్టించాలని పెమెరాండంలో పేర్కొనడం జరిగింది.

పట్టణంలో మంచినీటి సౌకర్యానికి గాను 1965లో 73పేల జనాభా ఉన్నప్పుడు ఒక ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించారని, ప్రస్తుతం జనాభా 1లక్ష 30వేలకు చేరిందని, కాని మంచినీటి సౌకర్యం పెరగలేదని, 1981లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సమ్మర్ స్టోరేజి ట్యాంకులకు ఎర్త్ పేట్లు తయారుచేసినప్పటికీ ఇంతవరకు దానిపై ఏ విధమైన చర్యలు చేపట్టలేదని, ఇటీవల అధికారంలో వచ్చిన తె.దే.పార్టీ 2సంవత్సరాలుగా ఏ విధమైన చర్యలు తీసుకోలేదని, అప్పటికైనా అధికారులు కదిలి సమస్యను పరిష్కరించాలని, లేదన్న పక్షాలు విశాఖపట్నం.రాష్ట్రాలో చేయడం జరుగుతుందని, ప్రజలు తగు సహకారం అందించాలని పట్టణ సి.పి.ఎం కార్యదర్శి శ్రీ వి. రామాంజనేయులు ప్రదర్శకులనుద్దేశించి మాట్లాడారు.

మున్సిపల్ సిపియం కౌన్సిలర్ శ్రీవి. ఎస్. రాధాక్రిష్ణ, మాట్లాడుతూపట్టణంలో త్రీంకుపడ్డగుబొట్లునిర్మించాలని,త్రైగ్రనేజి సౌకర్యంలేనందున మురికినీరు వీధుల్లోకి వచ్చినందుకు పోలీసులు కేసులు పెడుతున్నారని. త్రైగ్రనేజి సౌకర్యం కల్గించిన దాక్షత మున్సిపాలిటీదని అన్నారు.

డి.వై.ఎస్.ఓ కార్యదర్శి శ్రీ వి. యంకన్న ప్రదర్శనలో పాల్గొన్నవారికి కృతజ్ఞతలు తెల్పుతూ, తదవ్యక్తిలో సి.పి.ఎం తీసుకొనే కార్యక్రమాల్లో పాల్గొని అధికారులను కదిలించే విధంగా సహకరించాలని కోరారు.

త్రాగునీటి సమస్యపై అధికారులపై వెంటనే ఒత్తిడితెస్తామని, ప్రస్తుతంనీటి కొరత తగ్గించేందుకు రోజూ వాటర్ లాంకర్లను ఏర్పాటుచేయుటకు, త్రైగ్రనేజి విషయంలో పోలీసుకేసులు చేసుకుంటామని ఎం.ఆర్.వో కమిషనర్ చేర్మన్ హామీఇచ్చారు.

ప్రదర్శనకు శ్రీ యు. హంపయ్య, శ్రీ పి.ఎస్. నాగేంద్ర, శ్రీ తిమ్మప్ప, శ్రీ కాంధీం నాయకత్వం వహించారు. (కం)

ఇదంతా కౌతాళం ఎం.ఆర్.ఓ. పుణ్యం!

ఆదోని, మే 24:

ఆదోని డివిజన్ కౌతాళం మండలం యందలి ఉప్పరహాళ గ్రామంలో 3 సంవత్సరాల క్రితం 30 లక్షల ఎస్టిమేట్‌తో కౌతాళం నుంచి ఉప్పరహాళ గ్రామానికి రోడ్డు మంజూరయింది. అయితే ఇంతవరకు 4 కి.మీ. పని మాత్రం జరిగి ఆగిపోయింది. 2 కి.మీ. దూరం కొంత మంది రైతుల అభ్యంతరాల వలన ఆగిపోయింది. డబ్బు వృధాగా అధికారుల వద్ద నిలిచి పోయింది. రైతులకు కివ్వవలసిన నష్ట పరిహారం చెల్లించడం జరుగలేదు. సి.ఎ.డి, ఆర్, అండ్ బి డిపార్టుమెంట్‌వారు తమ4లక్షల చెక్కు ఆదోని ఆర్.డి.ఓకు అందచేయడం జరిగింది. కాని కౌతాళం ఎం. ఆర్. వో వలన 2 సంవత్సరాల వరకు సర్వే జరుగలేదు. రైతులకు నష్టాలు గలిగాయని, వెంటనే ఊమిని స్వాధీనం చేసుకొని నష్ట పరిహారం దాపనం కలుగకుండా రైతులకు ఇచ్చేటట్లు కౌతాళం ఎం. ఆర్ వోను ఆదేశించాలని గ్రామ సర్పంచ్ శ్రీ వీ. చందాభాస్. జనచైతన్యయాత్రలో పాల్గొన్నప్పుడు తమ కోరిక మంత్రి శ్రీ జి. నాగిరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

గతంలో మస్గుడ్డ మండలం గ్రామంలో 116 మంది వెనుకబడిన వర్గాలవారికి ఇండ్లస్థలాల పట్టాలు ఇచ్చారు. కాని ఫానిక ఎం.ఆర్.వో. అశ్రద్ధవలన పట్టాదారులకు స్థలం చూపలేదని శ్రీచందాభాస్ ఆరోపిస్తూ, పట్టాదారులకు స్థలం చూపాలని కోరారు.

గ్రామంలోని ఇద్దరు డీలర్లు నిత్యావసర వస్తువులను అధిక ధరలకు అమ్ముతున్నారని ఎం.ఆర్.వో కు ఫిర్యాదు చేస్తే ఒక డీలరునుమాత్రం సస్పెండు చేశారని, మరొకరిపై ఎలాంటి చర్యలేదు తీసుకోలేదని, అరన్నికూడ సస్పెండు చేయుటకు ఎం.ఆర్.వోను ఆదేశించాలని శ్రీ చందాభాస్ మంత్రి శ్రీ నాగిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. (కం)

జోగినుల పునరావాసం

హైదరాబాద్, మే 24:

బోయలగూడాలోని ఎస్ ఎ ఎల్ టి ఇటీవల "జోగిణి శ్రీల పునరావాస సమ్మేళనం" నిర్వహించింది. శ్రీఅడ్డా శ్రీనివాస్‌నగర్‌గ్రామాధాయ సంస్థ అధ్యక్షులు అధ్యక్షత వహించారు. వైస్ చైర్మన్, ఎ. వి. ఉపేంద్ర మైనార్టీ కార్పొరేషన్ శ్రీమతి కుసుమారావు ముఖ్య అతిథిగాను ప్రత్యేక అహ్వానితులుగా ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్‌వెల్‌ఫేర్ చైర్మన్, శ్రీమతి లోకాయిస్తీ హాజరైనారు. జోగిణిపునరావాసం గురించి ఆంధ్రాదం. (కార్యనిర్వహణాధికారి. హైదరాబాద్ జిల్లా హరిజనసేవా సహకార సంఘం) శ్రీలక్ష్మయ్య. (ఎ.పి. ఫిషరీస్ కార్పొరేషన్). అహ్వానిత వ్యక్తులుగా శ్రీమతి శకుంతల (మాస్‌ఎడ్యుకేషన్ ఆఫీసర్). శ్రీమతి సమరకుమారి. (ఎడ్యుకేషనల్ ఆఫీసర్) శ్రీమతి వి. యల్. కారద (అధ్యక్షురాలు, శ్రీ చైతన్య మండలి) శ్రీమతి వి.ఆర్. సుధ, (అధ్యక్షురాలు, తెలుగు మహిళా విభాగం). శ్రీమతి రాధా వెంకట్రావ్, (మునిసిపల్ కార్పొరేటర్) తదితర్లు పాల్గొన్నారు.

శ్రీ జి. రామకృష్ణ స్వాగతం పలికారు. శ్రీ కె.జె. ప్రసాద్ మాట్లాడారు. (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్) హైదరాబాద్ జిల్లాకలెక్టర్ శ్రీ చెల్లప్ప ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీమతి కుసుమ రామారావు ఆర్థిక సహకారం అందిస్తామన్నారు.

జోగిణి శ్రీలు శ్రీమతి బసమ్మ, నర్సమ్మ, అంజమ్మ తదితరులు తమ కష్టాలు అహ్వానితులకు వివరించారు. శ్రీ అశీర్వాదం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హైదరాబాద్ జిల్లా యస్.సి. కార్పొరేషన్ మాట్లాడుతూ జోగిణి శ్రీల కోసం ఈ సంవత్సరం సుమారు 4 లక్షలు కేటాయించామని వృద్ధాప్య పింఛను కూడా మంజూరు చేయటానికి చూస్తున్నామన్నారు. అలాగే జోగిణిలే కాకుండా ఇతర యస్.సి. వి.సి. తరగతులకు కూడా ఆర్థికసహాయం మంజూరు చేస్తామన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ అడ్డా శ్రీనివాస్‌గౌడ మాట్లాడారు. శ్రీమతులు వి.ఎల్. కారదవి,ఆర్.సుధ రాధా వెంకట్రావ్ శ్రీమతి శకుంతల తదితరులు ప్రసంగించారు.

యువజన కాంగ్రెసు కార్యకర్తల హర్షం

ఆదోని, మే 24:

ఆంధ్రప్రదేశ్ స్టేట్ యస్.సి.సి అధ్యక్షులు శ్రీ మర్రి చెన్నారెడ్డి కార్యవర్గంలో యువతకు 20స్థానాలు కేటాయించినందులకు అందులో కర్నూలు జిల్లాకు శ్రీ ప్రకాష్ రెడ్డిని ప్రధాన కార్యదర్శిగాను, కర్నూలు మున్సిపల్ చైర్మన్ శ్రీసుధాక